A

విషయానుక్రమణిక

		పుట
	తొలిపలుకు	
1.	అధిక్షేప శతకములు - పీఠిక	... 1
2.	కూచిమంచి తిమ్మకవి-భర్గశతకము - పీఠిక	... 13
3.	శ్రీ భర్గ శతకము	... 17
4.	కూచిమంచి జగ్గకవి-భక్తమందార శతకము - పీఠిక	... 34
5.	భక్తమందార శతకము	... 38
6.	కవి చౌడప్ప శతకము - పీఠిక	... 55
7.	కవి చౌడప్ప శతకము	... 59
8.	పోలిపెద్ది వేంకటరాయ కవి-వేణుగోపాల శతకము-పీఠిక	... 76
9.	వేణుగోపాల శతకము	... 80
10.	వేంకటకవి కోలంక మదన గోపాల శతకము - పీఠిక	... 124
11.	కోలంక మదన గోపాల శతకము	... 129
12.	గువ్వల చెన్న శతకము - పీఠిక	... 167
13.	గువ్వల చెన్న శతకము	... 171

తొలిపలుకు

ఎప్పుడో అచ్చుపడి ఇప్పుడు దొరకకుండా ఉంటున్న తెలుగు కావ్యాలు చాలా ఉన్నవి. పరిశోధనారంగంలో ఉన్నవాళ్ళకు, కవితాపిపాసులకు వాటిని ఇప్పుడు మంచి పీఠికలతో వెలయించి సరసమైన ధరలకు అందజేయాలని సాహిత్య అకాడమీ ఒక ప్రణాళిక సిద్ధంచేసి క్రమంగా ప్రచురించి అందజేస్తున్నది. ఇంతకు పూర్వం రెండు శతక సంపుటాలను పాఠకలోకానికి అకాడమీ అందించింది. ఇది మూడో సంపుటం.

దాదాపు ఎనిమిది పందల ఏళ్ళనుంచి ఈ శతక సాహిత్య ప్రక్రియ తెలుగు దేశంలో పండిత పామరజనాన్ని ఆకట్టుకుంటూనే ఉన్నది. ఇప్పటికీ విరివిగా శతకాలు వెలువడుతూనే ఉన్నవి. మకుటం, ఛందస్సు, రసం, ముక్తకత్వం వంటి నియమాల చట్రాల్లో ఉంటూనే స్వచ్ఛందంగా సాగిపోతున్నదీ శతక ప్రక్రియ. మహితాత్మ్యలస్తుతి, భక్తి, శృంగారం, నీతి, అధిక్షేపం, శాస్త్రం ఇంకా ఎన్నోవిషయాలు శతకరచనా పరిధిలోనికి చేరి ఈ ప్రక్రియకు ఒక విశిష్టతను కూర్చి పెట్టినవి.

ప్రస్తుతం ఈ సంపుటిలో కూచిమంచి తిమ్మకవి భర్గశతకము, కూచిమంచి జగ్గకవి 'భక్త మందార శతకము', 'కవి చౌడప్ప శతకము', పోలిపెద్ది వేంకట రాయకవి 'వేణుగోపాల శతకము', వేంకట కవి 'కోలంక శ్రీ మదనగోపాల శతకము', గువ్వల చెన్నయ్య కవి 'గువ్వలచెన్న శతకము' అనే ఆరు శతకాలు ఉన్నవి.

అధిక్షేపం ప్రధానంగా ఉన్న ఈ శతకాలను పరిచయం చేసి శతక ప్రక్రియకు సాహిత్యంలో ఉన్న స్థానాన్ని, ఆధిక్షేప శతక లక్షణాలను వివరించి, ఈ 'అధిక్షేప శతకము'ల సంపుటిని సిద్ధపరచినారు ఉస్మానియా విశ్వవిద్యాల యాంధ్ర శాఖాధ్యక్షులు డా. కె. గోపాలకృష్ణారావుగారు. వారికి అకాడమీ పక్షాన ధన్యవాదములు సమర్పించుకుంటున్నాను.

హైదరాబాదు
26-1-82

ఇరివెంటి కృష్ణమూర్తి
కార్యదర్శి

NRRBo|A135

అధిక్షేప శతకములు

సంస్కృత ప్రాకృత కన్నడస్తోత్ర శతకముల ప్రభావమున తెలుగులో స్తోత్రశతక రచన కంకురార్పణమైనది. నన్నయ భారతములోను, నన్నెచోడుని కుమారసంభవములోను మకుట సహితస్తుతి పద్యములు కలవు. మల్లికార్జున పండితుని శివతత్త్వసారము శతక లక్షణములు గల కావ్యము. ఈ కవి రచించిన పద్య మొకటి "శ్రీగిరిమల్లికార్జునా" అను మకుటము గలది లభించినది. అది శ్రీగిరి మల్లికార్జున శతకములోనిదని కొందరి అభిప్రాయము. యథా వాక్కుల అన్నమయ్య సర్వేశ్వర శతకమున మకుట ముక్తకనియమము పూర్తిగ పాటింపబడినది. 142 వృత్తములలో రచింపబడిన శతక మిది. పాలపురికి సోమన వృషాధిప శతకము శతక లక్షణములను సమగ్రముగ సంతరించుకొన్నది. తెలుగు శతకమునకు విశిష్టమైన స్వరూపమును రూపొందించిన దీ శతకమే. శతకమునకు సంఖ్య, మకుట, పద్య, వృత్త, వస్తు, రస నియతి ఏర్పడి ఇతర భాషలలోని శతకములకంటె తెలుగు శతకమునకు వైశిష్ట్యము కలిగినది. ఈ నియమముల ననుసరించుటలో కవులు తమకు తోచిన రీతిలో నూత్న ధోరణుల నవలంబించిరి. కాలక్రమానుసారము ఇతర కావ్యములలోని ధర్మములు కూడ తెలుగు శతకమున కలవడినవి. కవుల పాండిత్య ప్రతిభావిశేషములతో అది ఒక విశిష్ట కావ్య ప్రక్రియగా అవతరించి దేశి ప్రక్రియ అను భ్రమ కలిగించునట్లుగా శతసహస్రముఖముగా వికాసము నొందినది.

పన్నెండవ శతాబ్ది ఆదిగా నేటివరకు వెలువడిన శతకముల సంఖ్య కొన్ని వేలకు మించినది. తెలుగు కవులు శతక ప్రక్రియ నాదరించిన విధము, శతక స్వరూప స్వభావాదులకు వారు కల్పించిన నూత్నాలంకారములు, వస్తు వైలక్షణ్యము న, మకుట, సంఖ్య, వృత్త, రసాది నియమములలో ప్రవేశపెట్టిన నూత్న రీతులు తెలుగు శతక పరిణామ వికాస దశలను స్పష్టముగా నిరూపించుచున్నది.

తెలుగు శతకమును భక్తి నీతి శృంగార శతకములుగ వర్గీకరించుట పరిపాటియైనది. కాని ఇంతకుమించిన రీతిలో శతకముల వర్గీకరణమున్న

విస్తృతావకాశము కలదు. అధిక్షేప, చారిత్రక, కథాత్మక, శాస్త్ర, తత్త్వ, వర్ణనాత్మక అనువాద శతకము లను వర్గీకరణ ఇట్టిది. దీని యందును ఒక్కొక్క విభాగమున ఉపవిభాగములు చేర్చి శతకములను వర్గీకరింపవచ్చును. భక్తి శతకములలో సగుణ నిర్గుణోపాసనా భక్తి, నానాదేవతా భక్తి శతకములు, దేశ, గురు, రాజ, మంత్రి, అధికార, మహాపురుష, నాయక, స్తుతి పరములుగ రచింపబడిన శతకములు ప్రత్యేకముగ పేర్కొనదగినవి. నీతి శతకములను సామాన్య నీతి, కుమారీ, కుమార, నీతి, సాంఘిక, రాజనీతి, ఆదిగాగల అంశములుగా వర్గీకరించి పరిశీలింపవచ్చును. శాస్త్ర శతకములలో తత్త్వశాస్త్ర, జ్యోతిష, మంత్ర, వైద్య, ఆర్థిక, భాషాశాస్త్రాది శతకములు ప్రధానములైనవి.

భాష, రచనా విధానము, అలంకారరీతుల ననుసరించి వచన, అచ్చ తెనుగు, శ్లేష, వ్యాజోక్తి, దృష్టాంత, అన్యాపదేశ శతకములు వెలువడి ఈ శాఖను పరిపుష్ట మొనర్చినవి.

ఆరంభదశ నుండి నేటివరకును తెలుగు శతకములలో పండిత పామర రంజకములై నిరంతరాదరాభిమానముల నొంది నిలిచియున్నవి భక్తి, నీతి, శృంగార శతకములే. జాతి సంస్కృతికి, మానవ జీవనవిధానమునకు, మానసిక దృక్పథమునకు ఈ శతకములే ప్రతిబింబములై నిలచినవి.

భక్తి శతకములను నిశితముగను, మరింత సూక్ష్మదృష్టితో పరిశీలించి నపుడు నీతి అను అంశము వీనిలో అంతస్సూత్రముగ నున్నట్లు స్పష్టమగు చున్నది. మానవ జీవనమును సార్థక మొనర్చుకొనుటకు, పునర్జన్మరాహిత్యము నకు భక్తియే సాధనమని శతక కవులు భగవన్నామ గుణసంకీర్తనము, భగవ ల్లీలాభిపఠనముల నొనర్చి-కామక్రోధాది అరిషడ్వర్గములను జయించుట-హృద యమును నిష్కల్మషముగ నొనర్చుట, ఉన్నత గుణముల నలవరచుకొనుట, సద్భక్తి, సజ్జన లక్షణములు, మున్నగువాని మూలమున వారు నైతిక జీవన పథమును నిర్దేశించిరి. నైతికాంశములను ప్రత్యేకముగ వస్తువుగ గ్రహించి నీతి పద్యములు రచించుటకు ఇదియే ప్రాతిపదికయైనది. మూలపదార్థ మొకటై ఆకారములు నానా విధములుగ నున్నట్లే నీతి బోధనకు మార్గములు కూడ

భిన్నవిభిన్నములైనవి. "సత్యమే పలుకుము - ధర్మమునే ఆచరింపుము" అను సామాన్యోపదేశ విధానము ఆదేశపూర్వకమైనది. వివిధ నీతులను విశ్లేషించి అలంకారముల నాశ్రయించి చెప్పుట వివరణాత్మకమైన విధానము. వీనినే ఆలంకారికముగ దృష్టాంత అన్యాపదేశరూపము లనవచ్చును.

నిషేధ, నిరసన విధానములు వీనికంటె భిన్నమైనవి. కొన్ని నీతులను సామాన్య రీతులలో నుపదేశించుటకంటె ఉపాలంభన అధిక్షేప రూపమున బోధించినపుడు దాని విలువ, ప్రభావము మరింత అధికమగును. శరీరారోగ్యమునకు చేదుమందు తోడ్పడినట్లే వ్యక్తి లేదా సమాజమును సంస్కరించుట కీ మార్గము ఒక్కొక్కసారి శక్తిమంతమై సత్ఫలితముల నొసగును. కీలెరిగి వాతపెట్టినట్లు లోపమును గుర్తించి దానిని ఖండితముగా ప్రేలెత్తి చూపుట అపసరము-అధిక్షేప కావ్యముల ధోరణి యిదియే.

అధిక్షేపము-నిరసనము-విమర్శనము-ఉపాలంభనము-విడంబనము-హేళనము-దూషణము-అనునవి ఛాయామాత్రముగ పర్యాయవాచి పదములు-తెలుగులో చాటువులు, కావ్యములు - లఘు కావ్యములు, శతకముల రూపమున అధిక్షేప రచనలు వెలువడినవి. మొదటి దశలో అనగా పురాణ యుగమున వెలువడిన కావ్యములలో అచ్చటచ్చట కథా సందర్భము ననుసరించి కొన్ని కొన్ని ఘట్టములు అధిక్షేప ప్రధానముగా సంతరింపబడినవి. వేములవాడ భీమకవి-మేధావిభట్టు బడబానలభట్టు-మొదలగువారు శాపానుగ్రహశక్తియుక్తులైనకవులు-వీరు ప్రత్యేకముగ అధిక్షేప కావ్యములు రచించలేదు, కాని చాటుపద్యములు మాత్రము లభించుచున్నవి. ఇవియే వారికిగల శక్తిని చాటుచున్నవి. అధిక్షేప రచనలకు చక్కని పునాదులు వేసినవి శ్రీనాథుని చాటువులు-పోషకప్రభువులు-అధికారులు-విభిన్నరంగములకు చెందిన వ్యక్తులు-కవిపండితులుఆప్తులు మున్నగు వారిని గూర్చి కవులు ఆశువుగా చెప్పిన పద్యములలో నిరసన దృష్టిగల పద్యము లన్నియు అధిక్షేప ప్రధానములగు చాటువులే. నాటినుండి నేటివరకును చాటు పద్యముల రూపమున అధిక్షేప రచనలు వెలువడుచునే ఉన్నవి. ప్రాచీన కవి పండితులు రచించిన ఇట్టి చాటువులు చాటుపద్య మణిమంజరి, చాటుపద్య రత్నాకరము రూపమున సంకలనము చేయబడినవి. గ్రంథముల వెలువడని చాటుపద్యము కొన్ని కలవు.

అధిక్షేప ప్రధానములైన కావ్యములలో ప్రప్రథమముగ పేర్కొనదగినది కూచిమంచి జగ్గకవి చంద్రరేఖా విలాపము - నీలాద్రి రాజునకును జగ్గకవికినిగల సంబంధము - చంద్రరేఖావిలాప కావ్య రచనకు గల పూర్వ రంగము - జగ్గకవి చంద్రరేఖా విలాప మను దూషణ కావ్యమున కుద్యమించిన కథ సాహితీ లోకమున సుప్రసిద్ధము - ఒక విధముగ పరిశీలించినచో చంద్రరేఖావిలాపము ప్రబంధ ప్రక్రియకే "పేరడీ"వంటిది. ఈ శాఖకు చెందిన కావ్యములలో రావణదమ్మీయము-మధురమంగాపుంశ్చలీ విలాసము - ప్రత్యేకముగ పేర్కొనదగినవి. ఇవి అన్నియు ఆయా కవులు వ్యక్తిగతముగ అనుభవించిన పరాభవము కారణముగ అవతరించిన కావ్యములు - ద్వేషభావపూర్వకములు - వ్యక్తి పట్ల కవులు తమ హృదయమున గల క్రోధద్వేషములను, అక్కసును వ్యక్తీకరించిన రచనలివి. కవులు తమకు అపకార మొనర్చిన వ్యక్తులను పేర్కొని వారిని సూటిగ ప్రత్యక్షముగ దూషించిన కావ్యములు దూషణ కావ్యములుగ పరిగణింపబడు చున్నవి కాని స్వభావము ననుసరించి అధిక్షేపాత్మకములే-వ్యక్తులను పేర్కొనక వారిలోని దుర్గుణములను నిరసించిన సందర్భములు కొన్ని కలవు. ఔదార్య దానగుణశూన్యులైన వ్యక్తులు-కవిపండితులను పోషించని అరసిక ప్రభువులు-అధికారులు మున్నగువారి నుద్దేశించి రచింపబడిన పద్యము లిట్టివి. ఆయా వ్యక్తుల నామములను పేర్కొని వారి దుశ్చర్యల నే కారణముచేతనో బహిరంగ పరచక పరోక్షముగ వారి దుర్వినీతిని సామాన్యీకరించి అన్యాపదేశముగ వివరించిన సందర్భములు కూడ కొన్ని కలవు.

వ్యక్తుల చిత్తవృత్తినే కాక సమకాల వ్యవస్థను, సమస్యలను వస్తువుగా గ్రహించి ప్రత్యేకముగ చాటు పద్యముల నెందరో రచించిరి- అధిక్షేప ప్రధానములైన ఈ చాటు పద్యములు వారి భావములను వ్యక్తీకరించుటకు సాధనములైనవి. తెలుగులో ఇట్టి రచనకు రాజమార్గమును వేసినవాడు శ్రీనాథమహాకవి. తన దృష్టికి వచ్చిన ప్రతి అంశమును గూర్చి ఈ కవి చాటువులలో ప్రస్తావించుట గమనింపదగినది. ఇవి అధిక్షేప రచనలకు మకుటాయమానములు-అధిక్షేపమును విస్తృత పరిధిలో ఉపయోగించిన ఆంధ్రకవులలో ఈతడే ప్రథముడు - ప్రముఖుడు కూడ. విప్రవత్కవితారంగము- వాగ్వివాద ప్రౌఢిమ-సాంఘిక వ్యవస్థలోని వివిధాంశములు-వ్యక్తుల మనస్తత్వము - వైయక్తిక అభిప్రాయము

లీతని కవితకు వస్తువు-వీనిని నిర్భయముగా స్వేచ్ఛగా వ్యక్తీకరించిన వారిలో శ్రీనాథుడే ప్రముఖుడు. అనంతర కాలమునందలి పండితులు కవులు ఈతని మార్గమునే అనుసరించి ఆశువుగా అధిక్షేప ప్రధానములైన రచనలకు పూను కొనిరి.

లోకములోని వివిధాంశములను నిత్య జీవితములోని అంశములను స్వానుభవ దృష్టితో నిశితదృష్టితో సమగ్రముగ పరిశీలించి విభిన్న ధోరణు లలో వ్యక్తీకరించుటకు శతక ప్రక్రియను వాహికగా స్వీకరించినవారు అధిక్షేప శతకకర్తలు. కొన్ని చాటువులు ముక్తకముల రూపమున నున్నవి.శతక పద్యములు కూడ ముక్తకములే. అధిక్షేప చాటుపుల మార్గము ననుసరించి అధిక్షేప శతక ములు కూడ వెలుపడినవి.

అధిక్షేప శతక రచనకు బీజము భక్తి నీతి శతకములందే కనిపించును. భక్తి శతక కవులు నైతికోన్నతిని ముక్తిని సాధించుట కుపదేశించిన సందర్భ ముస భక్తి స్వరూపమును కూడ నిర్దేశించిరి- దీనిలో నిశ్చల భక్తి చిత్తశుద్ధితో పూర్ణమైనది. బాహ్యాచార ప్రధానమైనది అన్యము-దాన ధర్మములు, వ్రతములు, పుణ్యకార్యములు, యజ్ఞయాగాదులు, తీర్థయాత్రలు, జపతపములు ముస్నగువానిని ఆచరించినంత మాత్రమున ముక్తి లభించదనియు ఉపదేశించి, సాధకునకు నిశ్చల భక్తి, భగవంతుని యందు పరిపూర్ణమైన భక్తి అవసరమని శతక కవులు స్పష్టమొనర్చిరి. చిత్తశుద్ధిలేని శివపూజలను వారు నిరసించిరి. పన్న పర్ణాలు భక్షణమే ముక్తి సాధనమగుచో ఆకుల్మెక్కెడు మేకకు, వాయుభక్షణ మొనర్చు సర్పమునకు, జలపానమొనర్చి మాత్రమే జీవించు క్రిమికీటకాదులకు, లభించునా ? అని సూటిగా వారు ప్రశ్నించిరి. ఇవి అన్నియు నిరసన, అధిక్షేపరూపమున వ్యక్తీకరింపబడినవి.

కొందరు శతక కర్తలు కేవలము ఒకటి రెండు అంశములు మాత్రమే అనగా భక్తి, సజ్జన లక్షణములను మాత్రమే ప్రస్తావించిరి. వారి అధిక్షేప ధోరణి దీనికి మాత్రమే పరిమితమై యుండెను. కొందరీ సందర్భమున దుర్జన లక్షణములను కలియుగ ధర్మములను నిరసించిరి-భక్తి నీతి శతకములలో క్రమక్రమముగ లోకమునందలి విభిన్నములైన ధోరణులను నిరసించు విధా

సము అధికమైనది-ఇదియే అధిక్షేప రచనకు పూర్వరంగమై మార్గము నేర్పరిచినది. కేవలము భక్తి ప్రధానములుగను, నీతి ప్రధానములుగను రచింపబడిన శతకములలో భక్తి, నీతితో పాటు అధిక్షేపములకు సంబంధించిన అంశములు కూడ చేరినవి.

అధిక్షేప శతక కర్తలలో ప్రముఖులుగా నున్నవారు కూచిమంచి కవులు- వీరి శతకములలో భక్తి నీతి అధిక్షేపాంశములు మిశ్రమ రూపమున కనిపించును. అధిక్షేప శతక వైఖరి వీరి శతకములలో ప్రస్ఫుటముగా నున్నది. అధిక్షేపమును శతక రూపమున సంతరించిన కీర్తి కూచిమంచి తిమ్మకవికే లభించినది. కూచిమంచి కవుల అధిక్షేప రచనలకు వైయక్తిక ద్వేషభావము ప్రాతిపదికయైనది. శ్రీనాథాదులలో బీజప్రాయమున కనిపించు ఈ గుణము కూచిమంచి కవుల రచనలలో ఒక్కుమ్మడిగా విజృంభించి వ్యక్తిదూషణపరమైన కావ్యరచనకు దోహద మొనగినది. జగ్గకవి చంద్రరేఖావిలాప కావ్యములో తనకు అపకార మొనర్చిన వ్యక్తిని పేర్కొని దూషించెను. కాని శతకమునందెచటను వ్యక్తి దూషణము లేదు. కాని కొన్ని అంశములను వివరించునపుడు ఆయా వ్యక్తులు కవుల మనోరంగమున స్ఫురించి యుందురు. వారి దుర్వృత్తిని సామాన్యీకరించి రచించుటలో కూచిమంచి కవుల శతకములకు విశిష్ట స్థానమేర్పడినది. అధిక్షేపమున సాంఘికమైన వస్తువు నెన్నుకొనుటలో కూచిమంచి కవులకే అగ్రతాంబూలము లభించుచున్నది. వ్యక్తిగతమైన అధిక్షేపధోరణి సామాజిక రూపము నొందినది. అది క్రమముగా సాంఘిక పర్యవసాయి అయినది. ఇది అత్యంత ప్రౌఢ కవితారీతిలో సాగుట ప్రత్యేకముగ గమనింపదగినది. వ్యక్తులను పేర్కొనక వ్యక్తుల దుష్ట స్వభావమును నిర్భయముగ చాటినపుడును వీరు భక్తి శతకముల ధోరణిని విడువలేదు. తమ అనుభూతికి వచ్చిన విశేషములను, చూచిన అంశములను నివేదించుకొనుటను ఇష్టదైవము నాలంబనముగా గ్రహించినారు-దైవమును స్వేచ్ఛగా, అరమరికలు లేక, ఆత్మనివేదనము గావించిన ధోరణి యిది - భర్గ, భక్తమందార, నక్కిటేశ్వర శతకములీ మార్గమున రచింపబడినవి. ఈ ముద్ర అనంతర కవులపైనను ఆధునిక కవుల పైనను కనుపించును. విశ్వనాథ వారి మధ్యాక్కరలును వివిధ దైవముల నుద్దేశించి వ్రాయబడినవి.

తెలుగులో మొదటి అధిక్షేప శతకమేది అని ప్రశ్నించిన వారికి కుక్కుటేశ్వర శతకమే అని సమాధానము. బీజప్రాయముగనున్న ఇదియే వేమన పద్యములలో విస్తృత ప్రాతిపదిక నొందినది. వేమన ప్రజాకవి - బహుముఖ లోకానుభవనిధి - తన దృష్టికి వచ్చిన ప్రతి అంశమును గూర్చి ఆశువుగా అప్పటికప్పుడే ప్రస్తావించినాడు. అతని మాటలో నుడికారములో అధిక్షేపము నానా విధములుగ రూపొందినది. ప్రబంధ కావ్యముల స్వర్ణపంజరము నుండి తెలుగు చిలుకను విడిపించి స్వచ్ఛముగా, అతి మధురముగా ముద్దులు మూట కట్టు జిలీబలి పలుకులు పలికించినది వేమనవాణి - ఎటువంటి నిర్బంధములు కట్టుబాట్లు లేక ఆతని భాష సజీవ స్రవంతివలె తెలుగు పొలమున పారి బంగారు పంటల పండించినది. ఆ రాశిలోనే ముత్యాలపంటివి అధిక్షేపాత్మక పద్యములు సహజ కవితాశైలిని సంతరించుకొనినవి–

భక్తి నీతి శృంగారము తత్త్వము, విభిన్న సాంఘిక సమస్యలు-ఆశయాలు మున్నగు వానిలో దేనిని ప్రస్తావించినను అధిక్షేపము చిత్రవిచిత్ర గతులలో సాగినట్లు స్పష్టమగును. అది సమకాలిక కవులనే కాక అనంతరయుగ కవులను ప్రభావిత మొనర్చినది. నేటివరకు ఆ ముద్ర కొనసాగుచున్నది. తెలుగులో అధిక్షేప హాస్యములకు సమగ్ర విశిష్ట స్వరూపమును సంతరించిన దాతని లేఖినియే. వేమన వెలికొలసి పద్యములలో ఈ లక్షణమును సుస్పష్టమగుచున్నది. ఇది అంతయు ఆత్మసంబంధిపరముగా సాగుట గమనింపదగిన విశేషము.

దానికి పన్నెచిన్నెలు కూర్చి మరింత పుష్టిని కలిగించినవారు కవిచౌడప్ప, అడిదము సూరకవి మొదలగు శతకకర్తలు. వీరి పూర్ణములు మరింత విశిష్టము లైనవి-నగ్న సత్యమును నగ్నముగా చూపుటలో కవిచౌడప్పకు సాటి రాగలవారు కొందరు మాత్రమే. సాంఘిక వస్తువును వస్తువుగా స్వీకరించినను కవులు కొందరు సజ్జనదుర్జనలక్షణములను వ్యక్తులచిత్తవృత్తులను నిశితదృష్టితో పరిశీలించి అధిక్షేప ధోరణిలో వివరించుట ప్రధానముగా గమనింపదగినది. కవిచౌడప్ప బూతులలో నీతులు చొప్పించి విలక్షణ మార్గము ననుసరించెను. అశ్లీల పద ప్రయోగములతోపాటు సామాన్య పదములతో అశ్లీల భావములను వ్యక్తీకరించుట ఈయన పద్ధతి. హాస్యము వీనికి ఈడుజోడై నిలిచినది. చమత్కారము అన్నిం

టికి సమగ్ర రూపము నొసగినది-చమత్కారములను నుడికారములలో చక్కగా పొదిగి అల్పాక్షరములలో అనల్పార్థము నిమిడ్చి ఛందస్సున కందచందాలు కూర్చి కంద పద్యమును కదనుతొక్కించిన కవితాశిల్పి కవిచౌడప్ప. ఈయన శైలి అధిక్షేపమునకు సరిక్రొత్త రూపము సంతరింపజేసినది.

కూచిమంచి తిమ్మకవి వేమనలవలె విస్తృత వస్తువును గ్రహించి సాంఘిక రంగములోని అన్ని అంశములను నిశిత దృష్టితో పరిశీలించిన కీర్తి అడిదము సూరకవికి లభించుచున్నది. భీమకవివలె శాపానుగ్రహ శక్తియుక్తు డీతడు. తనకు తోచిన భావములను అభిప్రాయములను ఇష్ట దైవమగు రామలింగేశ్వరుని పేర వ్యక్తీకరించినాడు. విద్యలు- విద్వత్పోషణము-కవులు-రసిక ప్రభువుల కర్తవ్యము-దానగుణవిహీనులైన అరసిక ప్రభువులు అల్పప్రభువులు సంఘములోని అస్తవ్యస్తస్థితి-మానవుల చిత్తవృత్తి ఈ కవికి కవితా వస్తువుగా ఉపకరించినది-వస్తువొకటియే యైనను వ్యక్తీకరణ విధానమున అందరును తమ తమరచనా శిల్ప ముతో వైశిష్ట్యమును చూపిరి. వ్యక్తులను పేర్కొనక వారి దుర్గుణములను సామాన్యీకరించి అధిక్షేప శతకములు వ్రాసినవారి సంఖ్య బహుళము - వ్యక్తిని దూషించి వ్రాసిన అధిక్షేప శతకములు రెండు మూడు మాత్రమే కలవు. అవి ఒక విధముగా అధిక్షేప రచనలే అయినను వ్యక్తి దూషణ ప్రధానములైనవి. తెలుగులో విక్కిరాల రంగాచార్యుల శార్దూల శతక మిట్టిది. ఇటువంటి శతకములు తెలుగులో అధికముగా లేవు.

పదునేడవ శతాబ్ది ఆరంభమునుండి అధిక్షేప శతకములను సూతనసాంఘిక వ్యవస్థ-మానవుని నైతికస్థాయి, వ్యక్తుల చిత్తవృత్తులు అధికారుల తత్త్వము మున్నగు అంశములు ప్రధాన వస్తువైనది. కవిచౌడప్ప బూతు మార్గము నిరసించి రెండడుగులు పొడిగించి శతక కవులు కొందరు మార్గప్రాకరముగ నొనర్చిరి. ఈ యుగమున శృంగార రసాత్మకములగు కావ్య, శతకములందు అసభ్యవర్ణన లధిక ముగా చోటు చేసికొన్నవి. రతిక్రీడలను, రతిబంధములను, స్త్రీ పురుషశరీరాంగ ములను వర్ణించుట ఈ కవులకు పరిపాటియైనది. అధిక్షేప శతకములలో జుగుప్సాత్మక వర్ణనలధోరణి వ్యక్తిగతమైన ఆక్రోశము-ద్వేషము వెల్లిగక్కుటకు తోడ్పడినది.

పదునెనిమిది, పందొమ్మిదవ శతాబ్దములలో వెలువడిన శతకముల ధోరణి కొంతవరకు మారినది. పోలిపెద్ది వేంకటరాయకవి వేణుగోపాల శతకమున లుబ్ధులు-అల్పులు-అధికారులు మున్నగువారికి సంబంధించిన ఆంశములను విపరించుపట్ల ఉపయోగించిన ఉపమానములు జుగుప్సను రోతను గలిగించునట్టివిగానున్నవి. పశువుల మర్మాంగముల నుపమానములుగ గ్రహించుట ఇట్టిది. లుబ్ధులు మొదలగు వారిని దూషించుపట్ల ద్వేషభావ మింతటి విపరీత స్థితికి దిగజారినది. అశ్లీలముగ వర్ణించుటలో వీరు కవిచౌడప్పను మించిపోయిరి.

అధిక్షేప శతక కర్తలు సమాజములో మార్పునొందిన పరిస్థితులను సమీక్షించినపుడు కొన్ని అంశములను యథాతథముగ చిత్రించుటతో తృప్తినొందిరి. మరి కొన్నింటికి కారణముల నూహించి వివరించి చారిత్రక సాంఘిక పరిణామములను విస్మరించి వారు కేవలము ధార్మికదృక్పథమునే బలపఱిచిరి. కలియుగ ధర్మముల ప్రస్తుతి ఇట్టిది. వర్ణాశ్రమాచారములు- వర్ణసాంకర్యము నైతికపతనావస్థ – అల్పుల ప్రాభవస్థితి – మున్నగునవి కలియుగ జన్యములని వారు స్పష్టముగ చాటిరి.

ఈ శతక కవులు తమకు సంబంధించిన కవితా రంగమును విస్మరించలేదు. కవి కవిత్వము కృతి కర్తృత్వము రాజపోషణము విద్వత్సభలు-పండిత ప్రాగల్భ్యము - వివిధ విద్యల స్థితిగతులు - కుకవి, సామాన్యులు అల్పులు కవితా రంగమునేలుట మొదలగు అంశములను వీరు సరసముగ చిత్రించిరి. వేదవిద్యలు పురాణాదుల ప్రాభవము సన్నగిల్లిన స్థితికి, కవితాస్థాయి దిగజారిన స్థితికి, ఈ కవులు తమ ఆవేదనను వ్యక్తీకరించుటలో అధిక్షేపధోరణి సుస్పష్టముగా గోచరించును. అసమర్థులైన వారు కవితా రంగమున ప్రవేశించి సామాన్య కృతులను రచించి అరసిక ప్రభువుల నాశ్రయించి విజృంభించిన స్థితిగతులను వీరు నిశితముగ విమర్శించిరి. పాశ్చాత్య నాగరికతను సంస్కృతిని అనుకరించిన యుగమిది. అధిక్షేప శతక కర్తలు పరంపరగా వస్తువు ననుకరించక సమకాలిక వ్యవస్థలోని అన్ని అంశములను పరిశీలించిరి, పాశ్చాత్య నాగరికత తెలుగు దేశముపై తెలుగువారిపై వేసిన ముద్రను వీరు తమ కావ్యములలో స్పష్టముగా చూపిరి. తమకు సచ్చని వానిని విదేశీయ నాగరికతా వ్యామోహమును

వారి ఆచారవ్యవహారములను వీరు నిశితముగ ఖండించిరి. ఈ విధానమును అధునిక అధిక్షేప శతక కర్తలు కూడ అనుసరించిరి. గువ్వలచెన్న శతకము నందీ అంశము ప్రస్ఫుటముగా నున్నది.

అధిక్షేప శతకకర్తల భావవ్యక్తీకరణ విధానము, భాష, శైలి మున్నగునవిప్రత్యేకముగ పరిశీలింపదగినవి. మహా కావ్య ప్రబంధాదుల శైలి కవి పండితుల నాకర్షించుచుండ మరికొందరు సామాన్య పాఠకులకు, ప్రజలకు సన్ని హితముగా నుండు సజీవ భాషలో శైలిలో రచనకు పూనుకొనుటకు ప్రయత్నిం చిరి. వీరిలో శతక కవుల పాత్ర గమనింపదగినది. పండిత కవులుగా రాణించిన వారు శతకములను రచించునపుడును కావ్య ప్రబంధాదుల జటిలశైలిని పాటిం చిరి. కూచిమంచి సోదరకవుల శతకము లిట్టివి. వేమనాదులు సమాజశైలికో రచన లొనర్చిరి. అధిక్షేప శతక కర్తల భాష శైలి పరిశీలించినపుడు ఈ దృష్టి కొందరిలో నున్నట్లు కనిపించును. శతక వస్తువు సాంఘిక వ్యవస్థకు సంబంధించినది. కనుక దానిని వ్యక్తీకరించునపుడు వారు సామాన్యభాషనే ప్రయోగించిరి. శైలిలో విభిన్నమార్గములు గోచరించుచున్నవి. కొందరు సామాన్య భాషలో సామాన్య ధోరణిలో సూటిగా సుపరిచితమైన అలంకార సామగ్రితో రచన సాగించిరి. మరికొందరు కల్పనలకు, అన్యాపదేశాది అలంకారములకు, ఉక్తి వైచిత్ర్యమునకు ప్రౌఢరీతికి ప్రాధాన్యము నొసగిరి. మరికొందరు కావ్యస్థాయికి తగినట్లుగా సుడికారములను పదబంధములను సూక్తులను ప్రయో గించిరి. కూచిమంచి తిమ్మకవి, అడిదము సూరకవి, పోలిపెద్ది వేంకటరాయ కవి, వేమన, కవిచౌడప్పలలో ఈ ధోరణులు స్పష్టముగా నున్నవి. కొందరు రచనా శిల్పమును ఛందఃశిల్పమును చక్కగా పాటించిరి. కూచిమంచి కవులు పృత్తములలో సీసపద్యములో రచన గావించ కవిచౌడప్ప కంచపద్యము లందే అధిక్షేప శతకమును రచించెను. వేమన ఆటవెలదిని గ్రహించెను. అంశము జగత్ప్రసిద్ధము. ఈ యుగములందు గల అధిక్షేప శతక కర్తలు బహుళముగ సీసపద్యమునే గ్రహించిరి. విస్తృతపరిచి భావమును విపులముగా వర్ణించుట కీ పద్యములు చక్కగా తోడ్పడినవి. సీసపద్యము నాలుగు పాదములలోను, ఎత్తుగీతిలోను భావములను నానా విధములుగ వ్యక్తీకరించుటకు, సీసపద్యము లందు ఒక విధమైన తూగును పాటించుటకు వీరికి అవకాశము లభించినది.

వస్తువునందును వ్యక్తీకరణ విధానమునందును గల విభిన్న ధోరణులకు ప్రతిబింబము లన దగిన అధిక్షేప శతకములను ఒక సంపుటముగా వెలువరించు టకు చేసిన ప్రయత్న మిది. పందొమ్మిదవ శతాబ్దినాటికి వెలువడిన శతకములకు మాత్రమే పరిమితిని విధించుకొని ఈ సంపుటమున ఆరు శతకములు మాత్రమే గ్రహింపబడినవి. వీనిని చూడగనే అధిక్షేప శతకములకు రాచబాటలు తీర్చిన కుక్కుటేశ్వర రామలింగేశ శతకములు దీనిలో లేని లోపము ప్రస్ఫుటముగా కనిపించును. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీవారు ఈ శతకముల నింతకు ముందే కొన్ని శతక సంపుటములలో చేర్చి ప్రకటించినారు. ఈ కారణమున వీనిని నేను ఈ శతక సంపుటిలో మరల చేర్చుటకు సందేహించితిని. అధిక్షేప శతకముల ప్రసక్తి వచ్చినపుడు వేమన పద్యములను విస్మరించుట కష్టమే. సహస్రాధిక సంఖ్యగల ఆతని పద్యములను పరిశీలించి ప్రత్యేకముగ అధిక్షే పాత్మకములగు పద్యముల నేరి కూర్చుట శ్రమసాధ్యమైన పని. పరిమిత శతక ములతో కూడిన ఈ శతక సంపుటిలో వేమన పద్యములను కొన్నింటిని మాత్రమే చేర్చుట ఆతనికి అన్యాయము చేసినట్లే అగును—ఆతని పద్యములలో అధిక్షేపము జీవగుణము. అది నానా రీతులలో సాగినది. శృంగార, నీతి, భక్తి, తత్త్వ, సాంఘికాంశములను గూర్చిన పద్యములలో అధిక్షేపధర్మము ప్రస్ఫుటముగా నున్నది. ప్రత్యేకముగ విడిగా వేయబగిన పద్యములివి. ఈ దృష్టితో వేమన పద్యములను సంకలన మొనర్చి ఇందులో చేర్చలేదు.

వ్యక్తిని దూషించి ప్రాసిన అధిక్షేప శతకము దూషణాత్మక శతక ములుగ పరిగణింపబడినవి. అధిక్షేపము దానిలో ఒక అంశము మాత్రమే. తక్కిన అంశములను ప్రాతినిధ్యము వహించిన ఆరు మాత్రమే ఈ సంపుటము నకై గ్రహింపబడినవి. పందొమ్మిదవ శతాబ్దినుండి నేటివరకును ఇరవను ఎన్నియో శతకములు అధిక్షేప ప్రధానములైనవి వెలువడినవి. తెలుగులో వెలు వడిన అధిక్షేప శతకముల నన్నింటిని రెండు మూడు సంపుటములలో సంకలన మొనర్చవచ్చును. అట్టి ప్రయత్నమునకు ఈ సంకలనము ఏమాత్రము మార్గ దర్శకమైనను నా కృషి ఫలించినదని భావింతును.

అధిక్షేప శతకముల ఆవిర్భావము వికాసదశల సంగ్రహరూపమిది. ఇక ఈ ఆరు శతకములకు సంబంధించిన పీఠికలను గూర్చి ఒకటి రెండు మాటలు- ఈ సంపుటములో చేర్చబడిన శతకములకు మూడు నాల్గు పుటలలో పీఠిక సంతరింపబడినది. కవి, దేశకాలాదులతోపాటు శతకములోని విశిష్ట గుణము లొకటి రెండు మాత్రమే స్థాలీపులాకన్యాయమున వివరింపబడినవి. శతకమునకు పరిచయ మాత్రముగ వ్రాసిన మాటలే కాని శతక సమీక్షలు కావు.

ఇటువంటి సదవకాశమును కలిగించిన ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారికి, అందును ప్రత్యేకముగ, కార్యదర్శి బాధ్యతలను నిర్వహించుచున్న డా. ఇరివెంటి కృష్ణమూర్తిగారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుచు ఈ సంకలన గ్రంథమును వారి పక్షాన సాహిత్య లోకమున కందించుచున్నాను.

వే. గోపాలకృష్ణారావు.

కూచిమంచి తిమ్మకవి - భర్గశతకము

కూచిమంచి వారిది విద్వత్కుటుంబము. వారిలో పండిత కవులుగ సత్కావ్య కర్తలుగ ప్రశస్తి వహించిన వారిలో కూచిమంచి తిమ్మకవి, జగ్గకవి అనువారు సుప్రసిద్ధులు. పాండితీ వైభవము - అనర్గళ కవితాధార మూర్తీభవించినవారు వీరు. కూచిమంచి తిమ్మకవి కౌండిన్యస గోత్రుడు. గంగమంత్రి సుతుడు. కుక్కుటేశ్వర కారుణ్యకటాక్ష కవితా సామ్రాజ్య ధౌరేయుడు. దెందులూరి లింగన సద్గురుని శిష్యుడు - ఈతడశేష కవితావిలాస భాసురుడనియు, నవీన శబ్ద శాసనాభిధానుడనియు జగ్గకవి ప్రస్తుతించెను. నీలాద్రి మాధవరాయ నృపతిచే తిమ్మకవి కవిసార్వభౌము బిరుదము నొందెను. క్రీ.శ. 1700-1760 మధ్యకాలమున జీవించెనని శతక వాఙ్మయ చరిత్రకారుల అభిప్రాయము- రుక్మిణీ పరిణయము - సారంగధర చరిత్ర - రసికజన మనోభిరామము - నీలాసుందరీ పరిణయము - అచ్చతెనుగు రామాయణము అను కావ్యములను కొన్ని శతకములను రచించెను. ఈ కవి రచించిన శతకములలో భర్గ కుక్కుటేశ్వర శతకములు ప్రసిద్ధి నొందినవి. బహుళ ప్రబంధ నిర్మాతగ విద్వత్కవిగ ఈతడు శ్రీనాథాదులను, స్వతంత్రప్రవృత్తిలో పోతనాదులను స్మరింపజేయును. ప్రభువుల ఆదరాభిమానములకు పాత్రుడై, వారిచే సన్మానముల నొందియు వారికి కృతు లంకితమొసగక, పిఠాపురము నందలి కుక్కుటేశ్వరస్వామి పేరనే తన కావ్యములను రచించెను. మానవ మాత్రులకు కావ్యమొసగి తుచ్ఛభోగముల నాసించక వారొసగు ధనవిభవములన్నియు నస్థిరములని తిమ్మకవి తలచెను. కుక్కుటేశ్వరు నుద్దేశించి వ్రాసినదే కుక్కుటేశ్వర శతకము. ఈ శతక రచనకు ముందే దాచాపు క్రీ.శ. 1759 లో తిమ్మకవి భర్గశతకమును రచించెను.

భర్గశతకము భక్తి నీతి అధిక్షేప ప్రధానమైనది. భక్తి ప్రధానమైన పద్యములలో భక్తి శతక సామాన్య లక్షణములు, భగవన్నామ స్తుతిసంకీర్తనాదులు, గుణకీర్తనము-పరమేశ్వర లీలావిష్కరణము - భక్తప్రపంచ - ఆత్మనివేదనము మున్నగునవి కలవు. ఈ పద్యములందే కొన్నిట నీతి అధిక్షేప

విధానము కనపించును. నిశ్చలభక్తి, కపటభక్తి, విగ్రహారాధనము, తీర్థక్షేత్ర సందర్శనాదులు - గృహస్థ ధర్మములు-మూర్ఖుల ప్రవృత్తి - అరసిక ప్రభువుల దుర్వర్తనము - లోభి జననింద - మున్నగునవి ఇట్టివి.

సామాన్య నీతుల నుపదేశించు సందర్భములందును తిమ్మకవి ఒక్కొక సారి అధిక్షేప ధోరణిని అవలంబించెను. కొన్ని అంశములను నిరసించిన సందర్భములం దీ కవి లేఖిని సుశితమై శక్తిమంతమై సాగినది. ఈ కవి విమర్శన విధానము కూడ బహుముఖమైనది. అవి వివిధ రీతులలో ఉక్తివైచిత్ర్యమును, సరసాలంకారములను సంతరించుకొన్నవి.

నిశ్చలభక్తి లేక పవన పర్ణాంబు భక్షులై మునివృత్తి నవలంబించువారిని "ఆకులెక్కడె మేక" అని అన్యాపదేశముగ విమర్శించెను. ఆ యుగమున నితర కవులొనర్చిన ప్రభుదూషణముకంటె తిమ్మకవి విధానము భిన్నమైనది. పరకామినీ పరధన ప్రేమాతిరేకముతోపాటు నృపసేవను తనకు కూర్పవలదని తిమ్మకవి పరమేశ్వరు నర్థించెను. పరధనమాన్యాపహరణము-ప్రజాపీడనము-కవిపండిత బుధజన తిరస్కారము - పరాక్రమ శూన్యత - మున్నగు దుర్గుణములు మూర్తీభవించిన అల్ప, అవివేక, అరసిక, దుష్ట ప్రభువులను నానావిధముగ తూలనాడెను. దుర్మదాహంకారాదులచే మత్తిలి కాయమును పెంచుకొనిన రాజుల నీ యుగకవులు కొందరు నిశితముగ విమర్శించియుండిరి. పరాక్రమశీలురకే మహాప్రబంధాది లొప్పును కాని అల్పులకు కాదని ఈ కవి భావించెను. బృహత్కాయము కరికే తగునుకాని ఱొరపంచులకు తగునా? అని అధిక్షేపించుట వారి నుద్దేశించియే.

తిమ్మకవి కేవలము రాజుల నేకపక్షముగ జేసి దూషించుటతో నూర్కొన లేదు - వారి నాశ్రయించిన కవిపండితుల స్థాయిని కూడ వాస్తవిక దృష్టితో పరిశీలించెను - కవితా సామ్రాజ్యము నేలువారును మహాప్రబంధ నిర్మాణదక్షు లగు విద్వాంసులు దైన్యముచే రాజుల నాశ్రయించుట తగదని "సుకవితా యద్యస్తి రాజ్ఞేనకిమ్మను" భర్తృహరి సూక్తి నుపబృంహించి ఉపదేశించెను. షట్కర్మల పడసి జిత్తెడు పొట్టకై దుష్కృతము లగు రాజుల నాశ్రయించి వారి ఆస్థానములలో

చరించి, వారిని కీర్తించి కృతులనొసగుట తగదని హెచ్చరించెను. ఈ సంద ర్భమునందే తిమ్మకవి అపండితులు మరియు కుకవుల దుశ్చర్యలను ఖండించెను. కలియుగ వశమున వివిధ వృత్తులవారును, జాతివారును, కవితారచన కుద్యమించి రనియు, కుకవుల దుర్వర్తనమున కవితలు కాసుకు గంపెడయ్యెననియు నాటి దుర్గతిని తిమ్మకవి బాధాపూర్వకముగ విమర్శించెను.

నాడు లోభ గుణము సర్వసాధారణమైన దుర్గుణముగ పృక్తుల నాశ్ర యించినట్లు తోచును. నాటి శతక కర్తలలో పలుపురు లోభిజన, లోభగుణ నింద లొనర్చి కవుల నాదరించని ప్రభువులను ధనికులను అధికారవర్గమును విమర్శించి యుండిరి. తిమ్మకవి కూడ వితరణ గుణవిహీనులైన వారిని నిశితముగ విమి ర్శించెను. గృహస్థ ధర్మమును ఏస్మరించి పరదేశస్థులకు సకాలమున కాతిథ్య మొసగని గృహ యజమానులను చూలనాడె వారి గృహము లేటి కొంపలని విచా రించెను.

మత సాంఘిక వ్యవస్థలో అస్పృశ్యతకు సంబంధించిన సమస్యను భంగ్యంతరముగ తిమ్మకవి ప్రస్తావించుట గమనింపతగినది. వర్ణాశ్రమ ధర్మములం దాతనికి ఆసక్తి ఉన్నను సాంఘికాచారములపట్ల తిమ్మకవికిగల విశాల దృక్పథము స్పష్టముగుమస్నది. చండాలామల డాసినచో పుణ్యము నశించునని చదువులు పలుకగ, పరమేశ్వరుడు బోయని డాసి ఎంగిలి గ్రహించినందులకు ప్రాయశ్చిత్తమేమి అని ప్రశ్నించుటలో ఈ అంశమే ప్రస్తావింపబడినది.

తిమ్మకవి బహు ముఖ ప్రజ్ఞానిధి-లోకజ్ఞుడు-వివిధ నీతుల నుల్లేఖించిన సందర్భము లీ అంశమును నిరూపించును. ఎదురాడు సతి, చెడిన సుతుడు, యజమానికి అపకారముకోరు సేవకుడు, కలహశీలియగు బంధువు, కొమ్మలతో పొచపవచ్చు మొదవు మొదలగు వానిపలన గృహస్థుని బాధితము దుర్భరమగు నని తిమ్మకవి ఒక పద్యములో వివరించెను. అనేకాంశములు నొకచో చేర్చి ఉప దేశించిన నీతులు ఈ కవికిగల లోకజ్ఞతను సమన్వయ పరిజ్ఞానమును వ్యక్తీక రించును.

ప్రౌఢరీతిలో సాగిన మత్తేభశార్దూల వృత్త రచన, తిమ్మకవి పాండిత్యమును విద్వత్కవితా ధోరణిని నిరూపించుచున్నది. భావౌన్నత్య గాంభీర్యములకు అనుగుణమైన శైలిని సంతరించుకొనిన దీతని కవిత. సంస్కృత సమాసములను దీర్ఘజటిలముగ కూర్చక తిమ్మకవి వానిని ప్రసన్నముగను లలితముగను నడిపించెను - పదబంధ లోకోక్తి ప్రయోగ కౌశలమతని శైలికి శక్తిని సంతరింపజేసినవి. మన్నెల్లందమ సొమ్మటంచు-భవదీయ పావన కళావిఖ్యాత కావ్య ప్రక్రియాసామీచీన్య హృదంతరాళ కవిరాట్సుకందన శ్రేణికిన్-మున్నగు పద్య భాగము లిట్టివి.

భర్తృహరి సుభాషితత్రిశతి, సౌందర్యలహరి మున్నగు సంస్కృత గ్రంథములలోని భావములను, అన్నమయ, పాలకురికిసోమన, పోతన,- ధూర్జటి వంటి ఆంధ్ర కవుల కవితా ధోరణిని అనుసరించిన సందర్భము లీ శతకమునకొన్ని కలవు. ప్రసిద్ధ భక్తినీతి శతకముల లోని శైలిని భావములను అనుకరించుసపుడును కవి స్వాతంత్ర్యమును వహించెను. భావపుష్టికి దోహద మొనర్చు నుడికారములు జాతీయము లీ శతకమున కొల్లలు-యమ కానుప్రాసాది శబ్దాలంకారములు, సామెతలు, నూత్నోపమానములు సహజరీతిలో శైలికి భావ వ్యక్తీకరణకు వన్నెచిన్నెలు కూర్చినవి - పేదరికము వంటి ప్రయోగములు ప్రత్యేకముగ గమనింపదగినని. ఈ ముద్ర ఈయన సోదరుడగు జగ్గకవిపై కూడ పడినది. ''మేనరికము'' వంటి ప్రయోగమిట్టిదే.

భర్గ శతక రచన మొనర్చు నపుడే తిమ్మకవికి సమకాలిక వ్యవస్థ నింకను సమగ్రముగ చిత్రించుట అవసరమని తోచినది. భర్గశతకమున బీజప్రాయముగనున్న అంశమే కుక్కుటేశ్వర శతకమునకు ప్రధానేతివృత్తమైనది. ఈ కారణముచేత కుక్కుటేశ్వర శతకమే బహుళ ప్రచారము నొంది అసంతర శతకములపై ముద్ర వేసినది.

శ్రీ భర్గ శతకము

శ్రీ కైలాస మహీధర శిరఃశృంగాట కాంచన్మణి
ప్రాకారాంతర చంద్రకాంత రజతప్రాసాద శుద్ధాంత సిం
హాకారోన్నత హేమ పీఠమునఁగొల్వైయుండు నిన్నెన్నెదన్
రాకాచంద్ర నిభప్రభాకలిత! భర్గా! పార్వతీవల్లభా! 1

మ. క్షితిసంభోనిధి కర్ణ్ణమిచ్చుక్రియ భక్తిన్ బుద్ధినీ భర్తృకా
రతి యర్పించుతెఱంగున న్బహుతర బ్రహ్మాండ సంత్రాణకున్
శతకంబొక్కటి గూర్చి నీ కొసగెద స్సంయుధీఁగైకొమ్ము వా
క్పతి సంస్తుత్యలసద్గుణాభరణ! భర్గా! పార్వతీవల్లభా! 2

మ. శుక శాండిల్య మృకండు జాత్రి కలశీసూనుల్ భరద్వాజ శౌ
నక వాల్మీకి వసిష్ఠ గర్గభృగు మాండవ్యాజ సంభూత కౌ
శిక కణ్వాది మహర్షిశేఖరులు నిన్ జింతింపఁగాలేరు, కొం
కక నేనెంతటివాఁడ నిన్బొగడ భర్గా! పార్వతీవల్లభా! 3

మ. వరకౌండిన్య సగోత్రపాత్రుని యశోవర్ధిష్ణునిం గుక్కుటే
శ్వర కారుణ్యకటాక్ష లబ్ధ కవితాసామ్రాజ్య ధౌరేయునిన్
స్థిరపుణ్యుండగు గంగమంత్రి సుతునిన్ దిమ్మప్రధానేంద్రునిన్
గరుణన్బ్రోవుము కూచిమంచికులు భర్గా! పార్వతీవల్లభా! 4

మ. ప్రచురత్వంబుగ నెంతునాత్మనెపుడు న్బ్రీత్యూహసంక్రాంతికై
విచలత్కర్ణ సమీరదూరిత మహా విఘ్నంబు భృజ్ఞాలునిన్
రుచిరాస్యాంబురుహస్రవన్మదజల ప్రోత్సాహలీలామహః
ప్రమదప్రాంగణమున్ గణాధిపుని భర్గా! పార్వతీవల్లభా! 5

శా. మేమాఱున్ భవదీయ పాపనకళావిఖ్యాత కాష్ఠక్రియా
సామీచీన్యహృదంతరాళ కవిరాట్సంక్రందన శ్రేణికిన్
సామర్థ్యం బొనగూర్చి మంచినుడువుల్ సంప్రీతి నొందించు వా
గ్భామారత్నము లీలమై నిలిచి భర్గా! పార్వతీవల్లభా! 6

మ. చిరభక్తిన్మదిలో భవద్వ్రతముగాఁజింతింతు సశ్రాంతమున్
బరవాది ప్రమథద్వీపేంద్రపదవీ పంచానన శ్రేష్ఠ బం
ధుర తేజోనిధి దెందులూరి కులపాథోరాశిరాకానిశా
కరునిన్ లింగయ సద్గురూత్తముని భర్గా! పార్వతీవల్లభా! 7

మ. పులితోల్మొ మ్మొనవాలు పాపతొడవుల్ భూత్యంత రాగంబు ప
న్నగలపేర్లెక్కువ కన్ను నీలగళమున్ గంగాపతంసంబుకొ
న్నెల పూవద్రిసుతా సమన్వయము విన్కిల్గంటు లేజింకయున్
గలనీమూర్తిదలంతు నెప్పుడును భర్గా! పార్వతీవల్లభా! 8

మ. హర! మృత్యుంజయ! చంద్రశేఖర! విరూపాక్ష! మహాదేవ! శం
కర! భూతేశ! మహేశ! రుద్ర! మృడ! గంగాజూట! గౌరీమనో
హర! సర్వజ్ఞ! బిలేశయాభరణ! శర్వా! నీలకంఠా! శివా!
కరిచర్మాంబర! యంచు నెంతు భర్గా! పార్వతీవల్లభా! 9

మ. జగదీశాయ సమోస్తుతే భగపతె చంద్రాపతంసాయ ప
న్నగహారాయ శివాయలోకగురవే నానామరు ద్రూపిణే
నిగమాంత ప్రతిపాదితాయ విలసన్నిర్వాణనాథాయిధీ
పగుణాఢ్యాయ యటంచు మ్రొక్కెదము భర్గా! పార్వతీవల్లభా! 10

మ. ప్రతముల్ దేవగురు వ్యాజార్య పదసేపల్ వైశ్వదేవాది స
త్ప్రతులు హోమాదులు చానధర్మములు వైరాగ్య ప్రచారంబులా
శ్రితరక్షా విధులంచునే నెఱుగ నీ చిత్తంబు నా భాగ్యమే!
గల దచించిదొకాని సన్నికసు భర్గా! పార్వతీ వల్లభా! 11

మ. మరుదర్కేందు కృశాను యజ్వగగనాంభకుంభినీమూర్తి నం
బరకేశున్ శరణాగతార్తిహరణున్బాలేందు చూడామణిన్
భరణీభృత్తనయాస్తనద్వయ మిళత్కస్తూరికాపంకసం
కరదోరంతరు నిన్ భజించెదను భర్గా! పార్వతీవల్లభా! 12

మ. మిహిరప్రోద్భవ ఘోరకింకరసమున్మేషోరగశ్రేణికా
విహగోత్తంస మశేషదోషపటలీ వేదండ కంఠీరవం
బహిత క్రూరగణాటవీహుత వహంబైనట్టి పంచాక్షరం
బహహా! కల్గెను నాకు భాగ్యమున భర్గా! పార్వతీవల్లభా! 13

మ. నృపసేచాపర కామినీ పరధన ప్రేమాతిరేకంబు లొ
క్కపుడుం గూర్చక తావకీన పదపద్మారాధ నేచ్ఛారతుల్
కృపదైవాఅ నొసంగి భక్తవరుగా నేప్రొద్దునప్రోబ్బవుమీ
కపటారాతి నిశాట సంహరణ! భర్గా! పార్వతీవల్లభా! 14

మ. అభవున్ శాశ్వతు నాద్యు నక్షయుని నవ్యక్తుం బరేశున్మహా
ప్రభునాద్యంతవిహీను భూతమయు సర్వజ్ఞునిన్ గుణాతీతుబ
ద్మభవాండోదరు నాత్మరూపభవు నద్వంద్వం జిదానందునిన్
రభసంబొప్పుదలంతు నిన్నెపుడు భర్గా! పార్వతీవల్లభా! 15

మ. తనరన్నిన్మది నెంతు నెప్పుడును నా దైవంబుగా దాతగా
జనకుంగా జెలికానిగా గురువుగా సద్బంధుగా నన్నగా
ఘన నిక్షేపముగా మహాప్రభునిగాగల్యాణ సంధాయిగా
గనకోర్వీధరకార్ముకోల్లసిత భర్గా! పార్వతీవల్లభా! 16

మ. ప్రతి వారంబు శివోహమస్మ్ర యసుచున్భావింతు గంగాధర
స్తుతులెల్లప్పుడుజేతు శంకరకథల్ సొంపార నాలింతు నా
యత బుద్ధిన్ జగమెల్ల నీశ్వరమయం బంచు నిశ్చాయింపు నే
గతి రక్షించెదొ కాని నీవు నను భర్గా! పార్వతీవల్లభా! 17

మ. పురుహూతాగ్ని పరేతరాట్పలభు గంభో దీశ వాతార్థ పాం
బర కేశాబ్జ భవాచ్యుతాదిక మహాబర్హిర్ముఖానేక భా
స్వరకార్తస్వర విస్ఫురన్మకుట శాశ్వత్పద్మ రాగప్రభో
త్కర నీరాజితపాద పంకరుహ ! భర్గా ! పార్వతీవల్లభా ! 18

శా. వ్యాకీర్ణాచ్ఛ జటాటవీ తటనితాంతాలంబితోద్వృత్తమి
స్రాకాంత ప్రథిత ప్రభాసముదయాక్రాంత ప్రఫుల్లస్పృహా
నాకద్వీపవతీ వినిర్మల జలాంతర్భాగ భాగ్దీవ్యరే
ఖాకాంతోత్పల కైరవ ప్రకర ! భర్గా ! పార్వతీవల్లభా ! 19

మ. సతతానందితసర్గ ! సర్వసుమనస్సంతుత్యసన్మార్గ! యూ
ర్జిత కారుణ్యనిసర్గ ! రాజతధరిత్రీ భృన్మహాదుర్గ ! హృ
త్క్రతుకాలింగిత దుర్గ ! సంహృత సమిద్ఘోరద్విషద్వర్గ ! సం
యత నీరంధ్ర సుఖాపవర్గ ! జయ ! భర్గా! పార్వతీవల్లభా ! 20

మ. పుర రక్షః పటుతూల హవ్యవహ ! విస్ఫూర్జద్గురుక్రూరగో
పరిపంథిక్షణ దాచరోరగ మహాపక్షీంద్ర ! ఘోరాంధకా
సురగంధ ద్విరదేంద్ర పంచముఖ ! యక్షేంద్ర ప్రభావోల్లస
త్కరిలేఖద్విషదభ్రగంధవహ ! భర్గా ! పార్వతీవల్లభా ! 21

మ. అమరాహార్యము విల్లుగా ఫణికులాధ్యక్షుండు తన్మౌర్విగాఁ
గమలాధీశుఁడు తూపుగా, నిగమముల్ గంధర్వముల్ గాగ స
ర్వమహీ చక్రముఁదేరుఁజేసి విధి సారథ్యంబు మీఱఁగరా
క్రమలీలన్ దిగప్రోళ్ళఁ గూల్చితివి భర్గా ! పార్వతీవల్లభా ! 22

శా, కోటీరాంగద మేఖలాఘనతులా కోటీకవాటీ నట
ద్ఘోటీ హాటకపేటికా ఘటవధూకోటి సటాందోళికా
పేటీ నాటక చేటికాంబరతతుల్ వే చేసయు న్నిన్నిరా
ఘాటప్రౌఢి భజించు ధన్యులకు భర్గా ! పార్వతీవల్లభా ! 23

శా. కంఠేకాలుఁడటంచు నిన్నెపుడు లోకవ్రాత మగ్గింప వై
కుంఠేంద్రాంబుజ సంభవ ప్రముఖులం గోలాహల ప్రక్రియం
గుంఠీభూతులఁజేయు దుర్భయద కాకోలంబు హేలాగతిన్
గంఠాగ్రంబునఁబూనినాడవట ! భర్గా ! పార్వతీవల్లభా ! 24

మ. నిను డెందంబునఁ జీరికిం గొనక వాణీనాథ జంభ ద్విష
ద్దను జారి ప్రముఖాఖిలామర తతిన్ దట్టంబుగాఁ గూర్చియా
మును జన్నం బొనరించు దక్షుని దురాత్మున్వీరభద్రోగ్రసం
హననం బూని వధించితౌర ! భళి ! భర్గా ! పార్వతీవల్లభా ! 25

మ. కిరిహంసాకృతులూని వెన్నుఁడును బంకేజాతగర్భుండు నీ
చరణంబుల్ శిరము స్గనందలఁచి నిచ్చల్భోగిలోకంబు, పు
ష్కర మార్గంబునురోసి కానక నిరాశంజెందుచో వారలం
గరుణం బ్రోవవె లింగమూర్తివయి ! భర్గా! పార్వతీవల్లభా ! 26

మ. తరమే యేరికిఁదాపకీన ఘననిత్యశ్రీ విలాస క్రియల్
గరిమన్దెల్పఁగ ? దారుకావనిని లోకఖ్యాతిగా పణ్ణిపై
పరమానంద రసాబ్ధిమానసుడవై పన్మాలు గ్రీడించితే
మునివార స్త్రీనిదారలం గలసి భర్గా ! పార్వతీవల్లభా ! 27

మ. హరికన్న న్మఱి దైవమెన్నఁడును లే డంచున్భుజం బెత్తి ని
ర్భర గర్వోద్ధతిఁగాశికానగరిలోఁ బల్మాఱు వాదించుని
ష్ఠురవాగ్దోషరతుం బరాశరసుతున్ స్రుక్కింపవే ధీమవై
ఖరదోః స్తంభన మాచరించి మును భర్గా ! పార్వతీవల్లభా ! 28

మ. వసుజారాతి మృదంగముల్పలుకఁగా తాళంబుగోత్రాహితుం
డెసయన్వేణువు వాణివీణయును వాయింపన్ రమాకాంతుఁడే
ద్భుత గానం బొనరింప సంతతటి వేల్పుల్మెచ్చఁగా హాళిమై
ఘనతన్ దాండవకేళి సేయుదట ! భర్గా ! పార్వతీవల్లభా ! 29

శా. నీలాంభోధరమధ్య సంస్థిత తటన్నీకాశమై విస్ఫుర
ల్లీలన్నివ్వరిముంటి చందమున నెంతే సూక్ష్మమై పచ్చనై
చాలున్భాసిలు తేజమీవ యనుచు న్సాన్వంతంబునం దెన్నుదుర్
వాలెంబున్ ఘనులైన తాపసులు భర్గా! పార్వతీవల్లభా! 30

మ. గొనదార న్వీటజంగ మాకృతిని మున్ గొంకేది భల్లాణరా
యని సద్మంబున కేగి యాతని సతిన్భార్థించి యాలేపుయ
క్కసజక్కన్నెలనాళ్భబాలకుడవై గోమొప్పగప్పట్టి తా
గన నబ్రంబులు నీ విహారములు భర్గా! పార్వతీవల్లభా! 31

మ. యమదాడ్భికర కాలపాశమథితుండై శ్వేతకేతుండు ధు
ర్దమ శోకారుల చిత్తవృత్తి మెయిని ప్రార్థింపవైళంబ యా
శమనుం ప్రొవ్వఱిదన్ని మౌనితనయున్ శశ్వద్గతిప్రోవవే
కమలేశార్చిత పాదపంకరుహ! భర్గా! పార్వతీవల్లభా! 32

చ. త్రిజగద్రక్షణ శక్తిగోరి కమలాధీశుడు నిన్వేయి పం
కజ పత్రంబుల బూజసేయు నెడ నొక్కం డందులేకుండినన్
నిజనేత్రాబ్జ మతం డొసంగిన గృపస్వీకించి తాజక్రము
క్కజ మొప్పారగనిచ్చి యేలుకొని భర్గా! పార్వతీవల్లభా! 33

మ. చిరతొంతం డను భక్తునింటికి హాయల్ చెన్నారవేంచేసి త
ద్వాపుత్రున్ దునిమించి నంజుడు తునెల్వాండించి భక్షించుచో
సిరియొప్పన్నిజమూర్తి జూపి యతనిన్ జేపట్టి రక్షింపవే
కరిపై త్యాధమగర్వ నిర్మథన! భర్గా! పార్వతీవల్లభా! 34

మ. వినయుండుగ్ర విపక్ష శిక్షణ కళా వృత్తి న్మిముంగోరెను
పక్కజమొప్పన్ దపమింద్రకీల శిఖరిన్ గాలించుచో బోయవై
విజయ ఖ్యాతిగ గోరిపాపపత మీవే వానికిష్టంబుగా
రజతక్షోణిధరాగ్రసద్మపన! భర్గా! పార్వతీవల్లభా! 35

మ. తనకున్ మిక్కిలి ముజ్జగంబుల కీకన్ దైవంబు లేడంచుఁబా
యని దర్పంబున దైత్యదానవ మునీంద్రామర్త్య సంసత్పదం
బున వాదించు విరించి పంచమ మహా మూర్ధంబు ఖండింప వే
కస నత్యుద్ధత భైరవాకృతిని భర్గా ! పార్వతీవల్లభా ! 36

మ॥ సకలాధీశుఁడ వెన్న నీవొకడవే సత్యంబు సత్యంబు కొం
చక యంతర్బహి రుజ్జ్వల ద్భువన రక్షాదీక్షఁగాకోలము
త్సుకతం గంఠమునందుఁ చాల్చితివి మెచ్చుల్మీఱఁ; గ్రూరాత్మలై
యకటా! మూఢు లెఱుంగజాల రిది భర్గా! పార్వతీ వల్లభా! 37

శా॥ ఏరీ నీకెనయైన దైవతములీ యీరేడు లోకంబులన్
గారామూర్ధ ప్యుకండుసూనుఁడు మహోగ్ర క్రూర మృత్యుహ్వధా
భీరుండై శరణన్నమిత్తి నపుడే పెంపార్చి రక్షించి త
య్యారే ! శాశ్వత జీవిగా నతని భర్గా ! పార్వతీవల్లభా ! 38

శా. లోకశ్రేణికి నీవె కర్త వను టాలోకింప నిక్కంబెపో
వైకుంతాధిపుఁడైన శౌరి దినరాడ్వంశంబునన్ రాఘవుం
డైకన్పట్టి జగద్ధితంబుగ నసంఖ్యన్ శంఖలింగంబులన్
వ్యాపింపించెఁ బ్రతిష్ఠచేసెగద భర్గా ! పార్వతీవల్లభా! 39

మ. శిలలం జొన్పియుఁ జెప్పుగాలను గడుస్నిగ్ధంబుగాఁ ద్రొక్కియున్
వెలివెట్టించియుఁ గుంచెన ల్పడిపియు స్వో రోకటం గ్రుమ్మియు
న్నిలయద్వారమునందు గాపునిచియున్ నీవాతవైనారు వా
రల భాగ్యంబిక నేమి చెప్పనగు ! భర్గా ! పార్వతీవల్లభా ! 40

శా. ఘాయత్రాప యటంగ్రడు మాపృశులు చండాలాదుల స్థాసినన్
ఘాయుం బుణ్యచయంబు లంచుఁ జదువు ల్పలక్కంగనీ పయ్యాయో
బోయండెంగిలి మాంసమిచ్చుటకు లోబుల్మాని చేకొంటి వే
ప్రాయశ్చిత్తము కద్దు దీని కిక ? భర్గా ! పార్వతీవల్లభా ! 41

మ. అజినంబుం వృష ఘోటియుం బునుకలు న్వాలాహలంబుస్మహా
భుజగంబు ల్భవభస్మముల్గొలఁగా భూతాళితో నుండియున్
ద్విజగన్మంగళదాయకాకృతిఁ గడున్ దీపించు టబ్రంబహా
రజనీనాథ కళాశిరోభరణ ! భర్గా ! పార్వతీవల్లభా ! 42

శా. భంజించుంగద ! ఘోరదుష్కృతతతిన్ భస్మత్రిపుండ్రంబులం
న్మంజు శ్రీ లలితాక్షమాలికలఁ బ్రేమంబూని సద్భక్తి నీ
కుంజేమోడ్చు మహానుభావు డెపుడుం గుక్షిస్థల ప్రోల్లస
త్కంజాతప్రభవాండ భాండచయ ! భర్గా ! పార్వతీవల్లభా! 43

శా. శ్రీశైలంబును గుంభఘోణమును గాంచీ స్థానకేదారముల్
కాశీద్వారవతీప్రయాగములు నీలక్ష్మాధ రావంతికల్
లేశంబున్ ఫలమీవు నిన్నెపుడు హాళిం గొల్వలేకున్నచో
గాశాకాశధునీఘనాభరణ ! భర్గా ! పార్వతీవల్లభా ! 44

శా. కావేరీ సరయూ మహేంద్ర తనయాగంగా కళింవాత్మరా
రేవావేత్రవతీ నరస్వతుల కర్థింబోవఁగానేల నీ
సేవా సంస్మరణార్చనాదు లెపుడున్ సిద్ధించు మర్త్యాకిన్
గైవీభూత భుజంగమ ప్రవర ! భర్గా ! పార్వతీవల్లభా ! 45

మ. అరిషడ్వర్గముఁదోలి సర్వహితులై యష్టాంగ యోగక్రియా
పరులై గాడ్పు జయించి ముద్రవెలయన్ బ్రహ్మంబు నిశ్చించి వా
విరి సోహమ్మని యెంచుచుండెడి మహాపేదాంతతాత్పర్యులే
ఖరులెట్లన్ మిము గాంచుచుండ్రుగద ! భర్గా ! పార్వతీవల్లభా ! 46

మ. తలపోయన్ దిలజాలకాంతర మహాత్తైలంబుపందానఁబో
సలలో దారముపోల్కినాత్మమయతన్ సర్వాంతర స్థాయివై
విలసత్కీలల నిండియుండుకొను ని న్నీక్షింపఁగా నేర్చువా
రలెధన్యుల్ గద.పుణ్యగంబులను ! భర్గా ! పార్వతీవల్లభా 47

శా. ఏణాంకు డొకడై పయోఘటములందెల్ల స్బహుత్వంబుచే
రాణంబొల్చు తెఱంగునం బృథుతర బ్రహ్మాండ భాండాంతర
ప్రాణిశ్రేణులయందు నీవొకడవే రాణింతువౌ సర్వగీ
ర్వాణస్తుత్యచరిత్ర! యాత్మమయ! భర్గా! పార్వతీపల్లభా! 48

శా॥ ఓంకార ప్రసు ఖాక్షరోచ్చరణ సంయోగంబు గావేమ్మఖా
లంకారార్థము, శబ్దబిందుకళలున్ లక్ష్య ప్రయోగక్రియల్
పొంకంబౌ గురుమార్గముల్ యటిగలిం బో దుష్కృతింబోలిసా
హంకారుండయి ప్రాకృతుండు చెడు భర్గా! పార్వతీవల్లభా! 49

మ॥ అకలంకం బతులం బఖండ బానందకందం బనూ
నక మాద్యంత విహీన మక్షర మనంతం బప్రమేయం బరూ
పక మవ్యక్త మచింత్య మద్వయమునౌ బ్రహ్మంబు నీ పంచఁగొం
కక లోఁగన్గొనువారు బల్గిదులు భర్గా! పార్వతీపల్లభా! 50

శా॥ ఆకుల్ మెక్కఁదె మేక? చెట్టకొననొయ్యన్ ప్రేలదె పక్షి? పె
న్గాకుల్ గ్రుంకవె నీట? గాలిఁగొనదే నాగంబు? బల్గొంచులన్
ఘూకంబుండదె? కోనలం దిరుగదే క్రోడంబు? నిన్గాంచినన్
గాకిన్నింటను ముక్తిచేకుఱునె? భర్గా! పార్వతీవల్లభా! 51

మ॥ ధర మృద్దారుశిలామయప్రతిమలన్ దైవంబులంచుం బర
స్పర వాదంబులఁ బోరుచున్ నిజ సంసారాంధులై మేలు చే
కుఱకే మగ్గములోని కండెలగతిన్ ఘోరార్తులై ప్రాకృతుల్
కరముం జచ్చుచు బుట్టుచుండ్రు గద! భర్గా! పార్వతీవల్లభా! 52

చు॥ జననీగర్భ మహోమహోగ్ర నరకస్థాన వ్యథం గొన్ననా
ళ్ళెపయన్ బాల్యకుమారతాదశలఁ గొన్నేడుల్ మధూమీనకే
తప ప్రభు. గొన్ననాళ్ళు ఘనపృద్ధప్రాప్తిఁ గ్రొనేళ్ళుఁబా
యని దుఃఖంబులఁ ప్రాణి గందుఁగద భర్గా! పార్వతీవల్లభా! 53

శా॥ కేదారాదిక పుణ్యభూములకశక్తింబోవఁగారాదు; బల్
పేదర్కంబన దానధర్మ విధులోలిం జేయఁగారాదు గా
కేదేనొక్క తటిన్ సమస్త భువనాధీశున్ నిసుంగొల్వఁగా
రాదో! కానరుగాక చుర్మతులు భర్గా! పార్వతీవల్లభా! 54

మ॥ తరుణీశుంభ దురోజ కుంభములపై ధమ్మిల్ల బంధంబుపైఁ
గరమూలంబులపైఁ గపోలములపైఁ గందోయిపై మోమునపై
నిరతంబున్ విహరించు చిత్తమెపుడున్ నీయందొకట్టేనిఁ జే
ర్పరుగా మూఢు లజేమి దుష్కృతమొ? భర్గా! పార్వతీవల్లభా! 55

మ॥ మిము నొక్కప్పుడుఁ గొల్వనేరక పృథా మిథ్యా ప్రచారంబులం
గములై వాఁగులయందు నెల్ల ముగుఁగంగాఁ బుణ్యములేరునే!
తమి నక్షాంతము నీటి గ్రుంకులిడి యే ధర్మంబు లార్జించెనో
కమఠగ్రాహఝులీ కుశీరములు! భర్గా! పార్వతీపల్లభా. 56

మ॥ హరిదైవంబు; విరించి సర్వభువనాధ్యక్షుండు బృందారకే
శ్వరుఁడాఖ్యుండు హుతాశనుండు పతిభాస్వంతుండు వేల్పండ్రులో
నరయన్నేరరుగా శివాత్పరతరం నాస్తీతి వాక్యార్థమే
కరణిం గోవిదులైరొ కాని మఱి! భర్గా! పార్వతీవల్లభా! 57

శా॥ వేయేమాఱు పురాణముల్ సవివరన్ వేదాంతముల్ గన్నవా
మ్నాయంబుల్ పఠికించినన్ స్మృతులు వేమాఱుల్ విమర్శించిన
న్నీయందాశ్రిత దోఁచుమస్సు యవివో! నిక్కంబు భావింపఁగా
గాయత్రీపతివై తసర్చుటపు భర్గా! పార్వతీవల్లభా! 58

శా॥ అఘుంటా పథ పద్ధతిన్ శిరశివే త్యాలాప సంశీలురై
రేఫుస్రంబులు ద్రోచు పుణ్యితము లుర్విన్ బ్రహ్మహత్యాద్యనే
కాఘౌఘంబులు వాసి రావకపప ప్రాప్తిన్ విడఁబింతురౌ
ద్రాఘిష్ఠ ప్రభుతాసుపోల్లసన! భర్గా! పార్వతీవల్లభా! 59

మ॥ పృథివిన్ మర్త్యఁ డొకప్డు నీశిరముపై బిల్వీదళం బొక్కఁట
త్యధికాహ్లాదముతోడ నిడ్డ యది యాహా! ఘోటకాందోళికా
రథనాగాంబర పుత్రపౌత్ర వనితారత్నాదులై యెప్పుఁబో
ప్రధితాదభ్రసితాభ్ర శుభ్రయశ! భర్గా! పార్వతీవల్లభా! 60

మ॥ మిముసేవించుట చేతఁగాదె చిరలక్ష్మీ సంగతుల్ శౌరికిన్
నముచిద్వేషికి శాశ్వతస్థిత నాకాధిపత్యంబు, వా
గ్రమణీ భర్త కశేష సృష్టి రచనా ప్రావీణ్యముల్ గల్గె? నీ
క్రమ మజ్ఞుల్గనలేరుగాని భువి భర్గా! పార్వతీవల్లభా! 61

శా॥ వాణీశాంబుజలోచన ప్రముఖ గీర్వాణార్చితాంఘ్రిద్వయున్
క్షోణీభాగ శతాంగునిన్ గజహరున్ శ్రుత్యంత వేద్యున్ నినున్
బాశాది ప్రమథోత్తముల్ గొలిచి మేల్పట్టూనిరౌ సంతత
ప్రాణివ్యూహ మనోంబురుద్భవన! భర్గా! పార్వతీవల్లభా! 62

శా॥ దారిద్ర్యంబు దొలంగు, మృత్యువెడలున్ దవ్వౌ నఘవ్రాతము
ఘోరవ్యాధులు గండదోషము లడంగున్ జారచోర వ్యథల్
దూరంబౌ, నహితానల గ్రహగణార్తుల్ వీడు నిక్కంబు నీ
కారుణ్యంబొకయింత గల్గుఁగెడ భర్గా! పార్వతీవల్లభా! 63

మ॥ సుత, పద్మాకర, దేవతాగృహ, వనక్షోణీ సుకోద్యాహ, స
త్కృతి, నిక్షేపములంచు నెంచ నలువౌ నీ సప్తసంతానముల్
హితవారంగ నొనర్చు పుణ్యమెనయున్ హేలాగతిన్మర్త్యుఁడౌ
కృతజిన్ మిమ్ముఁదలంచెనేని మది భర్గా! పార్వతీవల్లభా! 64

మ॥ అమరం ద్వత్పద పంకజాత యుగళధ్యాన క్రియాశాంత సం
భ్రమలీలన్ విలసిల్లు డెంద మొరులం బ్రార్థింపగా నేర్చు నే
సుమనో నిర్ఝరిణీ సువర్ణకమల స్తోమూసవాలంపట
భ్రమరం బేగునె తుమ్మ కొమ్మలపు భర్గా! పార్వతీవల్లభా! 65

మ॥ ద్విపగంధర్వ విభూషణాంబర వధూవీటీ భటాందోళికా
తపనీదేయామలచేత మత్తిలి బుధేంద్ర శ్రేణిబీడింతురౌ
పతన ప్రోద్భవ ఘోరకింకరగదా దండోగ్ర దుఃఖంబులో
కక్కపుడుం దుష్పృభు లేల యెంచరొకో? భర్గా! పార్వతీవల్లభా! 66

మ॥ శివుజూడం డగదండ్రు గొండ అభమల్ చిత్రంబు తారెన్నడు
స్రవి చంద్రాగ్ని గృహిక్షమాపపనీరవ్యోమముల్ నీస్వరూ
పవిశేషంబు లటంచు దెల్ప వినరో భావింప నమ్మూర్ఖపుం
గవు లెల్లం దధీనతన్ మనరొ! భర్గా! పార్వతీవల్లభా! 67

శా॥ నానా ద్వీప ధరాధురావహన మాన్యస్ఫారబాహాబలా
నూనఖ్యాతి సమేతులైన శశిబిందు ష్మాతలేశాదిక
ష్మా నాథు ల్చనిపోవుట ల్దెలియరో సత్యంబులా దేహముల్
కానంజాలుక గాక దుర్మృపులు భర్గా! పార్వతీవల్లభా! 68

మ॥ చవిలెల్ కాసులు వీసములగొని యధేశ్చాలీలం బ్రజల్ దు
ష్కవుల న్మెచ్చుచు భవ్యకావ్యఘటనా శాలుల్ ప్రసంగించుచో
సవిపేక క్షితి నాయకాధమవరుల్ హాస్యోక్తులం బొల్తురౌ
కవితాసార మెఱుంగకుండుటను భర్గా! పార్వతీవల్లభా! 69

మ॥ చెలులన్ బంధుల విప్రులన్ ప్రజల దాసీ భృత్య మిత్రాదులం
గలవిత్తంబులు పత్తులుం గొనికడున్ గారింతు రధ్యక్షతం
బలపంజాల పడేమొ మీదటికథల్ దవ్వాంధకారాంధులై
కలనైనన్ మహిభృద్దుతాత్మకులు భర్గా! పార్వతీవల్లభా. 70

శా॥ మన్నెల్లం బనసొమ్మటంచు వసుధా మర్త్యోత్తమ క్షేత్రముల్
కన్నారంగని యోర్వలేక దిగ్రమింగంజూతు రల్పప్రభుల్
వెన్నప్పంబులో బూచెలో పడలా భావింపంగ బొబ్బట్లొకో
యన్నా! మెచ్చగ వారి పాలి కవి? భర్గా! పార్వతీవల్లభా! 71

మ॥ ప్రజలంగాజియబెట్టి యలసర్థం బెప్పుడు న్నించుచున్
ద్విజవిద్వత్కవివందిగాయకుల కే దే నొక్క టీలేక యు
క్కజమొప్పం బలుమూలలం దిరుగు భూకాంతాళికిం గీర్తిధ
ర్మజయౌద్ధత్యము లేక్రియంగలుగు? భర్గా! పార్వతీవల్లభా! 72

శా॥ తేజంబొప్పఁ బురాకృతంబున జగద్ధ్వాయ త్వ దంఘ్రిద్వయీ
పూజా పుణ్యఫలంబునం చమరిటుల్ భూపత్వముం గంటకున్
వ్యాజంబూని కడుంజెడంగవలెనా యూలింపరా యీ నృపుల్
రాజాంతేనరకం ప్రజేత్తనుట? భర్గా! పార్వతీపల్లభా! 73

శా. ఆజిన్ వైరివరూధునీ మఖసదీక్షా రూఢిగ్రాలన్ వలెన్
భోజుంబోలి సమస్తయాచక తతిం బోషించుచుండన్ వలెన్
తేజంబెప్పుడుసర్వికోఁ బ్రజకుఁజెందింపన్వలెన్ గానిచో
రాజావాడు? తరాజుగాక! భువి భర్గా! పార్వతీవల్లభా! 74

మ. కవి విద్వ ద్ధరణీ సుధాశన వరుల్ కార్యార్థులై యొద్దకా
సివడిం జేతులు దోయిలించుకొని యాశీర్వాదములేన్న య నె
క్కువ దర్పంబున నట్టిటుం బొరలకే క్కొర్మ్రింగి నట్లుండ్రుగా
రపణిం దుర్న్నపు లేమి యీగల రొ భర్గా! పార్వతీవల్లభా! 75

శా. గాజుం బూస యసర్థ రత్న మగునా? కాకంబు రాయంచ యౌ
నా? జోరీగ మధువ్రతేంద్రమగునా? నట్టిమ్మ పంచాస్య మౌ
నా? జిల్లేడు సురాపసేజ మగునా? నానా విగంతంబులన్
రాజౌనా ఘనలోభి దుర్జనుడు? భర్గా! పార్వతీవల్లభా! 76

శా. కోపంబెక్కుచ; తాల్మియిల్ల, పరుషోక్తుల్ పెల్లు, సత్కాంబు తీర్
కాపట్యంబు ఘనంబు, లోభము న హంకారంబు దట్టంబు హ్రీ
చ్చాపల్యం బధికంబు, ద్రోహము విస్తారంబు ఛీ! యిట్టి పు
ర్వాపార ప్రభులేరిఁ బ్రోతు రిర భర్గా! పార్వతీపల్లభా! 77

శా. హృద్వీధిం గనరుం చిరస్కృతియు బట్టేపార నొక్కప్పుడున్
సద్వాక్యంబును దర్శనం బిడని రాజశ్రేణి కాశింతురౌ
''విద్వ ద్దండ మ గౌరవం'' బను స్మృతుల్ వీక్షింపరా దుర్మ్ల పా
గ్ర ద్వారంబుల వ్రేలు పండితులు ? భర్గా ! పార్వతీవల్లభా ! 78

మ. అప వర్గంబొన గూడుచో చిర సుభాహ్లాదంబు చేకూరునో
జప హోమా ధ్యయ నార్చనాదిక మహా షట్కర్మముల్దించి దు
ష్కపటోపాయ విజృంభమాణధరణీ కాంతాధమాగాల ని
ష్కపట భ్రాంతి జరింత్రు రార్య్య లిల భర్గా! పార్వతీవల్లభా. 79

మ. అకటా! జిత్తెడు పొట్టకై కృపణ మర్త్యాధీ శగేహాంగణా
పకర క్షోణి రజశ్చటావిరతసం వ్యాప్తాంగులై క్రుంగి నె
మ్మొకముల్ వెల్వెలఁ బాఱవ్రేలుదు రదేమో యెందు లంబోవ నే
రక ధీమజ్జను లెంత బేలలొకొ ! భర్గా ! పార్వతీవల్లభా ! 80

మ. అతి లోభిన్ రవి సూనుఁడంచుఁ గపటస్వాంతున్ హరిశ్చంద్ర భూ
పతి యంచున్ మిగులం గుహూపిని నవద్రుహ్యున్ఁ డంచు న్మహా
పతితున్ ధర్మజు డంచు సాధ్వస మతిం బార్థుం డటంచున్బుధుల్
ప్రతివేళన్ వినుతింతు రక్కటను భర్గా! పార్వతీ వల్లభా ! 81

మ. జన సంస్తుత్య మహా ప్రబంధ ఘటనా సామర్థ్యముల్ గల్గు స
జ్జను లత్యల్పుల దీనతం బొగడుదుర్ జాత్యంధతంజెంది కా
కను వొప్పం దమరెన్నఁడున్ సుకవితా యద్యస్తి రాజ్యేనకి''
మ్మను వాక్యంబు వినంగ లేదొ మును? భర్గా ! పార్వతీవల్లభా! 82

మ. సుగుణోద్దామ మహా కవీంద్ర ఘటితాక్షుద్ర ప్రబంధావళుల్
జగదుద్దండ పరాక్రమ క్రమ విరాజద్భూమి భృన్మౌళికిన్
దగుఁగా కల్పుల కొప్పునే! కకిని ముక్తా కాయమానంబు సొం
పగు గా కొప్పునె యూరఁ బందులకు భర్గా ! పార్వతీవల్లభా! 83

మ. పటులోభాత్ముని కెవ్వరైన గడకం బద్యాదు లర్పించినం
గుటిలుండై యవి యెల్ల నిల్పుకొనఁగా గోరండు నిక్కం బహా!
దిట మొప్పారగ నిల్పుకో గలదె ధాత్రిన్ గొంత సేపైన మ
ర్కట పోతం బురురత్న హారములు? భర్గా! పార్వతీపల్లభా! 84

మ. భువిలో మేదర సెట్టి చిప్ప తడకల్ పొంకంబుగా నల్ల పె
ద్దవశిన్ సంతల నెల్లఁ ద్రిప్పుక్రియ చైన్యం బెచ్చఁగా దుష్కవుల్
తివుటొప్పం జెడు కబ్బపుం చడక లోలిం ద్రిప్పగా నద్దిరా!
కవితల్ కాసుకు గంపెఁ డయ్యెగద భర్గా! పార్వతీవల్లభా! 85

మ. అవివేక క్షితినాయకాధమ సభా భ్యాస ప్రదేశంబులన్
బవళు ల్రేలును జుట్టఁ బెట్టుకొని దుష్పాండిత్యము ల్చా పుచుం
గవి ముఖ్యం బొడగాంచి జాఱుదురు వేగం; బుండ విల్గన్నకా
కవు లట్లే నిలఁబోక కా కవులు భర్గా! పార్వతీవల్లభా! 86

మ. భువిలో నిక్కలిదోష హేతుకమునం బొల్పారి గోసంగులున్
బవినాలు న్బలు మోట కాపు దొరలుం బాషండులున్ దాసరుల్
సివ సత్తుల్ నెఱబోయ పెద్దలును దాసేయ ప్రభుల్ దుష్టకా
కవులు న్మీఱి రఁకేమి చెప్పనగు భర్గా! పార్వతీవల్లభా. 87

మ. కలుముల్నిక్క మటంచు నమ్మి తులవ ల్గర్వాంధులై యెన్నఁడున్
బలి భిక్షంబులు పెట్టకుండ్రు పిదపం బ్రాణంబులందాసి యా
ఖలులేమౌదురొ, వాండ్రు గూరిచిన రొక్కంబెల్ల నే మౌనొకో
కలుషోద్ధాతతమస్సహస్రకర! భర్గా! పార్వతీపల్లభా! 88

మ. తులువ ల్పెట్టి భుజింపలేక ధనమెంతో నెమ్మదింగూర్చి మూ
లల దట్టంబుగ బాతుకొన్న నృపతుల్వాలెంబు నిర్మోహులై
పలు చండంబులఁ గట్టకొట్టి మిగుల న్బాధించి రోఁచుచు చుం
గల సొమ్మెల్ల హరించుచుండ్రు గద! భర్గా! పార్వతీపల్లభా: 89

మ. చెనటుల్గూర్చు ధనంబు ముచ్చులకు దాసీవార యోషాహృతా . .
శన దుష్ట క్షితిపాలక ప్రతలికిన్ సంరూఢిఁ జేకూరు గా
కనపద్య ప్రతిభావిభాసిత బుధేంద్రానీకముం జేరునే
కన దుద్దామ పరాక్రమ ప్రథిత! భర్గా పార్వతీపల్లభా! 90

మ. ధరణిన్ సద్గురు చెంత నెందఱు ఖలుల్ దార్కొన్న నచ్చోటికే
కరమర్థిన్ బుధులేగు చుండుచురు నిక్కందారయన్ గంటకా
పరణోజ్జృంభితకేతకీవని కళుల్ వాలెంబుగాఁ జేరవే
కరుణాదభ్రప యోనిలయ! భర్గా! పార్వతీపల్లభా! 91

శా. లోకానీకమునందు దుర్గుణులు కల్మల్గల్గి యున్నప్డు ప
ల్గాకుల్ దార్కొని మెల్ల మెల్లనె పరాలాపంబులం గేరుచుం
గైకొం డెల్లఁ పదార్థముల్ని జ మహోకార్కాఁ తలంగ్రోల్చు చు
న్గాకుల్వేములఁ జేరుచందమున భర్గా! పార్వతీవల్లభా ! 92

మ. చదువు ల్వేద పురాందముల్గ యితలున్నబ్బండు విద్దెల్ గతల్
మొదలెన్నేనిగ విద్దుమాంసు లదేమో తెల్ప 'గావింటిగా
నదిగో చౌలకు మూలదాసరి శటాలై గారి జ్ఞానమ్మలెన్
గదియంజాల వటంద్రు ముష్కరులు భర్గా! పార్వతీపల్లభా ! 93

శా. పో! పో! బాపడ దోసె డూద లిడినం బోలేక పేరాసలన్
వాపోఁ జాగితి వేమి? నే సదువు తిర్నామంబులో! సుద్దులో
భూపాళంబులొ లంకస త్తెలో బలా బొల్లావు పోట్లాటలో
కా! పాటింప నటంద్రు బాలికులు భర్గా! పార్వతీవల్లభా! 94

మ. అదిగో బాఁపన యల్లు భొట్లయకు ముంబప్పయ్య తీర్థంబులో
నచనం ''గిద్దెడు కొట్టి నూకలిడితిన్ అబ్బబ్బ లిన్నామముల్
సముపం జాగిన మాలదాసరయలన్ సంతోసనాల్ సేసిరిం
గద'' యటంచుం బలు మోటు లాడుదురు భర్గా! పార్వతీవల్లభా! 95

శా. రాలన్ దైలము తీయవచ్చు భుజగ వ్రాతమ్ముల న్వేడ్కగాఁ
తాలన్ బూనగ వచ్చు నంబునిధి హాళిం దాటగా వచ్చు దా
కేలన్ బెబ్బులిఁ బట్టవచ్చు నవినాగ్ని న్నిల్పఁగావచ్చు మూ
ర్ఖాళిం దెల్పఁ దరంబె యేరికిని? భర్గా! పార్వతీవల్లభా! 96

శా. ఆఁకొన్నప్పుడు పంటకంబయిన నయ్యంబైన జావైనఁ గూ
రాకైనన్ ఫలమైన నీరమునునన్ హాళిం గని ప్రేమ్మమున్
జేకోనాఁ బరదేశులం గృహులకు న్సిద్ధంబు గావింప భీ
కాకున్న న్నటి యేఁటి కొంప లవి? భర్గా! పార్వతీవల్లభా! 97

మ. మతతల్పాల్కు న్మపాలుతోఁ బలుకుచు న్మాతాడు పెండ్లాముతో
జెడు జాడం బ్రవరించు నాత్మజునితోఁ జెట్పాటు గోర్లెంచతో
బొడిపం జూథగ వచ్చు నాత్మవపుతోఁ బోరాడు చుట్టంబుతోఁ
గడ తేరం దరమా గృహస్థునకు భర్గా! పార్వతీవల్లభా! 98

శా. కాకి న్నాశ్వత జీవిగా నునిచి చల్కన్ వేగ వోత్ర్చ సు
శ్లోకుం గొంచెపు టెంట్లతోఁ గెడపి యుష్ణుం బెన్న నాహ్వంచి యు
స్తోకత్యాగి దరిద్రుఁ జేసి రతినాథున్ శ్రీయుతుం జేయు నా
హా! కొంకేమిక నల్వ చెయ్వులకు? భర్గా! పార్వతీవల్లభా! 99

మ. ధరలో నెన్నఁగ శాలివాహన శకాబ్దంబు ల్దగన్యా ముని
కరబాణాంగశశాంక సంఖ్యఁ జెలువై రప్పట్టు (సౌమ్యా) హ్వాయ
న్ఫురద బ్దంబున నిష్మ హోరతక మే పూర్ణంబు గావించి శ్రీ
కరలీల న్బుధు లెన్న నే కిడితి భర్గా! పార్వతీవల్లభా! 100

మ. ధన ధాన్యాంబర పుత్ర పౌత్ర మణిగోవాసీశటాంబోళికా
వనితా బంధుర సింధు రాశ్వ (మహైశ్వర్యంబు) దీర్ఘాయువు
ష్షన భాగ్యంబును గల్గి వర్ధిలుదు రెల్లప్పుడుఁ జెట్పాటు లే
క నరు [illegible] బఠించువారెవరు భర్గా! పార్వతీవల్లభా! 101

కూచిమంచి జగ్గకవి - భక్తమందారశతకము

కూచిమంచి తిమ్మకవి సోదరులలో ప్రముఖ కవిపండితుడుగా ప్రశస్తి వహించినవాడు జగ్గకవి. అధిక్షేప ప్రబంధములకు శ్రీకారము చుట్టిన చంద్రరేఖా విలాప కర్తగ మాత్రమే తెలుగు సాహిత్య చరిత్ర కితని గుర్తించినది. ఈతడు రాజాస్థానములలో వారివారి ప్రతిభచే నిరాదరణకు గురియై కవితా శక్తిచే విద్వాంసుల మన్ననల నొంది విద్వత్కవిగా రాణించినాడు. అగ్రజుడగు కూచి మంచి తిమ్మకవిచే సుప్రశంసితుడు. తిమ్మభూపాలుని వలననే నొందిన బెబ్బులి అను బిరుదము అతనికిని ఆతని కవితకును సార్థకమైనది - ఇటువంటి బిరుదము నొందిన గౌరవ మితనికే లభించినది. జగ్గకవి క్రీ.శ. 1700–65 మధ్యలో జీవించియుండెనని శతకవాఙ్మయ చరిత్రకారుల అభిప్రాయము. జానకీ పరిణయము-ద్విపద రాధాకృష్ణ చరితము - సుభద్రా వివాహము - శతకములు - చాటుప్రబంధములు కొన్ని రచించినట్లుగా ఈతడు చంద్రరేఖావిలాప కావ్య మున పేర్కొనెను. ఏయే శతకములు రచించెనో స్పష్టముగ పేర్కొనకున్న భక్తమందార శతక మొకటి మాత్రమే లభించుచున్నది. బహుళ ప్రశస్తి నొందిన శతక మిది :- భక్తి, నీతి, అధిక్షేప ప్రధానమైన శతకము - భక్తి శతకములలో సామాన్య నీతిబోధన మొనర్చుట పరిపాటి - ఈ సంప్రదాయమునందు కొంచెము అధిక్షేప ధోరణిలో భక్తి నీతి భావములను వ్యక్తీకరించి సమకాలిక వ్యవస్థను, మానవ నైజమును విమర్శించెను.

భక్తి శతక ధోరణిలో కవుల సాగిన సంప్రదాయమునందు నామ గుణస్తుతి నిష్ఠాసోపాసనాత్మక భావములు ప్రాధాన్యతలో వ్యక్తమైనవి. ప్రారబ్ధకర్మము- కపటభక్తి, కలియుగ ధర్మములు-పుణ్యపాపములు- సత్ప్రవర్తనాంశములు నాన ధర్మములు-సజ్జన దుర్జన లక్షణములు మొదలగువానిని గూర్చి వివరించిన సంద

ద్యములు కొన్ని విపరీతార్థకములుగను, పరిహాసార్థకములుగను, అధిక్షేపవ్యంగ్య చమత్కారముతోను నున్నవి. నిష్కల భక్తిలేని దానధర్మ వ్రతములు తీర్థ యాత్రాది విధానములు నిరర్థకములని నిరూపించిన సందర్భములందు అధిక్షేప ఛాయలు ప్రస్ఫుటముగ నున్నవి- ఈ సందర్భములందు సంస్కృతము నందలి ప్రసిద్ధ భక్తి స్తోత్ర శతకానుకరణములు, ధర్మశాస్త్ర నీతిశాస్త్ర శ్లోకానుకరణములు పెక్కు కనిపించును. మానవ జన్మము సర్వోత్కృష్టమైనదనియు నట్టి జన్మము కలిగినందులకు భగవంతుని చిత్తశుద్ధితో భజించి జన్మమును సార్థకమొనర్చు కొని పునర్జన్మ రాహిత్యము నపేక్షింపవలయునని ఉద్బోధించిన సందర్భము లన్నియు భక్తిశతక సామాన్య లక్షణముతో, పూర్ణములైనవి. మానవునిలోని భగవదంశను గుర్తించి మానవుని గూర్చి మానవత్వమును గూర్చి కవి వెలు వరించిన అభిప్రాయము మానవతా వాద సిద్ధాంతములను చేరువగా నున్నవి. పరమాత్ముని భక్తిచే భజించువాడు, నిజసేవా నిరతుడు, భగవంతుడయ్యు గర్వవిహీనుడై భక్త తత్పరుడైన వాడు "జనతా మోదక" వర్తనల మెలగిన వాడు, జాతిమతాతీతుడు...ఇట్టి లక్షణములు కల మానవుడు జగ్గకవి దృష్టిలో దేవుడే. ఇట్టి సందర్భమునందే మానవునకు గల ఉత్కృష్టమైన స్థితిని జగ్గకవి స్పష్టముగా చాటినాడు. స్త్రీల-వరుల-మూర్ఖ ప్రభువుల - వితరణ గుణము వర్ణ సాంకర్యమును గూర్చియే జగ్గకవి సునిశిత ధోరణి ననుసరించి అధిక్షేప ప్రధానముగ రచన సాగించినాడు. వనితలను గూర్చి వచించిన రీతి ప్రాచీన నీతి శతక కర్తల ధోరణిలో నున్నది. కొన్ని సందర్భములందు వచించిన నీతులు పరస్పర విరుద్ధములైనవి. అంగనన్నమ్మరాదని భాస్కర శతక కర్త వచించి నట్టుగా జగ్గకవి తలపై చేయిడి నాన చేసిన పుణ్యంబులు నమ్మరాదని ఉపదేశించెను. సుగతీవన మోహనమునపై నమోహమునపై సుఖ ప్రవేశముపై రాజిల్లు ఋషిచిత్తవృత్తిని, ఆ ఋషుల్లోనే పతితాని వానికిం బాంధాళిందునారిని విమర్శించిన ధోరణి మనమోయి విషయాల [illegible] ధర్మములను విపరీతమపట్టి పాపము-దానము తొత్తువాడును-నున్నవి వాటితోపాటు కుకవులను కూడ చేర్చుట గమనింపదగినది. ప్రభువుల మన్నతిని సుకవుల పట్ల

వారికి గల నిరాదరణ దృష్టిని, లోభగుణమును నిరసించి దయాదాక్షిణ్య విహీనులను అరసికులను అగు ప్రభువుల సత్కారమును చేరదీయక కవులను ధనము ధారపోయు చిత్తవృత్తిని ఖండించెను. ప్రౌఢ సత్కావ్యము లర్పించిన కవులను కాదని నియమించుచు, రేపు మాపు అని సుకవులను పలుమారు త్రిప్పించుట-సాధుజనసన్మానేచ్ఛ లోపించుట-ప్రజలను బాధించి బలవంతముగ ధనము నార్జించుట-యున్నగునవి తామసము మూర్తీభవించిన దుర్నరేంద్రుల దుష్ట గుణములని జగ్గకవి యెంచినాడెను. ఇట్టి ప్రభువులను పొట్టకూటికై స్తుతించు టను మన సొప్పదనియు నందుచేతనే పై వారికింతయుగ కృతిని రచించుటకు పూను కొనినట్లుగ స్పష్ట మొనర్చెను.

దుర్నీతిపరులైన ప్రభువుల దుర్గతిని గూర్చి వివరించి కొన్ని కొన్ని సందర్భములలో జగ్గకవి కావ్య దృష్టితో వారి చర్యలను ఖండించెను. భూసురుల నవమానించినవారు నశింతురనియు, కవీంద్రుల నాదరించనివారు వైభవమును గోల్పోవుదురని, శపించి జగ్గకవి వారి పట్లగల అనాదరణ, ఆగ్రహ దృష్టిని వ్యక్తీకరించెను. పద్యంబేల పిసినిడికి ముసురంబేటికి గ్రుడ్డివానికి అను పద్యము లందు లోభిజనులను అన్యాపదేశ పూర్వకముగ నిందించిన విధము గమనింపదగి నది. చంద్రరేఖావిలాప కృతికి సంబంధించిన అవమాన రేఖయు జగ్గకవి మనో రంగమున చిత్రవిచిత్ర గతులతో సాగినట్లున్నవి. ఆవేశపూరితమైన దూషణ విధానము కవి చౌడప్ప అడుగును సూరకవి శతకములందును కనిపించుచున్నవి.

జగ్గకవి కవితా పాండిత్య ప్రాగల్భ్య సంపన్నుడయ్యు దుర్భరదారిద్ర్యము ననుభవించినట్లు శతకాంత పద్యములవలన ననుమానింప నగును. నాటి పరిస్థితులే కవికి నిర్వేదస్థితియు కలిగించియుండును.

భక్తమందార శతకము కొన్ని సాంఘికాంశముల వివరణకు ఆధార గ్రంథముగ నున్నది - పుష్టికరములైన మందులు సిద్ధము చేసి సేవించుట-సామాన్యులు, శాస్త్రౌషధవిజ్ఞానకామ్యులు వైద్య వృత్తి నవలంబించుట - వివిధ

హృత్తులవారు ధరింపు ఆభరణముల ప్రసక్తి - వివిధ వృత్తులవారి ప్రసక్తి మొద లగు అంశములు సాంఘిక విశేషములు గ్రహించుటకు తోడ్పడుచున్నవి.

జగ్గకవి ప్రౌఢకావ్య నిర్మాణ దక్షుడు - శతక రచనము కూడ అట్లే సాగినది - భావములను - అవి సామాన్యములైనను, గంభీరోదాత్తములైనను, భక్తి నీతి జ్ఞాన వైరాగ్య భావములైనను, ప్రౌఢోక్తులతో హృద్యీకరించుట ఈ శతకము నందలి విశేషము. ఈతని శైలిపై అగ్రజుచరు తిమ్మకవి ముద్ర ప్రస్ఫుటముగా నున్నది. అధిక్షేప ధోరణిలో రచన సాగినపుడు ఈ విధానమే అవలంబింప బడినది. దారుణాఖండల శస్త్రతుల్యములైన అధిక్షేపోక్తు లీతని లేఖినికి సాటిలేని శక్తిని చేకూర్చినవి. జనవ్యవహారమునందలి సామాన్య లోకోక్తులు జటిల సంస్కృత సమాస రూపములో ప్రౌఢరూపాన్ని సంతరించుకొనిన సందర్భములీ శతకమునం దధికముగా కలవు. సామాన్యోక్తులు ప్రౌఢోక్తులతో వియ్యమందిన పద్యములలో ముకురంబేటికి గ్రహ్యవాసికి - మకరోగ్రక్రకచాగ్ర జాగ్రదురు సమ్మక్షాతదంష్ట్రా - అనువానిని ప్రత్యేకముగ పేర్కొనవచ్చును.

జగ్గకవి అధిక్షేప ప్రబంధకర్తగా ప్రసిద్ధుడు - సంస్కృతాంధ్ర సాహిత్య ములతో సుపరిచితుడు. ప్రసిద్ధ భక్తి నీతి శ్లోక, పద్యభావములను పూర్వాంధ్ర కవుల శైలిని అనుకరించిన పద్యములీ అంశమును నిరూపించుచున్నవి. సుధా పిత త్రిశతి మహాభారత భాగవతములు - సర్వేశ్వర, సుమతి, భాస్కర శత కముల ప్రభావ మీ శతకమున గలదు - ఇనుడద్దంబగు నగ్ని నీరగు, ముద మొప్పార, సుడతీసిన పయోధరద్వయముపై పెంపొందు నెమ్మోమువై మున్నగు పద్యము లిట్టివి.

భక్త మందార శతకము

శా. శ్రీ సాకేతపురీ వరంబున సునాసీరోపల స్థాపిత
ప్రాసాదాంతర చంద్రకాంతమణియుక్పర్యంక భాగంబునన్
శ్రీ సీతాసతిఁగూడ వేడ్కలలరం గ్రీడించు నిన్నెప్పుడున్
మా సన్మానస పీఠిఁ గొల్చెదము రామా! భక్త మందారమా! 1

శా. ఆస్తోకామల కీర్తిధామ! లసదుద్యత్స్ఫారద ధ్యామ! భూ
విస్తార ప్రభుతా లలామ! త్రిజగత్ప్రఖ్యాత సన్నామ! ధీ
రస్తుత్యోరు గుణాభిరామ! భుజసారస్ఫార హైంస్త్యాదు
ర్మ స్తస్తోమ విరామ! భీమహిత! రామా! భక్త మందారమా! 2

మ. కదన ప్రాంగణ కార్తికేయ! వినత ధ్వాంగేయహారీశయ! భా
స్వదుదంచద్ఘనశీలదాయ! త్రిజగత్ప్రాంచద్యశోహాయ! స
మ్మదితాశేష మరున్నికాయ! జిమిషన్ముఖ్యాలి గేయా! గరు
త్మద మేయాశ్వ! సుధీ విధేయగుణ! రామా! భక్తమందారమా! 3

మ. అకలంకాయత కీర్తిజాల! మహనీయాభీల శౌర్యస్ఫుర
న్నృక రాక్షసుర రావణప్రముఖ నానాదానవోత్తాల తూ
ల కరాళస్ఫుట వహ్నికీల! జయశీలా! సద్దయాపాల! హే
మకసచ్చేల! బుధానుపాల! రఘురామా! భక్త మందారమా! 4

మ. దురిత ధ్వాంత పతంగ! సంగర మహా దుర్వార గర్వాహితో
త్కర సేనాకదళీ మతంగ! లస దేహాంతాత్మ పంకేజ సం
చర దుష్కాస్పదభృంగ! పుంగవ ఘన శ్యామాంగ! సద్గంగ! క
మ్ర రమాలింగన సంగతాంగ! రఘురామా! భక్త మందారమా! 5

శా. దండం బీయదె నీపుఁ గైకొనుము చోర్దండాగ్రజాగ్రస్మహో
దండోత్తాల విశాల దివ్యతర కోదండాగ్ర నిర్ముక్త స
త్కాండ వ్రాత విఖండి తాహిత శిరఃకాండా! కనత్కుండలా!
హుండవ్యాది తపోధన ప్రణుత! రామా! భక్త మందారమా! 6

శా. వింతల్‌గాఁగదు మీకు సత్కృతులు గావింతున్ దుషారాద్రి జా
కాంతా క్రాంత జటాంతరాళ విలుతప్తంగా తరంగచ్ఛటో
త్కాంతితాత్కాంత రుళం రుళన్నినద రంగద్ధాటి మీఱంగ సా
మంతా! సంతత శాంతిమంత! జయరామా! భక్త మందారమా! 7

మ. రకపుంగావ్యకళాకలాప రచనా ప్రౌఢల్భ సంసిద్ధికై
ప్రకట ప్రేమ భజింతు నీశ మకుట ప్రస్ఫీత గంగా జలా
ధిక మాధుర్య కవిత్వ ధూర్వహస ధీ దివ్య ప్రభావాఢ్యఁ ది
మ్మ కవిశ్రేష్ఠ పదగ్రజున్ మదిని రామా! భక్త మందారమా! 8

మ. సకలాభీష్ట ఫల ప్రదాపసుఁడవై చంచద్దయాశాలివై
ప్రకట స్నేహ రసార్ద్ర మానసుఁడవై భంగీకృతానేక పా
తక ఘోరామయశాత్రవోత్కరుడవై ధాత్రీసుతం గూడి మా
పక చిత్తాబ్జమునన్ వసించు మొగి, రామా! భక్త మందారమా! 9

మ. మణి పుంఖాంకిత కంకపత్రచయ సమ్యగ్దిప్త తూణ ద్వయం
బణుమధ్యంబునఁ దళుక్కుగుల్క ఖల వైత్యానీకహృద్భేదక్ర
ద్ధణ నీయోగ్ర కఠోరకార్ముకము చేతంబూని నా వెంటిల
క్ష్మణుడు స్నేహమునం టి ప్రేమ్మరుము రామా! భక్త మందారమా! 10

మ. పలుమాఱున్ భవదీయ కావ్య రచనా ప్రౌఢల్భ మొప్పార ని
న్నొలుతున్ మామక మానసాబ్జమున బొంపుల్ గావు నీ వెచ్చటం
గలలోనం బొడకట్ట విట్టి పగ వాగా! మేల్! బళా! శ్యామకో
మల విభ్రాజితమందరా పయవ! రామా! భక్త మందారమా! 11

మ. రఘు వంశాంబుధి పూర్ణచంద్ర! విలసద్రాజన్య దేవేంద్ర! నా
యఘ సంఘంబులఁ బాఱఁద్రోలి భవదీయామేయ కారుణ్యదృ
ష్టి ఘన ప్రక్రియఁ జూచి యేలుకొనుమా! సేవింతు సత్యంతమున్
మఘవ ప్రస్తుత సద్గుణాభరణ! రామా! భక్తమందారమా! 12

మ. గణుతింతున్ భవదీయ సద్గుణకథల్ కౌతూహలం బొప్పఁగాఁ
బ్రణుతింతున్ సచరాచరాది మహా బ్రహ్మాండ భాండచ్ఛటా
గణితప్రాణిజనాంతరాత్మ వని వేడ్కన్ సంతతంబున్ రఘూ
మణివంశాంబుధి శీతభాను! రఘురామా! భక్తమందారమా! 13

మ. సారాసారవిచార! ధీరజనతా సంరక్షణోదార! స
త్కారుణ్యాకరమూర్తి వంచు నెద సత్యంతంబు మీ దివ్యశృం
గారాగార పదారవిందములు వేడ్కన్ గొల్తు నన్ బ్రోవుమీ
మారీచ ప్రముఖప్రహారకర! రామా! భక్తమందారమా! 14

మ. మిహికాంశూపమ మందహాసముతో మేలీను కందోటుతో
సహిజిద్రత్న విలి విగ్రహముతో సంచత్కిరీటంబుతో
విహగాధీశ్వరు నెక్కి నా యెదుటికిన్ విచ్చేయవే యోపితా
మహ సుత్రామ సుఖామర ప్రణుత! రామా! భక్తమందారమా! 15

శా. కంజాతప్రభవాంత భాండచయ సంగస్థేతనాచేతనా
ళిం జెన్నారఁగఁ బ్రోదిసేతు వని యోశీన్ ధీజనుల్ చెప్ప హృ
త్కంజాతంబున మిమ్ముఁగొల్తు నను వేడ్కన్ వేగ రక్షింపుమీ
మంజుశ్రీకరుణా కటాక్షమున రామా! భక్తమందారమా! 16

మ. తనరం బంగరు డాలుబ్బు గొడుగం దండొప్ప శత్రుఘ్నుఁ డ
ర్మిలి బట్టన్ భరతుండు చామరము గూర్మిన్ వీవఁగా లక్ష్మణుం
డలరం దాపుల విల్లుదాల్పఁ గపి సేనాధీశ్వరుల్ గొల్వ ని
క్కృతి శీలిం గొలువుండు నిన్ దలఁతు రామా! భక్తమందారమా! 17

శా. నిక్కంబారయఁ దావకాంఘ్రి విలసన్నీరేరుహ ద్వంద్వమే
దిక్కెల్లప్పుడు మా కటంచు మదినెంతే వేడ్క భావించెదన్
జిక్కుల్ పన్నక సమ్మతించి నరగం జేపట్టి రక్షింపు స
మ్యక్కారుణ్యకటాక్ష వీక్ష నను రామా! భక్తమందారమా! 18

మ. అతసీపుష్పసమాన కోమల వినీలాంగున్ సముద్యన్మహో
న్నతకోదండ నిషంగసంగు బలిప ప్రత్యంచరాట్ప్ర ప
ర్వత జీమూత తురంగుఁ గింకరజనవ్రాతావనాత్యంత ర
మ్యతరాపాంగుని నిన్ భజింతు మది రామా! భక్తమందారమా! 19

శా. ఆర్తత్రాణ పరాయణుండ వని నిన్నత్యంతమున్ సజ్జను
ల్కీర్తింపన్ విని తావకీన పదనాళీకద్వయం బాత్మ వి
స్ఫూర్తిం జెందఁగనెంతు నెల్లపుడు సంతోషింపు మీ సత్కృపన్
మూర్తాంత ద్విజరాజ సన్నయన! రామా! భక్తమందారమా! 20

మ. మదనాగాశ్వ శతాంగకాంచన రసన్మాణిక్య భూషావ్యగీ
మద దివ్యాంబర చామరధ్వజ లసన్మంజూషికాందోళికా
మృదు తల్పాద్య సమృద్ధిగల్గి విదప శ్రీ సన్నిధిం జేరు నిన్
మదిలో నెప్పుడు గొల్వ మానవుఁడు రామా! భక్తమందారమా! 21

శా. శ్రీకంఠాంబుజ సంభవేంద్ర రవిశోచిష్కేశ ముఖ్యామరా
నీకంబుల్ గనుభక్తి నిన్ గొలిచి పూజ్యుల్ భవ్యులై నారు నేఁ
డాకాంక్షన్ భజియింతు మేమునిక చిత్తానంద మొందింపుమా
మాకుం బ్రాపును దాపు నీ వగుచు రామా! భక్తమందారమా! 22

మ. నరదా, శౌనక, పుండరీక, శుక, గంగానందన వ్యాసులున్
పరమాధీశ, బలీంద్ర, మారుతసుతుల్, సంప్రీతి సద్భక్తి మీ
పరమాంఘ్రిద్వయ చింతనాభిరతిమైఁ బ్రాపించిరో సద్గతిన్
స్మరకోటి ద్యుతిమాన రూపయుత రామా! భక్తమందారమా! 23

మ. అహితార్తుల్ వెడఁజాయు లేము లెడలున్ వ్యాధుల్ దొలంగు స్నవ
గ్రహ దోషంబులు శాంతిఁ బొందుఁ గలుషవ్రాతంబు వాయున్ శుభా
వహమౌ తాపక దివ్యనామ మెలమిన్ వాక్రుచ్చినన్ ధాత్రిపై
మహితోద్దండతర ప్రతాపగుణ! రామా! భక్తమందారమా! 24

మ. గర్గాగస్త్యవసిష్ఠ శుక మార్కండేయ గాధేయులం
తర్గాఢాధిక శత్రుశిక్షణ కళాధౌరేయతాబుద్ధి సం
సర్గ ప్రక్రియ మిమ్ముఁ గొల్తురుగదా శ్మారస్య కోరోజస
న్మార్గస్థాయ యుక్త కవాటతట! రామా! భక్త మందారమా! 25

మ. అకలంకాయత భోగభాగ్యదము నిత్యానంద సంధాన హే
తుక మాభీలతరాఘమేఘ ఘనవాతూలంబు ముక్తిప్రదా
యక మత్యంత పవిత్ర మెంచ నిల నాహా! తారకబ్రహ్మ నా
మకు మంత్రంబు భళీ! భవన్మహిమ! రామా! భక్తమందారమా! 26

మ. ఇనుఁడప్డంబగు నగ్నిసిరగు భుజగేంద్రుండు పూఁదండయో
పనధుల్ పల్వల పంక్తులే జలధరాధ్వం బిల్లెయో రాజయో
గ నిరూఢస్థితిఁ దాపకీపపటయుగ్మం బెల్లకాలంబు వ్రే
మ నెపం బూని భజించు ధన్యులకు రామా! భక్తమందారమా. 27

మ. ముద మొప్పార నిరంతరంబు బలపద్మాక్షప్రదాయేయభా
స్వదుడం చ్ఛపదాంఘ్రితామరస సేవాసక్తచిత్తంబు మ
న్మథమథనం జేడునె పారిజాత సుమనోమత్తద్విరేఫంబు దా
మపనోర్వీజము చెంతకుం జనునె రామా! భక్తమందారమా! 28

శా. ఖండించున్ బహుజన్మసంచిత చండాఢ్యోగ్ర దోషావలిం
జండప్రక్రియ శైలజావిలుత శాస్వచ్ఛారు దివ్యాహ్వ
చ్ఛంద శ్రీ భగదీయనామ మిలమీఁదన్ భూతధేతాఁ కూ
ష్మాండప్రాత ఘనాఘశత్రునగ రామా! భక్తమందారమా! 29

శా. సారాసారకృపా కటాక్షమున నిచ్చల్ భూర్భువస్స్వస్త్రిలో
కారూఢాఖిల జంతుజాలముల నెయ్యం బొప్పఁగాఁ బ్రోచు ని
న్నారాధించి సుఖింపలేర శిలలం ద్రాక్షింతురెంతే సప
స్మారభ్రాంతి మదాత్మ మూఢులిల రామా! భక్తమందారమా! 30

మ. సరసీజాత భవాభవాసురుల్ చర్చింప మీ మాయ గా
నరటింపన్ సతతంబు ప్రాజ్ఞపుఁలు న్యాసా పురాణంబులున్
సరస ప్రక్రియఁ జాటుచుండఁగఁ బిశాచప్రాయు లెంతేని సో
మరిపోతుల్ నరులెట్లు గాంచెదరు? రామా! భక్తమందారమా! 31

శా. ధర్మంబంచు నధర్మమంచుఁ గను మిథ్యాలీల లే పాఁకఁగా
నిర్మాణం బొనరించి ప్రాణులను నిర్నిద్ర ప్రధానంబులన్
బేర్మిం జెండఁగఁ జేసి యంత్రకుగలిన్ బిట్టూరకే త్రిప్పు నీ
మర్మం బెవ్వ రెఱుంగఁగాఁ గలరు? రామా! భక్తమందారమా! 32

మ. వ్రతముల్ ఘట్టిన, దేవభూసుర గురువ్రాతంబులం గొల్చి సం
గతు తంత్రంబులు దానధర్మముల నపారంబొనటుల్ చేసినన్
శతవర్షంబులు గంగలో మునిఁగినన్ సంధిల్లునే ముక్తి దు
ర్మతిరిం చాసక భక్తి గల్గమిని ? రామా! భక్తమందారమా! 33

శా. సందేహింపక కొంచకెప్పుడు హృదబ్జాతంబులో భక్తి నీ
యందంబై తనుమూర్తి నిల్పికొని యత్యాసక్తి సేవించువాఁ
డొందుం గుప్పున వాంఛితార్థములు బాగొప్పారు మందారు స
న్మందారంబవు గావె నీ దయయు, రామా! భక్తమందారమా! 34

మ. అరిషడ్వర్గముఁ బాఱఁద్రోలి సకల వ్యామోహముల్ ప్రీడి సు
స్థిర యోగాంతర దృష్టి మీ చరణముల్ సేవించు పుణ్యాత్మకుల్
పరవైకుంఠపురాంతరాళమున భాస్వల్లీలలన్ ముక్తి తా
మరసాక్షీ పతికేళిఁ జొక్కుదురు రామా! భక్తమందారమా! 35

మ. ఉదయార్కాంశు వికస్వరాంబుజ రమాయుక్తంబులై యొప్పు నీ
పదముల్ ధ్యానము చేసి ముక్తియువతిం బ్రాపింపఁగా లేక దు
ర్మదవృత్తిన్ బహుమాంస మగ్ని దసరారన్ వేల్చుఁగా! దేవతా
మదిరాక్షీసురలేచ్చ! భూసురుఁడు రామా! భక్తమందారమా! 36

శా. ప్రౌఢి వ్యూహ లలాట భాగముల లీలాలోల చిత్తంబునన్
వాణీకోకిల వాణినాథుఁడు లిఖింపంబోల్చు భాగ్యాక్షర
శ్రేణిం దెంపఁగఁబెయెవ్వరికి సంసిద్ధంబు స్వారాడ్గిరో
మాణిక్య స్ఫురదంఘ్రి తామరస రామా! భక్తమందారమా! 37

మ. నిను సేవింపని పాపకర్ములకు వాణీనాథ గోరాజవా
హనసుత్రామముఖామరప్రవర వాచాగోచరంబై సనా
తనమై ముక్తి రమా సమేతముగు నీ ధామంబుసిద్ధించునే
మనురాడ్వంశసుధాబ్ధిసోమ! రఘురామా! భక్తమందారమా! 38

మ. మొదలంజేసిన పుణ్యపాపములు సన్మోదాతిఖేదంబులై
యెదుర న్వచ్చి భుజింపఁజాలు పడు నాహా! యెవ్వరి న్వేఁడిన
న్వదలం జాలు వెన్ని చందములఁ దా నారింపఁ జింతించినన్
మదనారాతికినైనఁ దప్పమిడి రామా! భక్తమందారమా! 39

శా. ఇం దందున్ సుఖమొందఁ జాలని మహామోహాంధ్య సంసార ఘో
రాంధూ బృందనిబద్ధులై సతత మన్యాయ ప్రచారంబులన్
గ్రిందున్మ్రగ్గుచు గానకెంతయును రక్తిన్ ధాత్రిపత్రీలతురో
మందుల్ సుందర మందహాసముఖ రామా! భక్తమందారమా! 40

మ. అమరశ్రేష్ఠుని వారువంబునకు దూండ్లాహారమీశానమౌ
శిమహాభోగికి గాలిమేఁత, నిను వాశి న్మ్రొయుమాద్యద్విహం
గమలోకేంద్రుడన కెల్లఁ బుర్వుగమియే బోనంబు ప్రారబ్ధక
ర్మ ముపశ్యంబు భుజింప కెట్లుచను? రామా! భక్తమందారమా! 41

మ. నరుఁడెప్పుడు నాజనంబు శుభరాశ్రమాత్ముఁడై యుండఁగా
ని రహస్యంబుగ నీ పదద్వయము ధ్యానింపనేర్చెన్ భక్తితో
బరమానంద సుధాసారమున బరిస్నాతుండయై సర్వంగ
స్మృతి పుణ్యుం బలెఁ బరదూరగతి రామా! భక్తమందారమా! 42

శా. దానంబాభరణంబు హస్తమునకున్ దద్జ్ఞానిక్ష్మాపద
ధ్యానంబాభరణంబు మానసమునకత్యంతంబు గంగానదీ
స్నానంబాభరణంబు భూతలమునన్ నాదెంపుటిల్లాలికిన్
మానంబాభరణంబు తథ్యమిది రామా! భక్తమందారమా! 43

మ. అవని న్వేఁడిన యాచక ప్రతతికీయంగా వలెన్ బౌరుష్యమిం
పొనరన్ మీ కథలాలకింపవలె మేనుప్పొంగ గంగామహా
నదిలో స్నానము లాచరింపవలె హీన ప్రక్రియన్ మాని స
మ్మద చిత్తంబున మర్త్యుఁడెల్లపుడు రామా! భక్తమందారమా! 44

శా. ఉద్యానావళి సప్తసంతతుల బా గోష్పాళి నిల్పన్ వలెన్
సద్యోదానమునన్ బుధాళి కెపుడున్ సంప్రీతి సల్పన్ వలెన్
ప్రోద్యద్విద్యలు సంగ్రహింపవలె నిత్యోత్సాహియై మర్త్యుఁడో
మాపద్దానవకానన జ్వలన! రామా! భక్తమందారమా! 45

మ. నిను భక్తిన్ భజియించినన్ గురువులన్నిత్యంబు సేవించినన్
ధనవంతుండయి గర్వమూనఁడగుచున్ ధర్మంబు గావించినన్
జనతామోదక పద్ధతి న్మెలఁగినన్ జాయందు గారుండినన్
మనుజుండారయ దేవుఁ డిమ్మహిని రామా! భక్తమందారమా! 46

శా. అన్యాయంబున వౌఱంగి యెల్లరను సత్యాసంధ మింపొంద నా
ల్పప్ర ప్రక్రియ నేల యేల సతతంబున్ శాస్త్రానుసారంబుగా
గన్యాదానము నేయు నాతఁడను వేత్తల్ భానుడున్ వీల్చు న
న్యాస్యం బిచ్చినవాఁడు ధన్యుఁడిల రామా! భక్తమందారమా! 47

మ. చెఱుపన్ సూనుఁడు ద్రోహియుం గృతియు నిక్షేపంబునుం దేవమం
దిరముల్ విప్ర వివాహమున్ జగతి నెంతే వక్కఁ గావించుచున్
నిరతంబున్ భవదీయ పావనపద స న్నీరేరుహద్వంద్వ సం
స్మరణం బూనెడువాఁడు ముక్తుఁడగు రామా! భక్త మందారమా! 48

శా. ఆకాంక్షన్ గృహదాసికా సురతలీలాసక్తి వర్తించినన్
లోకస్తుత్య చరిత్ర! సత్కులపథాలోలుండు గాకుండినన్
నీకాప్రాస్తమయోదయంబుల యెడన్ సూర్యార్చనన్ మర్త్యుపై
నీ కారుణ్య కటాక్ష మూనదిం రామా! భక్త మందారమా! 49

మ. గణుతింపంగ నరాధముల్ సుకవికిం గాసీనివాఁడున్ మహా
గుణ మొక్కింతయు లేనివాఁడు నొరుపైఁ గొండెంబు గావించు వాఁ
డఖమధ్యున్ సతిఁ బాసి దాసిఁ బొందాసించువాఁ డున్ బ్రా
హ్మణ విత్తంబు హరించువాఁ డరయ రామా! భక్తమందారమా! 50

మ. వృషలీభర్తయు వేదపఠండు నటుఁడున్ వేదాభిశస్తుండు మా
హిషికుం డగ్నిదకుండగోళకులున్ హింసాపరస్వాంతుఁడున్
విషదుండుం గొఱగాఁడు పంక్తికెపుడున్ బ్రోవన్ భక్తసంఘాత క
ల్మష మత్తద్విరదౌఘ పంచముఖరామా! భక్తమందారమా! 51

మ. అగసాలిన్ దిలఘాతకున్ యవనునిన్ వ్యాపారి వానున్ విటున్
జగతీనాథుని వేటకాని గణికన్ జందాలునిన్ జోరునిన్
బ్రగడం గోమటి జూదరిన్ బుభజనుల్ పై సౌర్కమర్పింప న
మ్మఁగ రాదెంతయుఁ దథ్య మిద్ధరణి రామా! భక్తమందారమా! 52

మ. అలుకన్ మిక్కిలి సాహసంబు ఘనమున్యాయ ప్రచారంబునుం
జలముం దట్టము కామ మెప్పుడు మహోత్సాలం... శీలంబహో
తలపైఁ జేయిడి బాసచేసిన యథార్థంబుర్విపైఁ జెప్పకో
మలుల న్నమ్మఁగరాదు పూరుషులు రామా! భక్తమందారమా! 53

మ. కుకవుల్ పాపులు రెంటె తొత్తుకొడుకుల్ కొండీలు కోణాయులున్
చక్కై తత్తులవారు పాపులు జూదంబాడువారు న్మహిం
బ్రకటంబై సిరిగాంచిరే కలియుగ బ్రాహ్మణ్య మాశ్చర్య మో
మకరాక్షాసుర గర్వ సంహరణ రామా! భక్తమందారమా! 54

మ. కలితాంబుధి వైష్ణవంశజ పరీక్షా హార్య మూహాయనీ
తలనాథుల్ బయమోటకాఁపు దొరయన్ పట్టంబుగా ఒప్పి మం
దుం దేయింప భుజించి క్రొవ్వి రఘువైష్మల్ గారె సిగ్గేది? త
మ్మఁ బులయన్ దండులు క్షాత్రరాజత్యజులు రామా! భక్తమందారమా! 55

శా. దేవత్వంబున గూడు నేక చెడి యెంతే భైక్ష్యముల్ గొంచుల
జ్ఞానాఢ్యంబులు లేకయుండు బలురాజ్యంబందు చేపట్టి దా
నానా వస్తువులిచ్చి వైభవ మిడన్ న్యాయజ్ఞుఁడై వాఁడెలన్
మానం బాలునె తొంటిసేవగరి రామా! భక్తమందారమా! 56

శా. ఎన్నంగాఁ దధ మిత్తమాత్వ మునునే; హీనుండు దాతృత్వ మం
దన్నం డౌనె; ఖలుండు పుణ్యుఁ డగునే; పర్గాకి సాధౌనె; క
ల్లున్నానే; మహిషంబ హస్తి యగునే; జోరీగ దేఁటౌనె యుల్
మన్నుంబిల్లి మృగేంద్రమౌనె భువి రామా! భక్తమందారమా! 57

మ. బలిభిక్షన్ దయఁబెట్టఁబూనెడు మహాపాపాత్మకుల్ భూమిలో
వలఁగోట్లార్బుడ సంఖ్యయై ద్రిజగత్ప్రఖ్యాత దానప్రభా
కలనాపత్రిత పుణ్యమూర్తియగునే గాటంబుగాఁ బర్వ దో
మలు వేయైన మదద్విపంబగునె రామా! భక్తమందారమా! 58

మ. భవరోగన్ సుకవిప్రవర్తిత బలుద్ధారుణారాధనా భూ
స్వర సత్కావ్య రథాను ధారణ పరీక్షాదక్ష విప్రోత్తమా
పురుషశ్రేష్ఠ వరుల్ పాముపరకే హోల్ప్రాన్ లభింపన్ సదా
మరుదాత్మోద్భవసేవితాంఘ్రియుగళా! రామా! భక్తమందారమా! 59

శా. సన్యాసంబేల? విసించి? కీర్తియు దీర్పన్ ఐని సటకున్నై
విద్యాంబేల? పదార్థ బోధనకు సద్విద్యా వెదవేదాంత స
ద్విద్యావ్యాఖ్యానక బుద్ధియేల? మది భావింపంగ నెల్లప్పుడున్
మద్యం బానెడు వానికేల సుధ? రామా! భక్తమందారమా! 60

మ. మకరందంబేటికి గ్రుడ్డివానికి, ఘనామోదానుసంధాన రూ
పక శాఖోత్పలమాలికా సురతరుద్బుద్ధి భాతిస్వనం
సరితం గుండెడు వానికేమిటికి, మీసంబేటికిన్ లోభికిన్
మకుటంబేటికి మర్కటంబునకు రామా! భక్తమందారమా! 61

మ. కుజనున్ ధర్మతనూజుడంచు సత్యమూర్తున్ భోజరాజంచు మో
ర జరాభార పరూపకాంతిని రమారామాభిరామంచుదం
చు జపర్వంబునవేడి కారవులు కాసుంగాన రెప్పించగ సా
మజ రాజోగ్రవిపద్వినాశ హర! రామా! భక్తమందారమా! 62

మ. పలపత్రాత్తరు ప్రవాళములపై సారంగ హేరంబటం
చలరుంచింబెన పూపటంచు మకరందంబుసున్ భ్రమరున్ సజ్జనుల్
కళలూరంగ రమించుచున్ పదలరే కాలంబు మగ్గాంగనా
మలమూత్రాకర మారమందిరము రామా! భక్తమందారమా! 63

మ. సుదతీపీనపయోధర ద్వయముపై సొంపొందు నెమ్మోముపై
మదనాగారముపైఁ గపోలములపై మధ్యప్రదేశంబుపై
రదనావాసంబు పంచుస్మితంబుపయిన్ రాజిల్లు నెంతేని దు
ర్మద వృత్తిన్ ఖలచిత్త మిద్ధరణి రామా! భక్తమందారమా. 64

మ. ధనికోత్తంసులు సత్కులీనులు మహోగ్రామిష్ట సంసార ఘో
రసముద్రాంతరమగ్నులై పరికిఁ ఘనన్ లేక విశ్రాంతిచేఁ
బసులం గాచిన మోటకొయ్యకు దొరలం బ్రార్థింతు రంతేని పే
మసగాదే యిది యెంచి చూచినను రామా! భక్తమందారమా! 65

మ. సరసుం డాతఁడు పెద్ద యాతఁడు సుహాసౌందర్యవంతుం డతం
డరి హృద్భీకరశౌర్యధుర్యుఁ డతఁడుద్యద్దాస రక్షుం డతం
డురుగోత్రోద్భవుఁ డాత డెప్పుడిల సద్యోగార్థ సంపన్నుఁడౌ
మరుదీశోపల సీలమూర్తి ధర! రామా! భక్తమందారమా! 66

శా. విత్తం బొత్తుగఁ గూర్చి మానవుఁడు సర్వాత్మం బ్రవర్తించి యు
వ్వెత్తుం దేహ మెఱుంగలేక తిరుగున్ హేలాగతిన్ బత్తిఁ దాఁ
జిత్తాంబుజంబున మిమ్ముఁ గొల్వఁ డెపు డిస్సీ యెంత పాపంబొకో
మత్తారాతి నిశాట సంహరణ! రామా! భక్తమందారమా! 67

మ. శమ మావంతయుఁ బూననొల్లఁడు గరిష్ఠ జ్ఞానవిద్యావిశే
షము గోరంతయు నాత్మలోఁ దలఁపఁ డాచార ప్రచారంబు ధ
ర్మము వీసంబును జేయఁజాలఁడు గదా, మంచుండు పెన్ రొక్కపున్
మమతన్ దేహ మెఱుంగలేర ధర రామా! భక్తమందారమా! 68

మ. భువిలో లోభులు కూడఁబెట్టిన ధనంబున్ బందికాం డ్రాడిగల్
బవినీలున్ దరిబేసులున్ దొరలొగిన్ బచ్చుల్ నటీ దాసికా
యువతుల్ గుంటెనకత్తెలున్ గొనుదు రోహో! యెట్టి కర్మంబొ! హై
మవతిసన్నుత దివ్యనామ! రఘురామా! భక్తమందారమా! 69

మ. సిరులెంతేనియు నిక్కువంబనుచు దుశ్శీలన్ మదిన్ నమ్మి ని
ర్భర గర్వంబున మీఁదు చూతు రహహా! భావంబుతో నెంచినం
గరి కర్ణాంతము లంబు బుద్బుదతతుల్ ఖద్యోతకీటప్రభల్
మరుదగ్రార్పిత దీపమాలికలు! రామా! భక్తమందారమా! 70

మ. ఇటురా రమ్మని పిల్చి గౌరవముగా హేమాంబరాందోళికా
కటకప్రాకట భూషణాదు లిడి వేడ్కన్ దేఁడు ప్రార్థింప వి
స్ఫుట భంగిం దగు కావ్యకన్య నిడఁగొప్పున్ గానిచో సత్కవి కో
మటి [illegible] రామా! భక్తమందారమా! 71

మ. తసకుం బద్యము లల్లి సత్కవులు నిత్యంబుం బ్రసంగింపగా
వినియెత్తుల్ చిను దాసరింబలె బయల్వీక్షించుచుం గానియై
న నొసంగన్ మదిలోఁ దలంపని మదాంధక్షోణిపాలుండిలన్
మసుమార్గంబు గ్రహింపగాఁగలడె రామా! భక్తమందారమా! 72

శా. ధాటీపాటవ చాటు కావ్యరచనోద్ఘట్టోరణీ సారణీ
వాటీకోద్గతి సత్కవీశ్వరుఁడు నిత్యంబుం దమున్ వేఁడఁగా
వీటీ ఘోటక హాటకాదు లిడ రుర్వీన్ నిర్దయాబుద్ధిచే
మాటే బంగరు నేటి రాజులకు రామా! భక్తమందారమా! 73

మ. పలుమాఱుం ద్విజరాజు లొక్కటఁ దముం దాధింతురంచున్ విషా
నలఘోరాననముల్మడుంచుకొని కానన్రాక దుర్గస్థలం
బుల వర్తించుచు బుస్సు రందు రిల నాభోగేశు లెండైనసున్
మలఁకల్మాని చరింపఁగాఁగలరె? రామా! భక్తమందారమా! 74

మ. గడియల్ రెండిక సైచిరా వెనుకరా కాసంత సే పుండిరా
విడిదింటం గడె సేవ దీర్చుకొనిరా వేగంబె బోసేసిరా
యెడపొద్దప్పుడు రమ్మటంచు సుకవిన్ హీనప్రభుం డీగతిన్
మఁతల్వాల్కుఁ ద్రిప్పఁగాసిదక! రామా! భక్తమందారమా! 75

మ. బలరాజన్యుఁడు ధూర్తకాకవిఁ గనంగంపించి విత్తంబు దా
నలఘు ప్రక్రియ నిచ్చి సత్కవివరున్ హాస్యంబు గావించు నౌ
నిల బర్బారము గాలివానఁబడుఁగా కింతైనఁ గంపించునే
మలయోర్వీధర మారుతంబునకు రామా! భక్తమందారమా! 76

శా. కాయస్థుల్గణికా జనంబులు తురుష్కశ్రేణులున్ దుష్టదా
సేయుల్ వైద్యులుసూద ఓరోహితులు దాసీభూతముల్ గాయకుల్
బోయల్ గొండలు లోభిభూవరు ధనంబున్ సంతతంబున్ మహా
పాపాపాకాలము పన్ని లాగుచురు రామా! భక్తమందారమా! 77

శా. శ్రీలక్ష్మీ ముపయుక్తుఁడై నృపుఁడువాసింబేర్చు భూతేపునిం
గేలింబెట్టి తదీయకోప మహిమన్ గీడొంప నెట్లన్న ది
క్ఛేలత్కీర్తి త్రిశంకుం డల్క నలశక్తింబల్కి తద్వాగ్గతిన్
మాలండై చెడిపోవడోట! మును రామా! భక్తమందారమా! 78

మ. లస దుద్యజ్జ్వల భవ్యదివ్య కవితాలంకార విద్యావిశే
షసమాటోప విజృంభమాణ కవిరాట్సంక్రందనుం ద్రిప్పి త్రి
ప్పి సమీచానత త్రోపకుండు నృపతుల్ పెంపేది నిర్భాగ్యులై
మసియై పోవరె తత్కృతిధాగ్ని నిల రామా! భక్తమందారమా! 79

మ. రసికత్వంబును దాన ధర్మగుణముం బ్రత్యర్థిశిక్షాకళా
వ్యసనప్రౌఢిమ సాధుబంధుజనతా త్యంత తాపనోపాయ లా
లసచిత్తంబును దృప్తియుం గొఱత వాలాయంబు దానెంచఁదా
మసమే మిక్కిలి దుర్నరేంద్రులకు రామా! భక్తమందారమా. 80

మ. ఖలభూనాథుఁడు నిచ్చనిచ్చ జనులన్ గారించి విత్తంబు మి
క్కిలిగా గూరిచి పుట్టలో నిడికి వేఁగింపంగ నుద్దండతం
బలవన్మ్లేచ్ఛులు పొంది లావనుచు లే బాధింతురౌ పెట్టి జెట్టిఁజీ
మలు చీకాకుగఁ జేయుచందముగ రామా! భక్తమందారమా! 81

మ. అతికష్టం బొనరించి భూమిజనుఁ డత్యాసక్తి విత్తంబు వి
స్తృతభంగిం గడియింపఁగా నెఱిఁగి ధాత్రీకాంతు లుద్దండ ప
ద్ధతి వానిం గొనిపోయి కొట్టి మిగులం దండించి యా సొమ్ము స
మ్మతిఁగైకొంద్రు మఱెంత నిర్దయులొ రామా! భక్తమందారమా! 82

శా. దానంబిల్లె, దయారసంబు నహి, సద్ధర్మంబులేవ్, మీపద
ధ్యానంబున్ గడులొచ్చు సత్యవచన వ్యాపారముల్ సున్న సు
జ్ఞానం బెంతయు నాస్తి సాధుజన సన్మానేచ్ఛ లే దెన్న నీ
క్ష్మానాథాధమకోటి కేది గతి రామా! భక్త మందారమా! 83

మ. తనువుల్ నిక్కము లంచు నెంచుకొని యత్యంత దుర్మార్గ వ
ర్తనులై నిర్దయమీఱ భూమిప్రజలం దండించి విత్తంబులా
ర్జనము న్సేయుచు గొందు లందొదిగి నిచ్చల్గాసరాకుంద్రు ఛీ!
మనుజాధీశుల కేఁటి ధర్మములు రామా! భక్తమందారమా! 84

మ. మురుగుల్ ప్రోగులు సుంగరాల్సరిపిణీల్ముక్తా మణీహారముల్
తురంగంబు ల్గరు లందలంబు భట స్తోమంబులున్ రాజ్యమున్
స్థిరమంచున్ మది నమ్మి పాపములు వే సేతు ర్మదోన్మత్త ఫా
మర భూవిష్టప దుష్టనాయకులు రామా! భక్తమందారమా! 85

మ. మకరోగ్రక్రకచాగ్రజాగ్రదురు సమ్యక్పాత దంష్ట్రా క్షత
ప్రకటాంఘ్రిద్వయనిర్గళ ద్రుధిరధారాపూర ఘోరవ్యథా
చకితుండై మొఱసేయ నగ్గజపతిన్ సంప్రీతిరక్షింపవే
మకుటీభూత శశాంక చాపహర! రామా! భక్తమందారమా! 86

మ. అగవిద్వేషణుఁగూడి వేడుక నహల్యా దేవి క్రీడింపఁగా
భగవంతుం డగు గౌతముండు గని కోపస్ఫూర్తి శాపింప నీ
జగతిం జాపడి తాపమొందగ పదాబ్జ ప్రస్ఫుర ద్ధూళిచే
మగువం జేసితి వెంత వింతయది రామా! భక్తమందారమా! 87

మ. అమరేంద్రాది సమస్త దేవభయదాహంకార హుంకార దు
ర్దద బాహా బలసింహనాద పటుకోమండోగ్ర బాణచ్ఛటా
సమజాగ్రత్ఖర దూషణాసురుల భాస్వ ద్దండకారణ్య సీ
మ మును ల్మేలని మెచ్చఁ ద్రుంచితివి రామా! భక్త మందారమా! 88

శా. నేనీ బంటను నీవు నా దొర విదే నిక్కంబటంచు న్మదిన్
నానాభంగుల నమ్మి కొల్చితినె యన్నాళ్ళాయె జీతంబురా
నైన న్నేఁటి కొసంగవైతి భళియాహా! లెస్స! బాగాయెగా!
మౌనీంద్రా శయపద్మ షట్చరణ! రామా! భక్త మందారమా! 89

మ. బలదేవుండతి నీచవృత్తిని సురాపానంబు గావింపఁగా
జలజాతాస్త్రుఁడు మానినీ పురుషలజ్జాత్యాగముల్ సేయఁగా
చలమారంగసలక్ష్మి సజ్జనుల నిచ్చల్‌పట్టి బాధింపఁగా
మలపం జాల వీదే వివేక మిల? రామా! భక్తమందారమా! 90

మ. అదిరా! పిల్చినఁబల్కవేటికి? బరాకా చాలు నిం కేలఁగాఁ
గదరా! మిక్కిలివేఁడి వేసరిలు బాగా? నీకు శ్రీజానకీ
మదిరాక్షీ శరణంబులాన! నను బ్రేమన్ బ్రోవరా వేడ్కశ్రీ
మదుదంచత్ప్రభుతాగుణప్రథిత! రామా! భక్తమందారమా! 91

శా. వందిం బోలి భవత్కథావళులనే వర్ణింతు నత్యంత మీ
చందం బొందఁగఁగొందలం బుడిపి నిచ్చల్లచ్చి హెచ్చంగ నీ
వందందుం దిరుగంగబోక దయ నాయం దుండు మెల్లప్పుడున్
మందప్రక్రియమాని పూనికను రామా! భక్తమందారమా! 92

మ. అకటా! తావకకావ్య భవ్య రచనావ్యాపార లీలావిలో
లకసత్స్వాంతుఁడనైన నా పయిని నీలక్ష్మీకటాక్షామృతం
బొకవేళం జనుదేర దేమి? దయలేదో యోగి హృత్పద్మస
న్నికరందాసవ పానకృద్భ్రమర! రామా! భక్తమందారమా! 93

మ. నతమర్త్య ప్రజ వాంఛితార్థ ఫలదా! శ్రీవిరాజస్మహో
న్నత మందారమ వంచ ధీరజసు లాసందంబుసం దెల్ప నే
ప్రతచర్య న్నినువేఁడి వేసరితి ప్రోపన్ రావిదే నీకుస
న్మతమా! తెల్పుము తేటతెల్లముగ రామా! భక్తమందారమా! 94

మ. పదపద్యంబు లొనర్చి నీకొసగనో ప్రాజ్ఞుల్‌సుతింపఁగ మీ
పదపద్మంబులు భక్తితోడ మదిలో భావింపనో! యేమిటం
గొదవే దేఁటికి జాగుచేసెదవు? కోర్కులు దీర్పవేవేగ! శా
మదరాతిక్షణ దాచరప్రమద! రామా! భక్తమందారమా! 95

మ. క్రతువుల్ సెసెదనంటినా, బహుపదార్థంబిల్లె ! సంధ్యాజప
క్రతముల్ సేసెదనంటినా దొరలఁ గొల్వంగాపలెం గూటికై
ధృతి నిన్వేడెదసంటినా నిలుప దొక్కింతైనగానీ దయా
మతి నన్నేగతిఁబ్రోచెదో యెఱుగరామా ! భక్తమందారమా! 96

మ. తగునా పాపన తాపకీస పదధ్యాననిష్ఠాగరి
ష్ఠ గతిన్ వర్తిలుమాకు నిప్పు డతికష్ట ప్రాప్తిఁగావించి బల్
పగవానిన్ బలెఁజూడఁగాఁ గటకిటా ! పాపంపు గాదోటు ! జి
హ్మగ సమ్రాట్కరకంకణప్రణుత ! రామా ! భక్తమందారమా! 97

మ. నిను నా దైవముగా భజించుటకు నేనిత్యంబుఁ గావించు స
జ్జనతాకర్ణ రసాయన ప్రకటభాస్వత్ సోము లేసాక్షి నీ
వనుకంప న్నినుఁబ్రోచుచుండుటకు నీయైశ్వర్యమె సాక్షి నీ
మనసు న్నా మనసు న్నెఱుఁగు నిది రామా ! భక్తమందారమా ! 98

మ. జయ మొప్పార నిను న్మదీయ హృదయాబ్జాతంబునం గొల్తు నే
రములెల్లన్ క్షమచేసి ప్రోతు వనుచున్ రాఁగంజనన్ నీదుచి
త్తము నాభాగ్య మదెట్టిదో యెఱుఁగ తధ్యం బిద్ధసంగ్రామ ధా
మమహాకాయవిరామశాతశర ! రామా ! భక్తమందారమా! 99

మ. జయనారాయణ ! భక్తవత్సల ! హరే ! శౌరే ! జగన్నాయకా
జయ ! సీతాహృదయేశ ! శేషశయనా ! శశ్వద్దయాసాగరా !
జయ ! పీతాంబర ! రామచంద్ర ! జలదశ్యామాంగ ! విష్ణో ! నిరా
మయ ! లీలామనుజావతారధర ! రామా! భక్తమందారమా! 100

మ. సరసప్రస్తుత కూచిమంచి కులధాస్వాద్యార్ధి రాకాసుధా
కరుఁడన్ గంగస మంత్రినందనుఁడ ! రంగ త్తిమ్మభూమండలే
శ్వరపర్యార్జిత "జేబదల్" బిరుదవిస్ఫాయజ్జగన్నాథనా
మ రసజ్ఞుఁడను బ్రోవు మెప్పు నసు రామా ! భక్తమందారమా ! 101

కవి చౌడప్ప

అధిక్షేప శతక కర్తలలో విలక్షణ మార్గము ననుసరించిన వారిలో కవి చౌడప్ప ప్రముఖుడు. ఈ కవి ప్రస్తుతించిన మట్లఅనంతభూపాలుడు, తంజావూరు రఘునాథ రాయలు అనువారు పదునేడవశతాబ్ది పూర్వార్ధమున జీవించిరి. ఆత్మ సంబుద్ధి పరముగ నీతిహాస్య అధిక్షేప ధోరణిలో పద్య రచన చేయుటలో ఈతనికి వేమన మార్గ దర్శకుడై యుండును. ఈ ఆధారము ననుసరించి చౌడప్ప పదునేడ శతాబ్ద్యంతమున జీవించి యుండెను.

చౌడప్ప కవి కుందవరము కరణము. ఈతని శతక పద్యములు పండిత పామర లోకమున బహుళ ప్రచారము నొందినవి. ఇతరాంశములతో పాటు అశ్లీలోక్తులు- బూతులు-ఈతని పద్యముల కట్టి ప్రశస్తిని కలిగించినవి. నగ్న సత్యమును నగ్నముగ చెప్పుటలో ఈతడు వేమనకు ఈడు జోడైనవాడు. చౌడప్ప రాజాస్థానము లందు సంచరించి పండిత కవుల సాహచర్యము నొందిన వాడు. విశేష భాషాసాహిత్యజ్ఞాన సంపన్నుడు. కవిత్వ మాధుర్యమును సామాన్య ప్రజలకు ప్రసాదించిన మహానుభావుడు. కవిత్వము-దాని ప్రయోజనము-రసము-పాకము. కందపద్య రచన మున్నగు అంశములను గూర్చి ఈకవి తనకుగల అభిప్రాయములను స్పష్టముగా చాటినాడు.

చౌడప్ప చెప్పిన పద్యములు వేయికి మించి యున్నవని కొందరు పండితులూహించిరి. కాని చౌడప్పశతకముగా ప్రకటింపబడిన ప్రతులలో దాదాపు రెండు వందల పద్యములు కలవు. అశ్లీలోక్తులు-బూతులు కల పద్యములను, అస్పష్టముగనున్న వానిని పండితులు పరిష్కరించి నూరు, నూటపది పద్యములలో చౌడప్పశతకమును ప్రకటించిరి. చౌడప్ప పద్యముల పరిష్కరణము జటిలమైన సమస్య-దీనిని గూర్చి అభిప్రాయ భేదము రెండిట్లనూ కలవు. అశ్లీ

లోక్తులను-'బూతు' పదములను పరిష్కరించుట కంటె-వానిని సూచ్య ప్రాయముగ నొనర్చి ముద్రించుట వలన చౌడప్ప కవితా ప్రశస్తిని గ్రహించుటకు పాఠకుల కవకాశము కలుగు నని కొందరి అభిప్రాయము. చౌడప్ప వ్రాసినది వ్రాసినట్లే ముద్రించుట అశ్లీల సాహిత్యమును ప్రచార మొనర్చుట వంటి నేర మనియు నాగరికతకు అది కళంక మనియు వానిని పరిష్కరించుట సముచిత మైన పద్ధతి అనియు మరి కొందరి మతము.

అశ్లీలోక్తులు గల కావ్యములను. చాటపద్యములను, ప్రకటించు సందర్భమున పండిత విసుర్మకులలో వాదోపవాదములు ఎన్నియో జరిగినవి-పదములను సంస్కరించక, పరిష్కరించక, సూచ్య ప్రాయమొనర్చి ప్రకటించు విధానమే కవి కవితారీతిని గ్రహించుట కవకాశము కలిగించుననుట అంగీకృతమైన విషయము. ఈ శతకములోని పద్యములీ దృష్టితో కొన్ని ప్రకటింపబడినవి.

చౌడప్ప ప్రాచీన కవితా రీతులలో సుపరిచితుడు, తిక్కన పెద్దనాదులీతని అభిమాన కవులు. అలనాడు కందపద్య రచనలో తిక్కన సిద్ధ హస్తుడనియు, ఆ తరువాత అట్టి ప్రశస్తి తనకే లభించినదనియు చౌడప్ప ఆత్మస్తుతి ప్రశంసా పూర్వకముగ చెప్పికొనుటపలన కందపద్య రచనలో చౌడప్పకు గల ప్రావీణ్యము స్పష్టమగుచున్నది. కంద పద్యపు నడక, పూర్వార్ధ పరార్ధభాగములలో భావములను వివిధ పద్ధతులలో కూర్చిన విధానమీతని కంద పద్య రచణ శిల్పమును తెలియజేయుచు. నీతులను బూతులను కూర్చి చౌడప్ప తనకు గల అభిప్రాయములను స్పష్టాతిస్పష్టముగ చాటినాడు. బూతుల రూపమున నీతుల నుపదేశించుట ఈతని వైశిష్ట్యము. చతురమైన హాస్యమును పోషించుట యందును చౌడప్ప సమర్థుడు. కామము-శృంగారము, గుహ్యాంగములు-రతిక్రీడ, రసిక జీవనము మున్నగునవి ఈతని బూతులకు ఆలంబనములు. సామాన్య పదములతో అశ్లీల భావములను వ్యక్తీకరించుట. బూతు మాటలతో అశ్లీలార్థమును, నగ్న రూపమున వ్యక్తీకరించుట-ఉపహాసములను వానికి అనుగుణముగ...

గ్రహించుట-జానపద వ్యవహార రీతుల ననుకరించుట-మున్నగునవి చౌడప్ప బూతు కవితలోని విలక్షణాంశములు.

సమకాలిక శతక కర్తలవలె చౌడప్ప కూడా నాటి వ్యవస్థనే కవితా వస్తువుగ నెన్నుకొనెను. పూర్వ నీతిశతకకర్తల మార్గమున సజ్జన దుర్జన పద్ధతులను విసదించి నీతుల నుపదేశించెను. దొరలు - కరణములు - దానశౌర్య గుణవిహీనులైనవారిని, అధికారులు వారి దుర్నీతిని నిశితముగ విమర్శించి కర్తవ్యోపదేశ మొనర్చెను. వివిధ అధికారులు - దానశౌర్యగుణము - కవిత్వము సంగీతము మున్నగువిద్యలు - రసిక జీవనము - కులస్త్రీలు - జారిణులు - దైవభక్తి - విధి - దైవబలము - మొదలగు అంశములను గూర్చి వివరించిన విధము విమర్శించిన రీతి అధిక్షేప శతక కర్తల కంటె భిన్నమైనది.

రసిక జీవనము - వితరణగుణము - దాతలు, పసగల అనేకాంశముల వ్యక్తీకరించుపట్ల చౌడప్పకు గల లోకజ్ఞత రసికతాదృష్టి పరిశీలింపదగినది. మీసము పస మగమూతికి, మాటలు పస నియోగికి మొదలగు పద్యము లిట్టివి.

వితరణగుణము - దానశీలుర గూర్చి కవి చౌడప్ప దాదాపు ఇరువది అయిదు పద్యములు రచించెను. కొన్ని పద్యములో దానగుణమును దాతలను సముచితముగ ప్రశంసించెను. వితరణ గుణ హీనులను కసిదీర విమర్శించెను. ఈయగలేని మగముండ మూతికి మీసమేల అని అధిక్షేపించెను. లోభి జనమును బూతు పదములతో నిందించిన పద్యములలో అధిక్షేపముతో పాటు హాస్యచమత్కృతి దర్శింపదగినది.

భావానుగుణమైన శక్తిమంతమైన భాషలో చౌడప్ప రచనసాగినది. మాండలికములు - నూత్న పదములు - పదబంధములు - సుడికారములు - సామెతలు లోకోక్తులు - ఉపమానములు, ఈతని భాషకు, భావ ప్రకటీకరణకు శక్తిని పుష్టిని చేకూర్చినవి. వీనిని అన్నింటిని బూతులలో రంగరించుటయే చౌడప్ప విలక్షణ మార్గము. ఇదియే ఈతని కవితకు 'పస' ను కూర్చినది.

వేమన పద్యములను ఆతని శిష్యులు - శిష్యప్రాయులు, అభిమానులు, కవితా చాపల్యము కలవారు అనుకరించి పద్యములు రచించి ఆతని పేర ప్రచార మొనర్చినట్లే కొందరు చౌడప్పపేర పద్యముల నల్లుటకు పూనికొందరు ఆతని వలెనే కవిత చెప్పుటకు ప్రయత్నించిరి - పద్యపు నడక, ఎత్తుగడ, ఛందస్సు, శైలి, వస్తువిన్యాసరీతులు - మున్నగువానిలో కొంత సామ్య ముండుటవలన పాఠకులు, అభిమానులు, ఒక శతకమునందలి భావము పద్యములను మరియొక శతకమున చేర్చి చదువుట వలన కొన్ని శతక పద్యములు కూడ ఒకదానిలో నొకటి కలిసిపోయినవి. జనబాహుళ్యము నందును, తత్కారణముగ ఒక శతక పద్యము వేరొక శతక పద్యముగా ప్రచారము నొందినది. చౌడప్ప శతకము నందలి కొన్ని పద్య పాదము లిట్టి మార్పుల నొంది గువ్వల చెన్న శతకమున చేరినవి. ఈ కారణము వలనను గువ్వల చెన్న శతకము కవి చౌడప్ప శతక ముతో పాటు బహుళ ప్రాచుర్యము నొందగలినది.

కవి చౌడప్ప శతకము

శ్రీకారము పద్యాదిని
ప్రాకటముగ నుండెనేని బహుదోషములన్
బోకడఁచి శుభము లొసఁగును
గాకోదర కుందవరపు కవి చౌడప్పా! 1

శ్రీపతి పుల్లురి పట్టణ
గోపాలుఁడు సదయుఁడగుచుఁ గుంతీసుతులన్
గాపాడు నటులు మమ్మును
గాపాడును గుంద... 2

ఉండఁగ నిచ్చును నీపైఁ
బాండవ మధ్యముని మీఁది పక్షము గోపా
లుండగు పుల్లురివాసుఁడ
ఖండితయశ కుంద... 3

ఎంతెంతో దీర్ఘాయు
ష్మంతుఁడవై మిగుల బుద్ధిమంతుఁడవై శ్రీ
మంతుఁడవై మనుమ లక్ష్మీ
కాంతుని కృపఁ గుంద... 4

చెయితల లోక చెయికన్నులు
చెయిచేతులు పదములొక్క చెయిగల పురుషు
డిపు పలమును దీర్ఘాయువు
గయికొమ్మని కుంద... 5

మందరగిరిధర సనకస
నందన ప్రహ్లాదవరద నారదనుత గో
వింద యనువారు ముక్తిం
గందురు గద కుంద... 6

పనజభవాదులుఁ దానొక్క
పనిఁ బూనినవేళ మొదటఁ బ్రార్థన గణనా
థునిఁ జేయకున్న సాగుట
కనము వినము కుంద... 7

పండిత ముఖ్యులు ధారుణి
దండియు భవభూతి కాళిదాసులు; సుతి యె...
వ్వండు నిడుఁ గృతులవారి క
ఖండితయశ కుంద... 8

వినుభారవి భిల్హాణు నా
చనసోమని మాఘకవినిఁ జతురుని శ్రీనా
థుఁ నుతింతు సుకవిపరుఁ ది
క్కానఁ దలఁతుఁ గుంద... 9

పెద్దనవలెఁ గృతిఁ జెప్పినఁ
బెద్దనవలె, నల్పకవిని పెద్దనవలెనా?
ఎద్దనవలె మొద్దనవలె
గదనవలెఁ గుంద... 10

అందములై విసవినఁ జవి
కందములై మంచి నీతి కందములైతే
అందరు చదువుదు రభినవ
కందర్పా కుంద... 11

ముందటి దినములలోపల
గందమునకు సోమయాజి ఘనుఁడంచురు నేఁ
డందఱు ఘనులంచురు నను
కందమునకుఁ గుంద... 12

కందపు నీపలెఁ జెప్పే
యందము మఱిగాన మెపర్థియందును గవిసం
క్రందన యసదృశనూతన
కందర్పా కుంద... 13

కందములఁ బ్రాసగణయతు
లందముగాఁ గవిత నెంద అల్లరు విను నీ
కందంబులు రసపన్మా
కందంబులు కుంద... 14

కందంబులు సకలజనా
నందంబులు సరసమధుర నపరసఘటితా
బృందంబులు నీ కవితా
కందంబులు కుంద... 15

మునుపటి సుకవుల నీతులు
జనసుతములు, కుందవరపు చౌడుని నీతుల్
వినవినఁదేట తెనుంగై
కనఁబడుఁగద కుంద... 16

నీతులకేమి యొకించుక
బూతాచక దొరకు నవ్వు పుట్టదు ఫలలో
నీతులు బూతులు లోక
ఖ్యాతులురా కుంద... 17

బూతని నగుచురు తమతమ
తాతలు ముత్తాత మొదలు తన తరముల వా
రేతీరున జన్మించిరొ
ఖ్యాతిగ మటి కుంద... 18

పదినీతులు పదిబూతులు
పదిశృంగారములు గల్గుపద్యములు సభం
జదివినవాఁడే యధికుఁడు
గదరప్పా కుంద... 19

లంజలు రాకుండిన గుడి
రఁజిల్లదు ప్రజల మనసు రాజిల్లదుగా
లఁజల నేల సృజించెను
గంజుఁ డిలఁ గుంద... 20

పడఁతుకయును వంకాయయు
సడరు సమూలంబు మధుర మండుల లోఁగా
తొడమొదలుఁ దొడిమ మొదలుం
గడుమధురము కుంద... 21

వేయాఱు వగల కూరలు
గాయ లనేకములు ధాత్రిఁగల వందులలో
నాయకములురా కాఁకర
కాయలు మటి కుంద... 22

అంభోజాక్షులలోపల
రంభయెకడు నందగ త్తె, రాగంబులలో
గాంభీర్యముగల రాగము
కాంభోజియె కుంద... 23

నా నీతి విసని వానిని
భానుని కిరణములు మీఁదఁ బాజని వానిన్
వానను డడిపుని వానిని
గానమురా కుంద... 24

కాకులు వేవేలొక్క తు
పాకి రపము విన్న సులికి పడవా మటి నా
ఢాకకు నగు నాలాగే
కాకపులకుఁ గుంద... 25

విద్దెల మేలెఱుఁగని నరుఁ
డెట్టే సరి గడ్డి తినెడి దెద్దా పసులం
దెద్దుకుఁ గొంత వివేకము
కద్దిప్పా కుంద... 26

పెద్దల మంచును రాజుల
పద్దను గూర్చుండి నీచ వాక్కులు పలికే
పెద్దలు భువిలోఁ బీతరి
గ్రద్దలుగా కుంద... 27

తారాజ సభల మెలఁగుట
తారసికతఁ జెలగుదెల్లఁ దన బ్రతుకునకా
పూ రే డేఱుకతిసచా
కారడవులఁ గుంద... 28

కుప్పటిమ లూరఁబంచులు
కుక్కలు తమ కడుపు పెంచుకొనవా ధరలోఁ
బెక్కండ్ర మనుపఁ జాలమి
కక్కూరితి కుంద... 29

ఉంచు రుపకార హీనులు
కొందరు దొర పద్ద, శివుని గుడిపై నుండే
సందుల వలె బిగియించుక
కందములను గుంద... 30

బుద్ధి గలుగు దొరయైతే
ఇద్దరికొక పారుపత్తె మీఁదగదు సుమీ
ఇద్దరి యెడలను నష్టము
కద్దప్పా కుంద... 31

దొర వద్ద నెవడు చనవరి
సరు లతనికిఁ బ్రియము సేయన్యాయము ధరలో
హరివాహనమని మ్రొక్కరె
గరుఁడునిఁగని కుండ... 32

దొర యెంత ప్రౌఢుఁడైనను
సరసను నియోగి లేకసాగదు; వలదా
శరమెంత వాఁడియైనను
గరవై ఖరి కుంద... 33

కరణము గావలె సరసుఁడు
కరణ మవశ్యంబు సకల కార్యంబులకున్
గరణము ముల్లోకపశీ
కరణము కద కుంద... 34

కరణంబని తను నడిగిన
గరుణ బిలిచి యొక్క కాసు కది కియ్యనిచో
గరణము పేరు సపించే
కరణమురా కుండ... 35

ధరఁగవి ఘటపూన్పులును
హరియింపఁగ రెక్కలు లేని సంశోధించితి రా
కరణము వేఁడ నవింపి
కరణమురా కుంద... 36

దేవుఁడు దేవుండనఁగా
దేవుండా దీవియించి దిగుబిడ్డా
ఈవిగల దొరయె దేవుఁడు
కావంగదె కుంద... 37

సముఖము దొరకక దొంతిన
సుముఖుండై తమ్ముఁగంట్లఁ జూడని దొరతో
నమరునె వేయి మనసికి
గమకించుట కుంద... 38

రాచతనానసుఁ జందెపుఁ
బోఁచుఁటరా సంయుతు రిపుంఁ బొరి గొనుటయు జే
చాచిన నిచ్చుట శరణనఁ
గామట రా కుంద... 39

ఇయ్యఁగ నిప్పింపంగల
యయ్యలికేగాని మీస మంటకేరా
రొయ్యకు లేదా జాబెఁడు
కయ్యమునను కుంద... 40

తగువాటి కవుల కిచ్చు
మగముండల కేల గలిగె మాటలు మీకే
విగగొఱుఁగ డాయె మంగలి
ఖగరాడ్వల కుంద... 41

5)

ఖండగులాములు యాచక
వరదంయులు, కిద్యులేరు తము పంచించే
ముండల కిత్తురు ధగిడీ
గండయు మఠ కుంభ... 42

విద్యయున మెఱక యుండిన
వెయ్యాఱున్నట్టు దోఁచు విప దాతలకుఁ
గొయ్యగులా మొం డుండను
గయ్యమునకుఁ గుంభ... 43

ఏమియ్యని దొర పద్యము
నామంబడి చదువుటెల్ల నాలుక తీఁటా
రామకథా భారతమా
కామింపఁగఁ గుంభ... 44

ఉత్తమములకోఁ దొలఁగిన
ఉత్తరపతి రాజునీతిఁ దప్పిన సుజనుం
డత్తరిఁ గడఁ బొలఁగవలె గ
గత్తుపముజీ కుంభ...... 45

వేసరక యిచ్చు దాతకుఁ
గానుసుమీ మేరువంత కనకంబైనన్
గాసే మేరువు లోభికి
వాసిగ మఠ కుంభ... 46

ఉతియుబ్బు మేఁపుపోయిన
వరనాంచుమ వాని మోము విరవిరఁ బాయున్
అతిసార రోగపీడితు
గతిసప్పా కుంభ... 47

ఆకొని వచ్చిన యతిథుని
వాకిట నిలఁబెట్టి యింటి వాఁడొకఁడును వా
నే కుడుప మన్నఁగుడుచుట
గాకేమిర కుంద... 48

తినఁజాలర యేధర్మము
గనఁజాలక పరమలోభి కష్టుఁడు గహర్వే
ధన మెల్ల నేల పాలగు
గనుమప్పా కుంద... 49

ముండాకొడుకుల సంపద
పండుగులకె గాని దానధర్మములకు రా
కుండు మహీమండలమున న
ఖండితముగ కుంద... 50

కులశీల మానుషాదులు
గలనరులకుఁగాక కీర్తి కర్తల కేలా
తలుపేల చాప్రె గుడిసెకుఁ
గలదే భువి కుంద...... 51

అనయము పేదల పట్టిన్
వినయముగలవాఁడు భువిని వినయము నూతెం
ద్రుని నింద మనుచుఁబరముం
గను నప్పా కుంద...... 52

అతిథుల బంధుజనంబుల
యతులను విను నడుగవచ్చు యాచకతతులన్
క్షితిఁ బూజించునరుడు స
ద్గతిఁబొందును కుంద... 53

తనసతి యిడఁగా మనుమలు
తనయులు తలిదండ్రు లన్న దమ్ములు బంధుల్
వినదనముసు భుజియించుట
ఘనవిభవము కుంద... 54

తనయునికిని బరదేశికిఁ
జనిమిటికిని నొక్కరీతి నిం పడియెడు నా
వనితను బుణ్యాంగన యని
ఘనుందురు కుంద... 55

దొరకైనఁ జెడకైనను
వెరవరి యిల్లాలికైన వేశ్యకునైనన్
గరిగరికతనము బాగుగఁ
గరుణాంబుధి కుంద... 56

మనుపాడి వెనుక లేదను
పెనుగొంటె గులాము నోరు పీతరి గుండె
యనితలఁచి ఘనుఁడు సత్యము
కనవలెరా కుంద... 57

మూలిక క్రియ కొందిగనదే
నాలిక సత్యంబుగలదె; నడిపినవాఁడే
యేలిక, వరమిచ్చినదే
వాలికరా కుంద... 58

పవిత్రము గోమాంసము
పరసతి తన తల్లి యనుచు భావించిన యా
నరుఁడు నరుఁడా లెండవ
కరిపరదుఁడె కుంద.... 59

కొండపలె పెనిమి టుండగ-
మిండని జవి మరగి కడలమీఱుచుదిరిగే
రండపు యమపురి జీల్తురు
కండలుగా కుంద... 60

పగలాడి చెంతనుండిన
మగవానికి నూకకుంద పున సయ్యెనా
తగు సకసమ్ముల నాడక
ఖగపతిబల కుంద... 61

పగలాడికి ముసలాతడు
మగడైతే వానిచింత ముకియింతంతా
జగదీశు డు తానెఱుగును
ఖగపతిబల కుంద... 62

సారములెవి సంసారికి
భారములెవి గోపురంపు బ్రతిమకు, టిప్పిన్
నారములెవి, గుడిసెకు బ్రా
కారములెవి కుంద... 63

పులినాకి విడుచుదైవము
గలనాటికి, దైర్ఘబలము గలుగని వేళం
గలహించి గొట్టె కఱచును
గలియుగమున గుంద... 64

పాండవు లిడుములఁ బడరే
మాండవ్యుడు కొటఁతబడడె మహిఁ బ్రాక్పత మె
వ్వండోపు మీజి చనుగ స
ఖండితయశ కుంద... 65

అంజన ధన మేఁ పలుకురు
రంజన గలదైన; మూఢురాలే యైనన్
గింజలు పడెఁ డీనాలరు.
గంజికి మఱి మంద... 66

పొగఁ ద్రాగని వాఁ బ్రతుకును
పొగ తంగా నిష్ఠలేని భూపతి బ్రతుకున్
మగఁడొల్లని సతి బ్రతుకును
సగము సుమీ మంద... 67

మాదని గేదెను రూపము
సారస్యముఁ గల్గు విధులు సముకహాటుకన్
వారిజగంధుల పూటలు
కారణమున మంద... 68

గుడిసెయు మంచము సంపద
విడియము పొగాకు రతికి వెంపరలాడే
పడఁతియు గల్గినఁ జలి యె
క్కడిదప్పా కుంద... 69

మనుజుఁడు నేర్పరియైతే
కొనవలెరా మంచి ముద్దు గుమ్మను లేదా
మునివృత్తినుండి మోక్షము
గనవలెరా మంద... 70

అప్పయిన దీసి తినవలెఁ
ఒప్పును వడికడాడు; వనమున భామామణులన్
మెప్పింపగ వలె; జలుమలె
కప్పఁగవలె మంద... 71

పండుగ పండుగ యండురు
పండుగ దినమేమి, వయసు పడుచుల ప్రక్కన్
పండిన దినమే పండుగ
ఖండిత యశ గుంద... 72

దినముల లోపల నుత్తమ
దినమే తద్దినము; నాటి తిండికి సరి యే
దినములను వెదకి చూచిన
గనమప్పా కుంది... 73

పప్పేపస బాపలకును
ఉప్పేపస రుచులకెల్ల, సువిదల కెల్లన్
గొప్పేపస; దంతములకు
గప్పేపస కుంద... 74

బట్టలుపస తులకలకును
గిట్టలుపస గుట్టములకు క్షితినాథులకుం
బొట్టలుపస, చెఱువులకును
గట్టలుపస కుంద... 75

మాటలు పస నియోగికి
గోటలు పస దొరలకెల్ల; ఘోటకములకున్
దాటులు పస ; బెబ్బులులకు
గాటులు పస ; కుంద... 76

వానలు పస పైరులకును ;
సానలు పస ప్రజములకు ; సమరంబులకున్
సేనలు పస ; మృగజాతికి
గానలు పస ; కుంద... 77

కొమ్ములు పస మదకరికిని
సొమ్ములు పస వారసతికి ; సుపతికి వాగ్ధా
టమ్ములు పస ; దొరతులకు
గమ్ములు పస ; కుంద... 78

పెన్నెం పస రాత్రులకును ;
వెన్నెలు పస సస్యములకు ; పెంపలరెడిన్
చన్నులు పస ; యువతికిని
పన్నులు పస ; కుంద..... 79

మీసము పస మగవారికి
వాసము పస యిండ్లకెల్ల ; పండితులకెల్లన్
వేసము పస ; బండ్లకు
గాసము పస ; కుంద... ... 80

పయ్యెద పస పడతోయికి;
వియ్యము పస పెండ్లికెల్ల ; విందులకెల్లన్
నెయ్యము పస ; నెఱలోతుకుఁ
గయ్యము పస ; కుంద..... 81

ఇంటికి పదిలము దీగము
వింటికిఁ బదిలము నారి ; విపరింపఁగా
జంటికి పదిలము రవికయు
గంటికి పదిలము రెప్ప ; కవి... 82

ఎడ్డెం కొడుకులు కొందరు
బిడ్డల పెరుమాళ్ళపేరఁ బిలువరి నేఁటే
యొడ్డారపుఁ బేరిడుదురు
గడ్డలు దిసఁ గుంద.... 83

నారాయణ యసి సుతునిం
జేర కజామిళుఁడు వేగ పిలిచిన ముక్తిం
జేరిచెఁగద హరినామము
గారవమునఁ గుండ... 84

చిత్తము శ్రీహరిపైఁ గిం
చిత్తును నిలుపఁగ లేని చెడుగుల మతియున్
మొత్తి యమభటులు పొడుతురు
కత్తులతోఁ గుంప... 85

తులసీపత్రముల హరిపద
జలజంబులు పూజసేయు సరసుల యుసుడూ
తలుచూచి యేమిసేయఁ
గలరపొ కుండ... 86

ముంతెడు చమురున హరి క
ర్పంత మనస్సిద్ధి దీప మసుదీన మీతువాఁ
డంతమునఁ జేరులక్ష్మీ
కాంతునిపురిఁ గుండ... 87

తలసుప పేసటనైసం
గలనైనన్ సగుచునైన గరుడధ్వజునిం
దలచిన వారలఁ జేరపు
కలుషంబులు కుండ... 88

తనమదిలోపల పరధ
తనయులలోఁ బెద్దవాని దలచినఁ బుణ్యం
బనయంబు పావనం బని
ఘను లండురు కుండ; 89

పశమినొక పూట నేకా
దశి దేపగ లుపవసించు ద్వాదశినొక పూ
టశనము గొను పుణ్యుడు తో
కశరణ్యుడు కుంద... 90

పరగడుపున సభలోపల
తరుణుల యొడ భుక్తమైనతరి నొక విడెమున్
దొరకని సరునకు సౌఖ్యము
కరువప్పా కుందపరపు కవిచౌడప్పా. 91

ఏపాటిదైనను ప్రక్కకు
దాపొక్కటి లేకపోతె తరమటురా యీ
పాపపు దినములు గడుపగ
కాపాడుము కుందవరపు కవిచౌడప్పా. 92

యతికి మరి బ్రహ్మచారికి
సతులితపుగ విధవముండ కశ్రంబునకున్
సతతము మైధునచింతయు
గతిదోపదు కుందపరపు కవిచౌడప్పా 93

ముదితచను మెత్తనయినను
యధికాక్షము మెత్తనయిన నాడిని దొరకున్
మది మెత్తనయిన రోతురు
గదరప్పా కుందవరపు కవిచౌడప్పా 94

అంభోజాక్షుల తోపల
రంభే కృశుచక్రనిది రాగంబులతో
గాంభీర్యమైన రాగము
కాంభోజే కుందపరపు కవిచౌడప్పా 95.

తలవెంట్రుక లందరురా
ఇలలో నిచ్చేటివారు యియ్యనివారో
మొలవెంట్రుక లందరురా
కలియుగమున కుందవరపు కవిచౌడప్పా! 96

లంజెయును బీజకాయయు
ముంజెయు బాల్యమునఁ జాలమోహము గొలుపున్
రంజన చెడి ముదిరిన వెను
కం జూడరు కుంద... 97

ప్రస్తావోచిత పద్యము
మెస్తే యెవఁడంబునఁ జడుపు మేదినిమీఁదన్
ప్రస్తుత పద్యము చదువుట
కస్తిగదా కుందవరపు కవిచౌడప్పా. 98

దొరగావలె ధర్మాత్ముఁడు
సిరిగావలెఁ బ్రజకుఁ బేదసీమల నెఱుగం
గురి గావలెఁ గులసతి సి
గ్గరికావలె కుందవరపు కవిచౌడప్పా. 99

వసతిఁగ వంపఁగఁ జనునో
నరుఁడోడలయి వేళ్ స్వాసమూతగ జనునో
బోరిఁబోరి పణపు సత్కృతుడు
కరుణాంబుధి కుందవరపు కవిచౌడప్పా. 100

కొట్టగవలెఁ బరపక్షుల
గట్టగవలె భూమి దానకర్ణుని వలెనే
పెట్టగవలె నిల రాజుడు
గట్టిడి యిడి కుందవరపు కవిచౌడప్పా. 101

పోలిపెద్ది వేంకటరాయకవి

వేణుగోపాల శతకము

పోలిపెద్ది వేంకట రాయకవి శతక వాఙ్మయ చరిత్రలో విశిష్ట స్థానము అలంకరించినవాడు. ఈతడు కార్వేటి సంస్థాన కవులలో ప్రముఖుడు. రాజాశ్రయము నొందినను స్వతంత్ర వ్యక్తిత్వముతో జీవించినవాడు. తిట్ట దండకము - లావణ్యశతకము - వేణుగోపాల శతకము వీతని ప్రశస్తకృతులు - దండక ప్రక్రియను దూషణోక్తి ప్రధానముగ రచించిన వారిలో వేంకటరాయకవి ప్రముఖుడు. వ్యక్తిగత ద్వేషమును క్రోధమును మూర్తీభవించుకొనిన దండకమిది. లావణ్య శతకము శృంగార ప్రధానమైనది. వేణుగోపాల శతకము నాటి అధిక్షేప శతకములలో తలమానికమైనది.. భక్తి నీతి అధిక్షేప గుణసమ్మిశితమైనను అధిక్షేప ప్రధానమై సమకాలిక వ్యవస్థకు, దర్పణము పట్టుచున్న కృతి ఇది.

కార్వేటి నగర సంస్థానమున వేంకటరాయ కవి సముచిత గౌరవస్థానము నొందియుండెను. ఏ అధికారుల పలన అనాదరము నొందెనో తెలియదు. కాని సంస్థానోద్యోగులను గూర్చి ఈ కవి పచించిన నీతులు అధిక్షేపములు నిరసన పూర్వకముగ నున్నవి. ప్రభువులు, అధికారులు మున్నగు వారి వర్తనము నీతిని గమనించి కొన్ని విశేషములను సామాన్యీకరించి ఈ అధిక్షేప శతకమును రచించెను. రాజులు - రాజోద్యోగులు - వారి వర్తనమును గూర్చి ప్రత్యేకముగ శతకము రచించిన వారిలో వేంకటరాయకవి ప్రముఖుడు. సంస్థాన వ్యవస్థను ప్రత్యేకించి చెప్పుటలో వేంకటరాయ కవి అధిక్షేప ధోరణి కూడా ప్రత్యేకముగ గమనింప దగినది. ప్రభువు నామమును గాని అధికారుల నామమునుగాని ఎచ్చటను పేర్కొనలేదు. ఒక వ్యక్తిపట్ల గల ద్వేషభావమును కూడ వ్యక్తీకరించ లేదు. అధికారుల వర్తనమును ప్రత్యక్షముగ పరిశీలించి లోకానుభవమునకు

వచ్చిన అంశములను సామాన్యీకరించి చెప్పిన ధోరణిని నిశితముగ పరిశీలించిన దానిలో వ్యక్తిగతముగ అనుభవించిన వైఖరి తొంగి చూచుచున్నది. వ్యక్తులను గాక వ్యవస్థనే విమర్శించుటలో వేంకటరాయకవి నిపుణతను చూపెను. ఈ కవి విమర్శకు గురియైన రాజోద్యోగులలో మీర్ బక్షి-మునష్టి-ఉమారు ముస్సాహిబు ముఖ్యులు - వీరి ప్రసక్తి వచ్చినపుడు వేంకటరాయకవి రాజనీతి విశేషముల నెన్నింటినో పేర్కొనెను. రాజు మంచివాడైనను, మంత్రి దుర్మంత్రవరుడైనను రాజ్యపాలన మస్తవ్యస్తమని కవి ఉదాహరించుట ప్రభువునకు సుబుద్ధియగు మంత్రి ఉండుట అవసరమని సూచించుట ఇట్టిదే. రాజ్యాధిపతి ఉదారస్వభావుడై అర్థిజనము నాదరించి సత్కరింప బూనినను మంత్రులు నాగసీమర వారికి దుర్బోధలొనర్చు చుందు రని వేంకటరాయకవి విమర్శించెను - రాజాస్థానములో వివిధ అధికారులను, కవిపండితులను గౌరవించని వేశ్యలను గూడ ఈ శతకకర్త ఒక సందర్భములో విమర్శించెను. పాలనచేసె భూపతి మంద కవి పండితులకు విద్వాంసులకు దాతలకు ప్రాణ సంకట మనియు రాజాస్థానములలో మూర్ఖులు చేరినచో ఈ స్థితి తప్పదనియు నాటి వ్యవస్థను తూలనాడెను - ఇటు వంటి పరిస్థితులలో రాజసేవయే ప్రమాదకరమని వేంకటరాయకవి భావించెను. కవి పండితుల నీసడించిన వారిని ముచ్చెలతో కొట్టి శిక్షింపవలయు నని ఈ కవి భావించెను. దొరపొమ్మనిన అవసరమునకు రానివారు, పరకాంతల నాసించు వారు; దాతను దీవించక వెడలిపోవు యాచకుడు మున్నగు వారును ఇట్టి శిక్షకు అర్హులని కవి అభిప్రాయము - వివిధ రంగములకు చెందిన వ్యక్తులు - దుర్వర్తనము మూర్తీభవించిన వారు - కపట యోగులు - అజ్ఞులు - ఆత్మాభిమాన విహీనులు - మందబుద్ధులు-ఉన్నత స్థానముల నధిష్ఠించిన మందమతులు మున్నగువారిని గూర్చియు ఈ కవి నిశిత విమర్శ గావించెను.

... సాంఘిక వ్యవస్థను పరిశీలించినపుడు కొన్ని కొన్ని అంశములను యుగ ధర్మములుగా కవి భావించుట గమనింపవలెను. వీనిలో వర్ణసాంకర్యము ప్రధానమైనది. లంద్రి మహ్మాచారి తనయుడు వారాహ్యుడు - తర్లి 'రామానుజమతస్థు రాయ' అను వర్ణ సాంకర్యమును గూర్చి కవి చమత్కరించెను. అనమర్థులున్న తత్స్థానము పొందుటకు కూడ కలియుగ ధర్మమే కారణమని కవి విమర్శించుట పరిశీలింప దగినది. కలియుగమున వేశ్యలకు గలిగిన ప్రాధాన్యమును

పురస్కరించుకొని కవి ఆడపుట్టువు అందును 'లంజె' గా నుండుట మేలని కవి భావించెను.

ఈ శతకమున గల కవి పండితుల గూర్చిన ప్రశంసలు విమర్శలు నాటి పరిస్థితులను వ్యక్త మొనర్చుచున్నవి. అరసికులైన రాజుల నాశ్రయించి వారికి కృతుల నొసగ కూడదని వేంకటరాయ కవి అనేక సందర్భములలో స్పష్ట మొనర్చెను. అది 'రోత' గలిగించు సర్విగని పరిహరింప దగినదనియు సూచించెను. కవి శాపానుగ్రహ శక్తియుక్తుడై యుండవలయునని వచించె నప్పుడు వేంకటరాయ కవికి వేములవాడ భీమకవి, అడిదము సూరకవి ప్రభృతులు మనోరంగమున నిలచి యుందురు. సుకవి ఆగ్రహమునకు గురియైన వ్యక్తి ఇంద్రుడైనను భిక్షమెత్త వలయుననియు అనుగ్రహమునకు పాత్రుడైనవాడు అతి దీనస్థితి నున్న పేదవాడైనను అందల మెక్కవలయునని కవి వాక్కున కంతటి శక్తి యుండవలయునని వేంకటరాయ కవి వచించెను. సుకవిత అజ్ఞునకు మోటువానికి పనికి రానిది-కవులు అజ్ఞానుల నాశ్రయించక చిత్ర ప్రబంధాదుల రచింప వలయునని ఉపదేశించెను కవులకీయ వలసిన సొమ్మెగీటు లోభుల నీ కవి నిశితముగ ఖండించెను.

అనేకాంశముల నొకచో చేర్చి విమర్శించుట పూర్వ శతక కర్తల అనుకరణ ధోరణి - ఈ శతకము నందును కనిపించును. రోత జుగుప్స కలిగించు సర్వి - ఉభయ భ్రష్టత్వము - పెద్దమ్మ విడిచి వేయు స్థానములు అధర్మ జీవనము, దుర్భర జీవనము, నడుమంత్రపుసిరి మొదలగు వానికి సంబంధించిన అంశము లిట్టివి.

చౌడప్ప 'పస' గల వివిధాంశములను ప్రత్యేకముగ పేర్కొనినట్లు ఈ కవి వీనిని ఒకచో చేర్చి విమర్శించెను. కవివరుల నవమానించుట, పంచాంగములు మోయుట ఇట్టివి. రాజ సన్మానము సంగీత సాహిత్యాభిరుచి- అగ్ర జన్మము- అనుకూలవతి యైన భార్య- మొదలగునవి భూతల స్వర్గ సుఖదాయకములని కవి వివరించెను. అలు గయ్యాళియైన కోడలు దొంగయైన పొరుగింట్ల వెంబడి తిరిగి గృహ కృత్యములు చెప్పి పట్టెడి చెల్లెలైన నున్నచో వాని జీవనము దుర్భరమని కవి వచించెను. సత్తు లేని ముత్తైద ముక్కు - పెద్దమ్మ

విడిచి చేయు స్నానమట ! వేశ్యాతనయు దయ్యకు పెట్టు తద్దినము ఉభయ భ్రష్టత్వము వంటి వట !

సామాన్య ధోరణిలో సాగిన నీతి బోధనలు-పూర్వ నీతి శాస్త్ర గ్రంథ శ్లోక భావములను స్ఫురింపజేయును. మద్యపాన మొనర్చువానితో స్నేహము-శాత్రవు నింట భోజనము- దేవ భూసుర వృత్తి అపహరణము మున్నగునవి పరిహరింప దగినవని కవి ఉపదేశించుట ఇట్టిది. సామాన్య వ్యక్తులకే కాక రాజులను సంబంధించిన నీతులను కవి కొన్నింటిని పేర్కొనెను. కవి లోకజ్ఞత వలన, రాజస్థానముతో సంచరించుట వలన వీనిని గ్రహించి యుండును. పరవధూ కాంక్షులను దయను అర్థము విడచిన సంపద్వ్యయమితిని లోకజ్ఞతను నిరూపించును.

సమకాలీన సామాజిక వ్యవస్థలోని వివిధ రంగములను కవి కన్నులకు కట్టినట్లు వర్ణించెను. జానపదులు - ప్రాకృత జనము-వివిధ వృత్తుల వారు-వారి వేషభాషలను వర్ణించెను-తెలగ-ఉప్పరి మున్నగు వృత్తుల వారి వర్ణన లిట్టివి.

వేంకటరాయ కవి వచించిన నీతులు- అధిక్షేపించిన అంశములు సరసము లైన ఉపమలతో సూక్తి ప్రాయములై శక్తి మంతములైనవి. దొంగమల్లెలు బోడి ముండకేల-వృద్ధ వేశ్యకు మంగళసూత్రమేల - వంటి పద్యపాదములిట్టివి. అధిక్షేప ధోరణి ప్రాయికముగ లలిత హాస్య చమత్కార స్ఫోరకమై యున్నది. ధనుకు పిన్నెన్న పై ధర్మ్యాయువుననే - రాదె పెండిలి సన్నెకల్లు దాప-అనునవి ఇట్టివి.

వైరి సమాసములు ప్రాకృత జన వ్యవహారము నందలి తద్భవ రూపములు ఈ శతకమున పెక్కుగలవు. గ్రామ పందుగ ఏదయి- వాసివేయు- రామార్థము - మున్నగునవి యిట్టివి. ఈ కాలము నాటికి సామాన్య పదములతో పాటు పరిపాలనా రంగమునకు చెందిన అన్య దేశ్యములు తెలుగులో బహుళముగ ప్రవేశించినవి. ఈ శతకమున మసబు - సుబా - సాహెబు - పరదేశి - సుబా పస్తాను - హార్లీ మొహర్లు - కరిండాను. తాజీతవాబును - మీర్ - బషీ దివాను మొదలగు పదములు గమనింప దగినవి.

వేణుగోపాల శతకము

శ్రీకరపాప రాజీప

దీనశరణ్య మహోగ్రపాప

కరరాజపరప భాస్కరకోటి సంకాశ

పవనభు గ్వరశాయి పరమపురుష

వేదవేద్యాసంతవిభప చతుర్భ.

భువనశోభనకీర్తి పుణ్యమూర్తి

వైకుంఠపట్టణవాస యోగానంద

విహగరాడ్వాహన విశ్వరూప

సంగభగాత్ర శ్రీరమణీకళత్ర

సద్గుణస్తోమ యదుకుల సార్వభౌమ

పురరిపువిఫాల మునిజన హృదయలోల

వేణుగోపాల భక్త సంత్రాణశీల 1

నిసుసదా హృత్కంజమున బాయకుంట నా

ప్రహ్లాదుపలెను నేర్పరినిగాను

ఏవేళ నిను భజియించుచుంటుట నా

ధ్రువచిత్తు డైనట్టి ధ్రువుడ గాను

సతతంబ నిన్ను సంస్తుతి చేయుచుంట నా

వే శిరంబుల సప్పవిభుడ గాను

నీ విశ్వరూపంబు సేవించుటకు వేయు

చక్షువుల్ గల్గు వాసప్రడ గాను

కిట్టివారల గృపజూచు టెచ్చగాను

దేవ నా పంటి దీనుని బ్రోవపలయు

మద... 2

శ్రీ రుక్మిణీ ముఖసారస మూర్ధాంత
సత్యభామా మనఃశ్శశి చకోర
జాంబవతీ కుచశైల కంధర మిత్ర
విందాను సుధాధరబింబకీర
భద్రావయోవన భద్రేభరాజ క
రిందాత్మజా చిదానందనిలయ
లక్షణాశృంగార వీక్షణకాసార
హంస సుదంతా గుణాపహార

సుందర కపోలవిబుధ సంస్తుత కృపాల
వాల ధృతశైల కాంచనపర్ణ చేల
మద...

భానుకోటి ప్రభా భాసుతంబగు వెల్గు
పరులు చూచినఁ గానఁబడని వెల్గు
గురు కృపచేఁ గాక గుత్తెఱుంగని వెల్గు
నమృతంపు పృష్టిచే నమరు వెల్గు
విద్యుల్లతాది పరివేష్టితంబగు వెల్గు
ఘననీల కాంతులఁగ్రక్కు వెల్గు
దశవిధ ప్రణవనాదములు గల్గిన వెల్గు
మౌనులెన్నఁగ రమ్యమైన వెల్గు
ఆది మధ్యాంతరహిత మైనట్టి వెల్గు
ఇట్టి వెల్గును సేవింపనట్టి చెట్టి
వారికే లభించు కైవల్యపదము
పద...

వేదంబులును నీవె వేదాంగములు నీవె
జలధులు నీవె భూజములు నీవె
క్రతువులు నీవె సద్వ్రతములు నీవె కో
విదఁడటంచన నీవె నదులు నీవె
కనకాద్రి నీవె యాకాశంబు నీవె ప
ద్మాప్త సోములు నీవె యగ్ని నీవె
అణురూపములు నీవె యవనీతలము నీవె
బ్రహ్మము నీవె గోపతియు నీవె

ఇట్టి నిను సన్నుతింప నేనెంతవాఁడ
గింకరుని జేసి ప్రోవు మకించనుండ
మద...

వేదాంత మనుచు బ్రహ్మాదు లెంచిన వెల్గు
నాదాంత సీమల నడరు వెలుగు
సాధుజనానంద సంపూర్ణమౌ వెల్గు
బోధకు నిలయమై పొసగు వెల్గు
ద్విదళాజ్ఞ మధ్యమం బుదయమౌ వెల్గు
సుషుమ్న నాళంబునఁజొచ్చు వెల్గు
చూడఁజూడఁగ మహాశోభితంబగు వెల్గు
నిఖిల జగంబుల నిండు వెల్గు

శతకోటి సారస హితుల మించిన వెల్గు
మేరువు శిఖరంబుమీఁది వెల్గు.
మద...

వేదాంత యుక్తులు విని లెండు నేర్చుక
వాఁగి నాతఁడు రాఁమోగి గాఁడు
కర్ణ లోలుఁడు త్రాగి కైపెక్కి లెచియుక
పోలినంతనె వాగ్రువేత్త గాఁడు

పట్టపురాజు చేపట్టి యుంచంగానె
గుడిసె వేటుకు దారి గుణము రాదు.
ముండపై వలపు రెండెఱుంగక మోవి
యానఁగానె జొల్లు తేనెగాదు.
కోఁతిపై నున్న సింగపుఁగొదమ కాదు
ఎంత చదివిన గులహీనుఁ డెచ్చుగాఁడు.
మద... 7

దండకమండలుధారులై కాషాయ
ములు ధరించిన దాస ముక్తిలేదు
భూతి గంపెడు పూసి పులిచర్మమును బూని
ముప్కమూసిన చాన ముక్తి లేదు
తిరుమణి పట్టెఁడు తీసి పట్టెలు తీర్చి
భుజము గాల్చిన చాన ముక్తిలేదు.
వాయువుల్ బంధించి ధీయుక్తి యలయుఁగ
న్మాత వేసిన దాన ముక్తిలేదు.

గురుపదాంబుజముల భక్తి కుదిరి తమ్ముఁ
దా యెఱుంగక ముక్తి లేదీ మహి పయి.
మద... 8

చారిత్ర్యమనెడు భూధరచయంబులు గూల్చి
హరి నీదు భక్తి పక్షాయుధంబు
అజ్ఞానమనెడు గాఢాంధకార మణంప
నీదు సపర్య భానూపయంబు
ఘోరమౌ దుష్కృలాంభోరాశి నింకింపఁ
గా నీదు సేవ పవాసలంబు
చపలం బనెడు కోగసమితిని మాన్ప న
జ్ఞాక్ష నీ స్మరణ మివ్వౌషధంబు

వెన్నయుండియు నేతికి వెడకి నటులు
పరులవేడితి నీ మహా త్తెఱుగ లేక
నుద... 9

సూక్ష్మపానము చేసి సొక్కినవేళ సా
మిత ధారణము చేసి మెలగినవేళ
బడలిక పైనంబు నడచివచ్చిన వేళ
సుఖమంచి హాయని సొక్కువేళ
ఒంటరిగా జీకటింట నుండినవేళ
నలుకతో బవళించు సట్టివేళ
దెఱుగొప్ప మనమున దిగులు చెందినవేళ
భ క్తి గన్నట్టి విర క్తివేళ

లభ్యభావంబు జూడ సలక్షణముగ
బండు వెన్నెల గతిఁ గానబడును ముక్తి
మద... 10

ఱగ్రజన్మము తీరమందు వాసంబును
వితరణము ననుభవించు నేర్పు
సంగీత సాహిత్య సంపన్నతయు మతి
రసికత బంధు సంరక్షణంబు
ననుకూలమైన చక్కని భార్య రాజ స
న్మానంబు ప్రఖ్యాతి మానుషంబు
సౌందర్యమతి పృథఃక్తి విలాసంబు
జ్ఞానంబు నీ పదధ్యాన నిష్ఠ

ఈర్ష్యయును గర్వ మ త్సరంబున్న నరుడు
భూతలస్వర్గ ముపయుక్తుడు బొందుచుండు.
మద... 11

అబ్బ మే లోభ్వ లేనట్టివాఁడైనపు
మోహంబుగల తల్లి మూఁగదైన
ఆలు రాకాసైన నల్లుఁ డనాధైనఁ
గూఁతు పెపు అంకుఁబోతుదైనఁ
గొడుకు తుంపుడుకైనఁ గోడలు దొంగైనఁ
దనకు సాధ్యుఁడుగాని తమ్ముఁడైన
గృహకృత్యములు పొరుగిండ్ల వెంబడిఁ బోయి
చెప్పి యేడ్చెడు చెడ్డ చెల్లి లైన

నరుని ఖేదంబు పర్ణింపఁ దరము గాదు
అంతటను సన్యసించుట యైన మేలు.
మద... 12

అఖవ చెవుల కేల యరిది వ్రజపుఁ గమ్మ
లూరి తొతుకు విటుం డుండ నేల
గ్రుడ్డి కంటికి మంచి గొప్ప యద్దం బేల
సరవి గుడిసెకు బల్ చాంది నేల
ఊరఁబంచులకుఁ బన్నీరు గందం బేల
బఱెరున కల పీణపాటు లేల
కుక్కపోతుకు జరీ కుచ్చుల జీనేల
పూఁటకూళ్ళమ్మకుఁ బుణ్యమేల

తనకు గతిలేక యొకఁ డిచ్చు తటిని వారి
మతులు చెడిపెడి రండకుఁ గ్రతువు లేల.
మద. 13

అలకాధిపతినేస్త మైనప్పటికిని బా
లేండు మౌళికి బిచ్చమెత్త వలసెఁ
గమలా సనున కెంత కరుణ రా నడచిఁ
గలహాసల్లకుఁ దూటి కాఢలేమి

క్షీరాబ్ధి లంకలో జేరినప్పటికైనఁ
గొంగతిండికి నత్త గుల్లలేను.
పరగ సాహేబ సుబాయెల్ల నేలిన
బేగంబులకుఁ గుట్టు ప్రోగులేను

ఒకరి కుండె నటంచు మే లోర్వ లేక
నేడ్వఁగ రాదు తన ప్రాప్తి నెన్న పలయు
మద. 14

అల్పునిఁ జేర్చిన నధిక ప్రసంగియో
ముద్దు చేసినఁ గుక్క మూతినాకు
గోళ్ళ సాఁకినఁ బొంత కుండలో విషించుఁ
గొద్దితొత్తుల పొందు రద్ది కీడ్చు
గూబలు ప్రాలినఁ గొంప నాశముఁ జేయుఁ
జన వియ్యఁగా నాలు చంక కెక్కుఁ
బలుపతో సరసంబు ప్రాణ హాని యొనర్చు.
దుష్టుఁడు మంత్రియై దొరను జెఱుచుఁ

కనక సీవెల్గి జాగరూకతను ప్రజలఁ
బాలనముఁ జేయు టది రాజ పద్ధతి యగు.
మద. 15

అవ నీశ్వరుఁడు మందుఁడైన నర్థుల కియ్యఁ
బద్దని యొద్ది దివాసు చెప్పు
మునిషి యొకడు చెప్పు మొనసి బంధిచెప్పుఁ
దరువాత నా మజుందారు చెప్పుఁ
దల ద్రిప్పుచుఁ శిరస్తా చెప్పు వెంటనే
కేలు మొగిచ్చి పకీలు చెప్పు.
దేశ పాండ్యా తాసు దీసి పరోసని చెప్పు
మొసరద్ది చెవిలోన మొఱిగి చెప్పు

యశము గోరిన దొర కొడుకైన వాడు
ఇన్ని చెప్పులు కడఁ బ్రోసి యియ్య వలయు-
మద... 16

ఆత్మగాని యోగి కద్వైతములు మెండు
నెఱ బింకులాఁడికి నిష్ఠ మెండు
పాలు పిండని గొడ్డు బట్టె కీఁతలు మెండు.
కల్ల పసిండికిఁ గాంతి మెండు.
గెలువని రాజుకు బలుగచ్చులును మెండు
వంధ్యకు భర్తపై వలపు మెండు.
దబ్బరపాటికుఁ దలద్రిప్పుటలు మెండు
రోగపుఁ దొత్తు మెఱుంగు మెండు

వండ లేనమ్మకు వగపులు మెండు
కూటికియ్యని విటకాని కోర్కె మెండు
మాచకమ్మకు మనసున మరులు మెండు
మద. 17

ఆలిని వంచుకోఁజాలక తగవర్ణ
బ్రతిమాలుకొనువాని బ్రతుకు రోఁత
నర్తనాంగనల వెన్కసు జేరి తాళములో
వాయించువాని జీవనము రోఁత
ప్యభిచరించెడి వారపనిత గర్భంబుఁ
బురుషత్వము పహించి పుట్టరోఁత
బంధుకోటికి సరిపడని దుర్వ్యుత్తిని
బడియున్న మనుజుని బడత రోఁత

అరసికుండైన సరపతి నాశ్రయించి
కృతులొనర్చెడి కవినెత్తి గీఁత రోఁత
మధ, 18

ఆస్థానమందు విద్వాంసులకు లేచి
మ్రొక్కి వేయని వార మోహనులసు
దల గొఱిగించి మెత్తని సున్నముసు బూసి
బొగ్గు గంపమ్ము బొట్టమర్చి
చెప్పులు మెడఁగట్టి చింపిచేటలఁగొట్టి
గాడిదపైఁబెట్టి కాల మెట్టి
తటుకునఁ గ్రామ ప్రదక్షిణం బొనరించి
నిల్చినచోటఁ బేణ్ణీళ్ళు చల్లి

విప్రదూషకులను దానివెంట నిచ్చి
సాగ సంపిరచవలయుసు శునకు పురికి.
మద. 19

పెట్టనేరని రండ పెక్కు నీతులఁ బెద్ద
గొడ్రాలిముండసు గొంతు పెద్ద
డబ్బురాని వకీలు తంబంబు కడుఁబెద్ద
రిక్తుని మనసు కోరికలు పెద్ద
అల్ప విద్వాంసుండు నాక్షేపకుఁ బెద్ద
మూర్ఖచిత్తుఁడుఁ గోపమునసుఁ బెద్ద
గుడ్డి గుఱ్ఱపు తట్టి గుగ్గిళ్ళ తినఁ బెద్ద
పెలయునాఁబోతు కండలసు బెద్ద

మధ్వవైష్ణవుసకు నామసులు పెద్ద
కాసునిచ్చని విటకాని గాసి పెద్ద-
మద. 20

ఈకడిగె ముల్తికి జోడు శాలుపల్తి
కురుబ గడ్డికి జరీ కోక లిస్తి
కడియాలు కుమ్మర కనికికి డబ్బిస్తి
పోగులు గోసఁగి పోలి కిస్తి

పోచిలు చాకలి పుల్లిచేతుల పేస్తి
దాని తల్లికి నూఱు దారపోస్తి
దాసరచ్చికి దేవతార్చన లమ్మొస్తి
గుట్టాన్ని ఉప్పరకొండి కిస్తి
ననుచు పాత్ర మపాత్రము సనక యిచ్చి
చెప్పుకొందురు మూఢులు సిగ్గులేక.
మద. 21

ఈనె గాండ్లంటరో యీండ్ల బైశారసు
శెన్నంగి సుద్దులు సెప్పలేరు.
యేదగాండ్లంటకో యీండ్లింట పొగలెల్ల
గొర్రాల బిగ్గెన గొనుగుతారు.
కయిత గాండ్లంటరో కాల్పంగటించుక
చిన్నచ్చరము పేరు చెప్పలేరు,
వాసిపేలంట తకూసగా తొమ్మున
దప్పాట యేసుక తట్టలేరు.

ఆనుచు విప్రోత్తములఁ గన్న యట్టిపేళ
మోటమానవు లనియెడిమాట లిట్లు.
మద. 22

ఉండి యియ్యని లోభి రండకొంపను శ్రాద్ధ
మైననేమి శుభంబు లైననేమి
చండాలు వాకిట పండుకొన్నది యంబ
లైస నే మతి రసాలైననేమి
మాచకమ్మ సమర్త మఖపుబ్బ హస్తచి
త్తయిన నేమి పుసర్వాసైన నేమి
కులనాశకుండగు కొడుకు దీర్ఘాయు వై
యుండిన నేమి లేకున్న నేమి.

బవరమున జొచ్చి పొదువని బంటుచేతి
దాయుధంబైన నేమి తెడ్డయిన నేమి.
మద... 23

ఎసుపోతువానపు జంకునా యింతైన
వెలహెచ్చుగల తేజివెఱచుగాక
జెట్టిమల్లుండు గుంజిళ్ళకు వెఱచునా
పిన్నబాలుడు మతి వెఱచుగాక
గడుసైన పెసుమొద్దు గాలికి వెఱచునా
విరుగగాచినబ్రహ్మను వెఱచుగాక
అంకుముండ బజారురచ్చకు వెఱచునా
వీరపతివ్రత వెఱచుగాక.

ఘనతగల్గిన దొరబిడ్డ గాక సుకవి
నోటితిట్లకు వెఱచునా మోటువాడు.
మద... 24

ఏదంబులపు మంగలెకడే బగునేటు
ప్రశ్న సెప్పెపు మాల పాపిగాడు
కయితముల్ సెప్పబోగము చినెంకడె సరి
సంగీత యిద్దెకు సాకలెల్లి
చాత్రపురండాల సాతానంతమ్మ
సిందులు ద్రొక్క దాసిరి పెదక్క
యాళి గొటుసు కోమటిదేశమే సరి
మతిరతాలపు మాఱుమనుము లచ్చి

అనుచుమూర్ఖాళి యీరీతి నరుదినంబు
భూతలమున పచింపరే నీతి లేక
భుధన... 25

బంటి జండెము ద్వాదశోర్ధ్వ పుండ్రంబులు
సమరిస పసపు కృష్ణాజినంబు
దండంబు గోచి కమండలు పక్ష మా
లిక పుస్తకంబు పాచుకలు గొడుగు
దర్భ మౌంజీ పవిత్రము గోముఖముకొన
చెవిలోనఁదగు తులసీదళంబు
వేదమంత్రములు వినోదమౌ నపరంజి
పడగ కుండలముల పంచశిఖల

తో నరుగు దెంచి బలిని భూదాన మడిగి
తెచ్చి సురపతి కిచ్చితి విచ్చతోడ.
మద. 28

కనుముక్కుతీరు చక్కనికాంతి పొందిన
శుభలక్షణంబులు సూక్ష్మబుద్ధి
ఘనత వివేక విక్రమము బాంధవ్య వి
మర్శ విలాసంబు మానుషంబు
సరస వాచాలత సాహసంబొకవేళ
విద్యా విచక్షత విప్రపూజ
వితరణగుణము భూపతియంచు భయభక్తి
నీతియు సర్వంబు నేర్చునోప్ప
స్నాన సంధ్యాద్యనుష్ఠాన సంపన్నత
గాంభీర్యము పరోపకారచింత

గలుగు మంత్రిని జేర్చుకో గలుగు దొరకుఁ
గీర్తిసౌఖ్యము సకల దిగ్విజయము సిరి
గలుగుచుండును దోషము ల్దొలగుచుండు.
మద... 27

కన్నె నిచ్చినవాని గబ్బమిచ్చిన వాని
సొంపుగా నింపుగా జూడపలయు
అన్నమిచ్చిన వాని నాచరించిన వాని
తాతగా దండ్రిగా దలపపలయు
విద్యనేర్పినవాని వెలుపుదీర్చినవాని
గురునిగా హరునిగా నెఱుగపలయు
కొల్వు గాచినవాని గూర్మి చూపినవాని
సుతునిగా హితునిగా జూడపలయు

ఇట్టి వారలపైన ప్రేమ పెట్టుకోక
కసరు పుట్టిన మనుజుండు గనడు కీర్తి.
పద... 28

కలకొద్దిలోపల గరుణతో మన్నించి
యిచ్చిన వారి దీవించవలయు
సిరిచేతమత్తుడై పరువెలుంగని లోభి
దేవెను బెళ్ళున దిట్టవలయు
దిట్టిన యప్పుడే చెలసిఖేదము నొంది
యింద్రుడై నను బిచ్చమెత్తవలయు.
దీవించినను జాలదీర్ఘాయువొంది బీ
దేనియు సందలం బెక్క వలయు

నట్టియాతడు సుకవి నానట్టి యతని
గవియనగ నేల కవిమూలలాకి గాడే.
పద. 29

కొండసిగల్ తలగుడ్డలు పాకోప్ప
చలువపస్త్రములు బొజ్జలకార్ను
కాసెకోకలు గంపెడేసి జండెములును
దలవార్లు జలతాడు డాలువార్లు

సన్నపు తిరుచూర్ణ చారలు కట్నాలు
జొల్లుపీడెమ్ములు పల్లెవాట్లు
దాడీలు వెదురాకు తరహా సొగసుకోర్లు
నంతకు దొరగార్లటంచు బేర్లు

సమరమున జొచ్చి తొమ్మిగాయముల కోర్చి
శాత్రవుల ద్రుంచనేరని క్షత్రియులకు
నేలకాల్పన యీ పట్టి యెమ్మెలెల్ల.
మద... 30

కోమటి యత్యంత శ్రామము గోరును
ధారుణి క్షితిపతి ధనము గోరు
ధరఁగరణము గ్రాపుదండుగ గోరును
జంబుకం బేవేళ శపముగోరు
కుజనుఁడౌ వైద్యుండు ప్రజకు రోగముగోరు
సామాన్యవిప్రుండు చావుగోరు
అతిజారులగు వార లమవస గోరుమ
రాఁబోతుపేదల యశము గోరుఁ

గాఁపువానికి గ్రామాధికారమైన
దేవభూసురవృత్తులు దీయఁగోరు...
ఎద... 31

కండ చక్కెర పానకముఁ బోసిపెంచిన
ముష్టిచెట్టుకుఁ దీపుపుట్టబోదు.
పాలమున్నీటి లోపల ముంచికడగినఁ
గాకి తొక్కకుఁ దెల్లుగలుగఁబోదు
పన్నీరు గంధంబు పట్టించి విసిరినఁ
దేలుకొండి విషంబు తీయఁబోదు.
పెసరు బద్దలు చుట్టు వేసి బిగించినఁ
గుక్కలోఁకపు వంక కుదురబోదు.

మంచి మాటల నెంత బోధించి చెప్పగ
మడియరండకు విగుణంబు విడుపబోదు.
మద... 32

ఖేద మోదంబుల భేదంబు తెలియక
గోలనై కడపితిఁ గొన్ననాళ్లు
పరకామినుల కాసపడి పాప మెఱుఁగక
కొమరు ప్రాయంబునఁ గొన్ననాళ్ళు
ఉదరపోషణమున కుర్వీశులను వేడి
కొదవచేఁ గుంచుఁ గొన్ననాళ్ళు
ఘోరమైనట్టి సంసార సాగర మీఁదు
కొనుచుఁ బామరముచేఁ గొన్ననాళ్లు
జన్మమెత్తుట మొదలు నీ సరణిఁ గడచె
నెటులు గృపఁ జూచెదో గతంబెంచఁబోకు.
మద... 33

గజముపై చౌడోలు గాడిద కెత్తితే
మోయునా పడవేసి కూయుఁగాక
చిలుక పంజరములోపల గూబ నుంచితే
పలుకునా భయపెట్టి యులుకుఁ గాక
కుక్క నందలములోఁ గూర్చుండఁ బెట్టిలే
కూర్చుండునా తోళ్లు కొఱుకుఁ గాక
ధర్మకార్యములలో దరిబేసి నుంచితే
యిచ్చునా తన్నుక చచ్చుఁ గాక
చెడి బ్రతికినట్టి శుంఠను జేర్చుకొనిన
పాడు చెడు నుంచుకొన్న భూపతియుఁ జెడును
మద... 34

గోవుల నటువంగఁ గోసి పండుక తిపు
వారలు నైశ్వర్యవంతు లైరి
మానాభిమానముల్ మాని పర్తించు గు
లాములు గౌరవధాము లైరి
అక్షరం బెఱుగని యాకార పుష్టిచే
వర్ణ సంకరులు విధ్వాంసులైరి
బాజారి అంకుఁ బంచాయతీ చెప్పు
ప్రాఁత లంజెలు వీరమాత లైరి

అహహ! కలియుగ ధర్మ మేమనఁగ పచ్చు
నన్నిటికి నోర్చి యూరక యుండపలయు
మద... 35

చచువుచుండెడివేళ సభలోనఁ గూర్చుండి
దున్నపోతుల కొడుకెన్నఁ దప్పు
విద్యాధికుల కిచ్చు వేళడ్డుపడి మాల
ధగిడీల కొడుకు వద్దనుచుఁ జెప్పు
ధన మెక్కుడుగఁ గూర్చి తినలేక యేడ్చెడి
పెనులుబ్ధుఁ డర్థుల గనిన తొప్పు
బిరుదు గల్గిన యింటఁ బెరిగినఁ గొణతంబు
విప్పినంతనె కుక్క వెచకుఁ జెప్పు

రాజసభలంచుఁ బండిత రత్నములనుఁ
జనులు చెబుచును నొక్కొక్క పాపి నరుఁడు
మద... 36

జన్మిరోగికి బట్టెజున్ను వేసినయట్లు
పిల్లినెత్తిని వెన్నఁ బెట్టినట్లు
పుట్టపోతుకు నెయ్యికూడు పేసినయట్లు
చెడ్డజాలకి విద్య చెప్పినట్లు

సాతాని సుమట విభూతి రాసినయట్లు
గూబ దృష్టికి దివ్వె గూడిసట్లు
ధన పిశాచికి సుదర్శనము గన్పడినట్లు
చలిచీమలకు ప్రుగ్గు చల్లినట్లు

సురభి బదనిక పాముకుఁ జూపిసట్లు
దుష్టునకు నీతి వెగటుగాఁ దోఁచునట్లు
మద... 87

తండ్రి మధ్వాచారి తనయు డారాధ్యుండు
తల్లి రామాజ్ఞ మతస్థురాలు
తనది కూచిమతంబు తమ్ముఁడు బౌద్ధుండు
సర్వేశ్వర మతంబు సడ్డకునిది
ఆలు కోమటిజాతి దక్క జంగమురాలు
బావగారిది లింగబలిజకులము

ఆఁడుబిడ్డ సుకారి యల్లుఁడు పింజారి
మఱదలు కోడలు మారువాడి

గలియుగమ్మున వర్ణసంకరము ప్రబలి
యుత్తమకులంబు లొక మూల నొత్తిగిల్లె.
మద... 88

తల్లి అంకునఁ దండ్రి ధనము పోయినయట్లు
మూలనిక్షేపంబు మునిఁగినట్లు
కూఁతురి ముడుపెల్లఁ గొల్లవోయినయట్లు
కాణాచివల్లెలు కాలినట్లు
తన యాలి గడనెల్ల దండుగ కైనట్లు
దండ్రి తద్దిన మేమొ తప్పినట్లు
చెల్లెపైఁ బడి దొంగ చెఱచిపోయిన యట్లు
కొడుకునప్పుడు తలగొట్టినట్లు

దిగులుపడి మూచి మూర్ఛిల్లి తెప్పుంల్లి
కవుల కియ్యంగ వద్దని కన్ను మీటు
మద... 39

దూదేకుల హుసేను దొమ్మరి గోపాలు
పట్రి మంగఁడు గాండ్ల బాలిగాడు
బయశేనినాగఁడు పటసారె నారాయఁ
డగపుడి లచ్చిగాఁ డా ముసుండు
చాకలిమల్లఁడు సాతాని తిరుమల
గొల్లకాటడు బెస్త గుర్విగాడు
కోమటి శంభుడు కుమ్మరె చెంగడు
మంగ లెల్లడు బోయ సింగ డొకడు

కన్నవారెల్లఁ బండితుల్ కవులుఁ గాగ
వేదశాస్త్రంబు లేదను విప్రుఁడేడ
మద... 40

దొరవద్ద నెంత చౌదరి యైన దన మన్వి
తాఁజెప్పఁ గార్య సాధకము లేదు
రంభైన తన శరీరముఁ గరంబుల
దా బిగించిన సుఖ తరము లేదు
తగవులో నాపురందరుఁ డైనఁ దన ప్రజ్ఞ
తాఁజెప్పుకొనినఁ బెత్తనము లేదు
తాఁజేయు పుణ్య మింతని యొరులతోఁ జెప్ప
బ్రహ్మ దేపునికైన ఫలము లేదు

గనుక నివి యెల్ల నొరులచేఁ గాని భువిని
రమమ శక్తిని మంత్ర తంత్రములు లేవు
మప... 41

దొర సొమ్ముఁదిని కార్య సరణి వచ్చిన వేళఁ
బాటిపోఁ జూచిన బంటువాని
నగ్నిసాక్షిగను బెండ్లాడిన తన యింతి
నేలక పరకాంత నెనయు వానిఁ
గబ్బము ల్చేయు సత్కవిజనాళికిఁ గల్గి
నంతలో నే మియ్య నట్టివాని
నిచ్చిన దీవెన లియ్యక యత్యాశ
తోనేఁగు యాచకుండైన వాని
గట్టి ముచ్చెలతోఁ బట్టి కొట్టి విఱుగ
గట్టి పంపించ వలయునుఁ గాలు పురికి
మద... 42

నంబి కవిత్వంబు తంబళ జోస్యంబు
వలనొప్పు కోమటి వైష్ణవంబు
పరుసనే యుప్పరివాని సన్న్యాసంబు
తరువాత శూద్ర సంతర్పణంబు
రజకుని గానంబు రండా ప్రభుత్వంబు
వెలయఁగా వెలమల వితరణంబు
సానిపండితశాస్త్ర వాదము వేశ్య
తనయుఁడబ్బకుఁబెట్టు తద్దినంబు
నుభయ భ్రష్టత్వములు గాన నుర్వితోన
రాజసభలందు నెన్నగా రాదుగదర
మద... 43

సత్తులేకుండిన ముత్తైదు ముక్కందు
మూల లందును బుత్రీల సొంపు
మద్యపక్వ స్థల మందుఁ గిన్నెఁ బేమిటు
సతనిచేఁ గుమ్మరి యావ మందుఁ

కాటుక పొగయందుఁ గాళ్ళ చప్పుడు నందు
దొమ్మరి వాయించు డోలు నందు
దీపము లేసట్టి దివ్వెకంబము నందు
మార్జాల ముఖమందు మాంసమందు
ముదముతో సంతతము నీదు పదినెగారు
విడిచి చేసుక వీరిని విడువకుండు
మద... 44

వంచాంగములు మోసి ఒడవాతనముఁ జేసి
పల్లె కూటము చెప్పి పసులఁ గాచి
హీనవృత్తిని బిచ్చమెత్తి గోడలు దాఁటి
ముష్టి కూళ్ళకుఁ బోయి మొత్తులఁబడి
విస్తళ్ళుగుట్టి కోవెల నంబి వాకిటఁ
గసవూడ్చి లంజెల కాళ్ళు పిసికి
కన్న తొత్తులఁ దమ కళ్ళెత్తి చూడక
యాలు బిడ్డలఁ బరులంటఁ జేయు
నిట్టి దేబెకు సిరి గల్గెనేని వాఁడు
కవివరుల దూఱు బంధు చర్గములఁ గేరు.
మద... 45

పతికి మోహము లేని సతి యవ్వనం బేల
పరిమళింపని సుమ ప్రచయ మేల
పండిత కవివర్య లుంచని సభ యేల
శశి లేని నక్షత్ర సమితి యేల
పుత్ర సంపద లేని పురుషుని కలి మేల
కలహంసములు లేని కొలను వేల
పరపీకరవ మొకించుక లేని వన మేల
రాజు పాలింపని రాజ్య మేల

రవి వికసనంబ లేకట్టి చిటసమేల
ధైర్య మొదవని వస్తాపు తనమదేల
మద... 46

పరకాంతపై నాసపడెడి మానవులకు
నగుబాటు, మనమున తగని దిగులు
ఇగడువిరుద్ధంబు నాచారహీనత
చేసొమ్ముపోవుట, సిగ్గుచెడుట
యపకీర్తి బంధుజనాళి దూషించుట
నీతియుదొలగుట నిద్రచెడుట
పరలోకహాని లంపటనొందు మూర్ఖుట
పరువుచప్పుట దేహబలము చెడుట
తనయాలి చేతిపోటుసఁ గృశించుట దాని
పరుషు గన్గొనిన జీవంబుతెగుట
ముజ్జగము లేలు నా విరాణ్మూర్తి కయినఁ
గాని దుర్వ్యాప్తి దగదెంత వానికైన
మద... 47

పరదళంబులఁగాంచి భయముచే నుడికిన
రాజుగాడతడు గోరాజు గాని
ధర్మంబులకు విఘాతముసేయ మంత్రిశే
ఖరుడు గాడతడు సంకరుడు గాని
విద్వాప్రసంగము ల్వీను రసజ్ఞులు లేక
ప్రాజ్ఞుల సభ గామ రచ్చ గాని
పతితోడ కలహించి పడుకొని యేడ్చెవి
చాయ గా దవి యెచ్చి తేలు గాని
శాస్త్రములు మించినట్టి యాచారమైన
నిష్ఠ గానేరడట పెనుడెబ్బగాని
మద... 48

పానంబు జూదంబు పరసతిపై బాళి
ధనకాంక్ష మోహంబు తగనియాస
యనుదినంబును వేఁట యధిక నిద్రసుగొంట
పేదఱికంబును బిఱికితనము
నతిలోభమును మందమతి హెచ్చుకోపము
నమిత వాచాలత యన్యృతములును
ఖండితం బాడుట గర్వంబు సంధ్యల
వేళలఁబయనంబు విప్రనింద

యా ప్రజనముల దూఱుట నసురు తిండి
మానవేంద్రుల పదవికి హాను లిమియ
పద... 49

పాలనలేని భూపతియైన నతని ద
గ్గెరనుండు మంత్రి ధగ్ధీయునైన
చెవిటి రాయసమైన సేవకుఁ డౌడైన
వారసుగాఁడు దివాను నయిన
పరుస బక్షీ చిత్తవైకల్యుఁ డయినను
గడుదీర్ఘ పృత్తి వకాల జ్ఞైన
కోశపాలకునకును గుండేటి తెపుపైన
సుగ్రాణగాని కత్యుగ్రమైన

దాతలను మోస మచటి విద్వాంసులకును
బ్రాణసంకట మా భూమిఁ బ్రజలుఁగీడు
పుర... 50

సీసుగందపు మోము పిల్లి మీసంబులు
కట్టెశరీరంబు కాకినలుపు
ఆర్చుకన్నులు వెన్నునంటిన యుదరంబు
నుఱుగు కాసుచు నుండు నోడుకంపు

చెయిచెయ్యి దిగరాచి చెక్కిళ్ళురుద్దుట
దవుడల సొట్ట పాదముల మిట్ట
ఒకరిని జూచి మేలోర్వ లే కేఁచ్చట
దౌర్భాగ్యగుణములు తగని యాశ
ఇట్టి యవలక్షణపు మంత్రి నేర్పరింప
దొరల కపకీర్తి దెచ్చు నా దుర్జనుండు
మద... 51

పూబొదలో దాఁగియున్న పులియున్నరీతిని
మొగిలిరేకుల ముండ్లు మొలచి నట్లు
నందవనములో నాగుఁబామున్నట్లు
చందురునకు నల్ప చెంది నట్లు
సొగసుక త్తెకుఁజడ్డ తెగులు కల్గిన యట్లు
మృగనాభిలో ఁబుప్పి తగిలి నట్లు
జలధిలో బెద్దక్క సంభవం బై నట్లు
కమలాప్తునకు శని గల్గినట్లు
పద్మరాగమునకు ఁబటల మేర్పడినట్లు
బుగ్గవాకిట ఁజెట్టు పుట్టి నట్లు
ధర్మవిదులై న రాజసంస్థానములను
జేరు నొక్కొక్క చీవాట్లమారి పంత
మద... 52

పై మాటలాకలష పలుకంగను సరా య
హంకారవర్తన మణఁగ పలయు
అణఁపజాలక కానలంచుఁబోఁగ సరా
యెటుకదెల్పెడి మూర్తి దొరక వలయు
దొరకినాఁడని వేడ్క నరయఁగనే సరా
గురుపసంబుల భక్తి కుదుర పలయు

కుదిరె నం చని యూరకుండఁగానే సరా
పాయకాత్మను బాటి సేయవలయు
చేసినను కాదు పాచిని దోసి శుద్ధ
గంగనె త్తిన యటము క్రి గాంచపలయు
మద... 53

భట్టరాచార్యుల బట్టలు కాగానె
మడిగట్టుకొను పట్టుమడత లౌనె
అలరాచకూతురు నధరంబు కాగానె
తేనె ఁజిల్కునె యనుపాన మునకు
అల్ల యేలేశ్వరోపాధ్యాయు బుట్టండు
రాచూరిపెద్ద ఫిరఁగి యౌనె
అల తాళ్ళపాక చిన్నన్న రోమము లైన
దంబుఱ దండెకుఁ దంతులౌనె
హుంకరించిన నెటువంటి మంకునైనఁ
దిట్టవలయును గవులకు దిట్టమిదియె
మద... 54

బడవాకు ఁబ్రతియెన్న బహుమతు లేనూరు
ఁకవాయి కొక యూరధర్మచే
పడుపు తొత్తుకు మేలు పొజులక్కమ్మలు
తాటాకు దుద్దులు తల్లిచెపుల
దండె దాసర్లకు ఁదాజీతవాజము
కవివరులకుఁగన్నగాని మస్సు
బైనీని సుద్దికి బారిశాలువ జోడు
విద్వాంసులకు బేడ వెలితిగుడ్డ
ఘనము నీచం బెఱుంగక కలియుగమున
సవని సడుతురు మూఢులైసట్టి దొరలు
మద... 55

మంగల కత్తిపై సంగవేసిన యట్లు
కోడెత్రాచును ముద్దు లాడి నట్లు
కొఱివితో నడునెత్తి గోకి సట్టినిస
పులితోడ సాముకుఁబూనినట్లు
వెదసింగమును బాల సదలించికొని నట్లు
మినుకు పజ్రపు రవమింగ్రినట్లు
కొత్తిమీదను గొంతు కూర్చుండు కొని నట్లు
నూతిపైఁ బసిబిడ్డ నునిచి నట్లు.

క్ష్మాతలేంద్రులసేవ కష్టంబు వార
లిచ్చి రని గర్వమున నిక్క యెగురరాదు
మద... 56

మకరందపానంబు మధుకరాళికిఁగాక
జోటీగఁ చవి గని జుఱగలదె
హరిపదాబ్జధ్యాన మమనస్కులకుఁగాక
చెనఁటిసద్భక్తితో ఁజేయగలడె.
కవితా రసజ్ఞత సువివేకులకుఁగాక
యవివేకి చెలి యొగ్గియాఁనగలడె
పద్మినీ సతిపొందు పాఁచాలునకుఁగాక
దేవైన షండుండు తెలియఁగలఁడె . . .

రాజసభలఁబరోపకారములు తెలుప
శ్రేష్ఠులేకాక దుష్టులు చెప్పఁగలరె
మద... 57

మద్యపాయులతోడ మచ్చిక కారాదు
భవవాల గొప్పగాఁ బట్టరాదు
శాత్రవునింట భోజనము చేయఁగరాదు
సన్యాసులపు గేలి సలుపరాదు

దేవభూసురవృత్తి తెరువు పోపఁగ రాదు
పరు నాలి గని యాస పడగ రాదు
కంకోష్ఠనకు నధికార మియ్యగ రాదు
చెలగి లోభినిఁ జేర బిలుప రాదు

లంచగాండ్రను దగవుల నుంచ రాదు
మాతృపితరుల యెడ భక్తి మఱుప రాదు
మద... 58

మన్ననలేని భూమండలేంద్రుని కొల్వ
లాలింపనేరని లంజె పొందు
వస్తుపోతుండని వాని చుట్టపికంబు
బుద్ధి తక్కువవాని యొద్ది ఋణము
సరిగానివానితో సరసోక్తి తనకన్న
బలవంతు నింటను బడుచుఁగొనుట
సామాన్య జాతితో జగడంబు పూనుట
మూర్ఖుని మైత్రికి మోహపడుట

అధము మిది భువి నరులకు నజునకైన
మఱచి యప్పని చేసిన మానహాని
మద... 59

మన్నించు నరపతి మమత తప్పిన వెన్క
సుత్తముం డాభూమి నుండ రాదు
పైవిటుం దొక్కఁ డేర్పడినట్టి వేశ్యపై
నెంతవాఁడైన నాసింప రాదు

అస్ఖదమ్మలకు గొట్లాడి మానసము ని.
ర్జింపక ముకు తామసింప రాదు
పగతుఁడు నెనరుగా భాషించెనని వాని
నెయ్యంబుగనక చన్వియ్య రాదు

చెలులతో రాజకార్యముల్ చెప్పరాదు
పలువ మంత్రిత్వ మొరలకుఁబరుపులేదు
మద... 60

రణభేరి తెగువైన రాజు శ్వేతచ్ఛత్ర
మేనుఁగు నివి నాలుగు నేకరాశి
మారుండు కీరంబు మంద సమీరుండు
రాకాసుధాకరుం డేక రాశి.
వేదము ల్గోవులు విప్రోత్తములు దర్భ
లేర్పరింపఁగ నాలు గేకరాశి
మూఢాత్ముఁ డత్యంత మూర్ఖుఁడు గాడిద
కాకి వీరలు నాలు గేకరాశి.

ద్విపద కావ్యంబు ముదిలంజ దిడ్డిగంత
యియ్యనేరని రండ స్త్రాల్గేక రాశి.
మద... 61

రమణచెంతను సిగ్గు రణమున భీతి భో
జన కాలముంచును సంశయంబు
ఇచ్చెడిచోఁజింత మెచ్చిన యెడఁనిని
యచ్చినవానిపై హంకరింపు
తగపున మోమోట దాన మిచ్చకులకుఁ
దపమొనర్చెడివేళఁ దామసంబు
గూర్మిచేసినచోటఁగూహకర బహృత
ద్రోహపత్రసులపై మోహదృష్టి

అపని సత్కీర్తి కోసమై యాశఁగొంపు
రాజవర్యుల కివియుఁగొరానిపగులు.
మద... 62

రాజుల మంచు బొట్టలు తివుర్చంగఁగా
డని మొగలో సటుకాడ వలయు
మంత్రుల మని బొంకుమాటలాడంగఁగా
దిప్పింపనేర్చి తామియ్య వలయు
కపుల మంచును వింతగా సల్లినను గాచు
చిత్రప్రబంధముల్ చేయవలయు
తపసుల మని నిక్కి తలలు పెంచినఁగాదు
నిర్వికల్పసమాధి నెగడవలయు

ఇచ్చినను నేమి వినయోక్తు లెఱుఁగవలయు
గడుసుకూఁతల సతీక్తి కలుగబోదు
మద... 63

రామాండ కతలెల్ల మేమెఱుంగని యవే
కాటమరాజుకుఁ గర్ణ డోడె
బాగోత కతలంట పలుమాఱు వినలేదె
యిగనేశుఁ డర్జను నిరఁగ మొడిసె
బారత కతలోన బాలచా ఱొక్కఁడు
కుంబకర్ణుని బట్టి గుద్ది సంపె
కంద పురాండలకత పిల్లకాటేరి
యీరబద్రుని మెడ యిరఁగగొట్టె

అసుచు మూర్ఖులు పలుకు రవనియుండుఁ
గవిపరులు పేఁడఁబోయిన కాలమండు
మద... 64

లత్తుక రంగు చల్లడము మిటారంపు
చౌకట్లు తగటుఁ మిర్జాకుళాయి.
మగవాల పంచిక మొగముపై జవ్వాజి
తిలకము జాతికెంపుల బులాకి

పులిగోరుతాళి పచ్చల బాజుబంధు ని
ద్దా మేల్కడానిజ ల్తారుపాగ
కుడి పదంబునకు జాగుల్కి ఘంటలుసు ఘ
ణిల్లని ప్రమోము మానికపు టంచె.

నీటుగా (బిన్నపై పల్లెకూటమునకు
నరుగుచును మధ్యధేనుకాసురుని బట్టి
కొట్టి ధర(గూల ద్రోయవా గుండె లవియ
మద... 65

వంకరపాగాలు వంపుముచ్చెల జోళ్ళు
చెవి సందుకలములు చేరుమాళ్ళు
మీ(గాళ్ళపై(బింజె బాగైన దోపతుల్
జిగితరంబైన పార్శీమొహర్లు
చే(పపలెను బుస్తీ మీసము ల్కలం
దాన్పెట్టెలుచు జేత దస్త్రములును
సొగసుగా దొరయెద్ద(దగినట్లు కూర్చుండి
రంకులాండ్లకు శిపారసులు చేసి

కవిభటుల కార్యములకు విఘ్నములు చేయు
రాయసా ల్పింతములు తిను వాయసాలు
మద... 63

పలపు రూపెసగదు వసుధ మర్త్యులకు సూ
కరమైన మన్నిసిగా(గానుపించు
ఆకలిలో నాల్క యరుచి యెఱుంగదు
యంబరైనను సుధయనుచు(గ్రోలు(
గోపం బెదుటి గొప్ప కొద్దులెఱుంగదు
ప్రాణబంధువునైన(బగతు(జేయు
నిదుర సుఖం బెఱుంగదు పచ్చినప్పుడు
కసవైన విరిశయ్యగా గనుబడు ..

గామంబు నిర్ణయకాలం బెఱుంగద
యిచ్చవెంచిన వేళ నెనయఁగోరు
హరునకైనను నివి గెల్వ నలవికాదు
ఇతరులైనట్టి మానవు లెంతవారు
మద... 67

వసుధాధిపతికి విశ్వాసగుణంబు వం
రునకు సత్యంబు చోరునకు భయము
లంజెకు మోమోట పంజకు ధైర్యమెం
గిలిశెగ్గు మద్యపాయులకు సిగ్గు
ద్రవ్యాధికులకును దాన ధర్మములపై
దృష్టియు జారిణి స్త్రీకి వావి
పలుగాకులకు మేలు పందగొడ్డుకుఁ బాలు
మానికిఁగలవు కోమటికి బరువు
మేక మెడ చన్నులకుఁ బాలు మేడిపూలు
లేవు త్రిభువనములను గాలించి చూడ 68
మద ...

వాగ్భూషణంబునిన్ వర్ణనసేయుట
కర్ణభూషణము నీ కథలు వినుట
హస్తభూషణము నీ కర్చన సేయుట
నేత్రభూషణము నీనీటు గనుట
హృదయ భూషణము నిన్మదిఁ బాయకుండుట
మూర్ధభూషణము నిన్మ్రొక్కు టరయ
అంఘ్రిభూషణము నీయాసంచ నిలయప్ర
దక్షిణం బేగుట ధర్మచరిత!
సహజముగల భూషణములెన్ని యున్నములను
నవియెంతొ గణుతింప నెచ్చేమిగలదు
మద... 69

వార్ధక్యమునఁ చిన్నవయసు పెండ్లామైన
దారిద్ర్యమునఁ బెక్కుతనయు లైన
ఆప్తుఁడౌ విటకాని కతిభాషి లంజైనఁ
బొరుగున నత్తిల్లు పొసఁగనైన
సంగీతపరునకు జబుపాఠితోడైన
నెనుముతో నట్టేట నీఁదుటైన
బెను పానకాల మందును బ్రయాణంబైన
జలికాలమున దీక్ష సలుపుటైన
మరణ మిక లేదు వేఱె భూమండలమున
గణనసేయంగ నగునె యీ కష్టమహిమ
ముద... 70

వితరణశౌర్య ప్రవిష్టునకే కాక
మీసము పిసినారి కోసకేల
సిరిగల ఘనసువాసిని కొప్పునకుఁ గాక
బొండుమల్లెలు బోడిముండకేల
ప్రజల సుఖింపగజేయు పంటచెర్వుకుగాక
గండిగుంటకు ఛాతికట్ట యేల
జాతైన బారహజారి తేజికిఁ గాక
కటకుల కళ్ళెంబు గాడ్దె కేల
అతులితంబైన యల పతివ్రతకుఁ గాక
ఖద్దవేశ్యకు మంగళసూత్ర మేల
ముద ... 71

విద్యాధికుల రాజు వివరించి నిలిపెనా
యిందఱేమిటి కంచుఁ గుంచుండ
మోయీను కుగ్రాణమును దెప్ప పట్టి గం
జలకు బరాతము ల్సరవి వ్రాయు

తండికిఁ జేఁటుగాఁ బండితు లేల తె
ప్పున సెలవిమ్మని పోరుచుండు
బారిశాల్వాలు దెచ్చి బహుమాన మిమ్మన్నఁ
జాక ఖరీదు వస్త్రముల నిచ్చు
ఇట్టి యపకీర్తి మంత్రిని బెట్టఁదగదు
మంచిమాటల జరగఁ బ్రోయించవలయు
మద...

72

హేమాచలము శృంగ మెక్కి లెక్కార్చుఁ
గాకి కూయఁగనే పికంబు గాదు
గంగాది నదులలోఁ గలయ ముంచంగనే
తల వెండ్రు కెన్నడు దర్భ గాదు
తెగఁ దిని తలపిక్క లెగయఁగా బలసిన
దున్నపో తేనుగు గున్నగాదు
పొదుగు లావై యెంత పొడుగుగాఁ బెరిగినఁ
గుక్కపో తెన్నఁడు గోవు గాదు..

73

ఉన్నత స్థానమంచు గూర్చుండగానె
భ్రష్టు భ్రష్టే యగుం గాని శిష్టుగాదు
మద...

అప్రయోజకునకు సాహసము గొప్ప
యూచిపోయెడి దివ్వె కధికదీప్తి
కట్టనిల్వని చెర్వు గడియలోపల నిండు
బ్రతుకఁజాలని బిడ్డఁ బారెడుండు..
వృద్ధి నొందని చెట్టు వెట్టి తేగడి కాడ్చి
మెచ్చు ముందటికన్న నిచ్చుఁ చనుకు
తన్నించుటకె చొరక తగని చన్నిచ్చుట
పొయిపాలికే పాలు పొంగు పెల్ల

బెరుగుటయు ఏఱుగుటకని యెఱిఁగలేక
యదిరిపడుచుండు నొక్కొక్క యల్పజనుఁడు
మద... 74

పాలన లేని భూపతిని గొల్చుట రోత
యౌదార్యహీనుని సడుగ రోత
కులహీనజనులతోఁ గలహించుటయు రోత
గుణహీనకామినిఁ గూడ రోత
పాషండ జనులపై భ్రాంతి నొందుట రోత
మద్యపాయులతోడ మైత్రి రోత
తుచ్ఛంపు బనులకు నిచ్చనొందుట రోత
చెలఁగి సద్గురు నింద సేయ రోత
వేదబాహ్యుల విద్యలు వినుట రోత
క్రూరుఁడైనట్టి హరిభక్తుఁ గూడ రోఁత
మద... 75

పసచెడి యత్తింటఁబడి యుండు టది రోత
పరువు దప్పినయెడ బ్రతుకు రోత
ఋణపడి సుఖమున మునిగియుండుట రోత
పరులకల్మికి దుఃఖపడుట రోత
తన కులాచారంబుఁ దప్పి నడుప రోత
ధరణీశునకు బిర్కొతనము రోత
పిలువని పెత్తనంబునకుఁ బోవుట రోత
యల్పుతో సరసంబు లాడ రోత

ఒకరి యాలిని గని పగనొంచ రోత
సతికి జార పురుషుని బ్రతుకు రోత
మద... 76

వ్యాసాదు లగు మౌనివర్యులు తపసెల్లఁ
    బోగొట్టుకొనుట సంభోగమునకె
జలజాత భవశివాదులు గూడఁ భ్రమగొని
    ముఱియుట యూ పాడు భోగమునకె
నేర్తు మంచని నెట్టనీల్గుచు విద్యల
    కోటినేర్చుట పొట్టకూటి కొరకె
ఏక చక్రమ్ముగ నేలిన రాజైన
    గడ చేడు జేనల కాటి కొరకె

కీర్తి యపకీర్తి దక్కఁ దక్కినవి నిల్వఁ
బోవు శాశ్వత మౌనట్లు పుడమి మీద
మద... 77

సుంకరులకు పట్ట సంకరులకుఁ దన
    పొత్తాసంగెడి తొత్తుముండ లకును
సారాయి నీళ్ళను జాతరగాండ్లకు
    బంగు భాయీలకు బండెనకును
బడవాలకును లేని భడవాలకును బంకు
    రాట్నాలకును శుంఠ రండలకును
కలిమి దండుగులకు గారడీ విద్యకుఁ
    దోడఁ బోతుల కాట బొమ్మరులకు

లోభితనమున నేడ్చె నిద్రా భవాని
గడనవీండ్లకె కాక సత్కార్యముం గానె
మద... 78

వెల్లుల్లి వనములో వెలయుంగ జోరీఁగ
    పికము, పాతూరసు బెస్త రాజు
సాలె జెంద్రులలోన సాతాని పండితుం
    దంభులలోన నేరాశి శ్రేష్ఠుఁ

దతిలోభి రాజున కర్థంబు నడుగని
వాఁడె పో పండితవర్యుఁడరయ
గాఁపు మంత్రులలోనఁ గాటేరి వైపంబు
కొక్కొరాయలలోనఁ గొంగ ఘనము

గుడిసె వేటుల నిలాలు గుతలంజై
గడుక నీరీతిఁ బెక్కులు గలవు తలప
మద... 79

నంది గణం బెక్కి నడువీథినే పచ్చు
దైవమో గంగమో చమ్మరాజో
ఋనకాప్పశినఁడో యీరుఁడో యీస్యుఁడో
యీస్యుడైతే లేదె యెనకఁ దోఁక
ఆళ్ళురో గనపతో అమ్మ చీతామ్మరో
చీతామ్మ రైయుంటె సింగమేది
మంచిది చూతాము మారమ్మ కాబోలు
మారమ్మ రైతేను మాలమేది

ప్రాకృత జనంబు లీరీతిఁ బలుకుచుంద్రు
తెలివి యించుక లేకను దెలిసి కొనక
మద... 80

పొరుగూరి కేగినఁ బోవునే చుర్దక
కాదె పెండిలి సన్నికల్లు చాచ
డొంకల డాఁగ బిడుగుపాటు చప్పునే
కాలచ్ఛ నిలుచునే గాంగ యురము
పుమతిచేఁజెడునె యెప్పుడు మంత్రి యత్నంబు
లిఁకిపోళ్ళునె యనాప్పట్టి బలధి
ధపుడు పిన్నైన వైధమ్యంబు చప్పునే
పుగడె దీర్ఘాయువై మండు లేక

దుష్కృతుఁ డుయింపఁ జెడునె గుహా తిమిరము
తాళ మెత్తక పోవ మందసములోని
విత్త మలసత కడెనే వెచ్చమునకును
మద... 81

ఆరగింపంగ యోగ్యము గాక యుండునే
పై తొక్క బిరుసైన పనస ఫలము
మాధుర్య మెడలునే మామిడి పండుకుఁ
దొడిమ పట్టున జీడి తొరలి యున్న
గేదంగి విరి పూవుఁ గీలింప కుందురే
యగ్ర భాగమున ముళ్ళలమి కొన్న
అఖిలాంగ సీమ సౌయ్యారంబు గల్గిన
విడుపరే యొక పంక పడచికున్న
గుణము బహుళంబు దోషంబు గొంచె మైనఁ
గొదవఁ జెందక యుండు నెక్కుఁడు గుణంబు
మద... 82

గోవధ గావించి గోరోజనమ్ము రో
గార్తుల కొసఁగఁ బుణ్యాత్ముఁడగునె
ఫలశాఖిఁ బడమొత్తి ఫలములేఱించి భూ
సురుల కర్పించిన సుకృతి యగునె
నిండు తటాకంబు ఖండించి చేఁపల
మత్స్యభుక్కులఁ దన్ప మాన్యుఁడగునె
గుడిగొట్టి యిటికలు గూర్చి తులసి తి
న్నెలు రచించిన ధర్మనిరతుఁ డగునె
ప్రబలపాతక పూర్ణుఁడల్పంపు సుకృత
మునను శుద్ధుండు గాఁడు సుమ్ము నిజము.
మద... 83

మంచు మాకిడి గంధమాల మాన్పఁగ లేఁడు
చక్కఁజేయ గలండె నక్కమోము
వ్రేలివంకర మీఁద వీగనొత్తఁగ లేఁడు
కుచురు సేయగలండె గూనివీఁపు
త్రోయఁ జాలఁడు రుక్కతోక పంకరయైన
నేటివంకలు దీర్ప నెట్టు లోపు
తనవారి యొచ్చెంబ తాఁకు దీర్పఁగఁ జాలఁ
డొరుల యొచ్చము దీర్ప నోపునెట్లు

వైవక్యతమైన వంకర దలఁగ ద్రోయ
వశముగాకుండు గద యెంత వానికైన
మద... 84

ఋణశేష మున్నను రిపుశేష మున్నను
వహ్ని శేషంబున్న వచ్చుఁగీడు
భుక్తి వధూజనరక్తి నిద్రాసక్తి
యగ్గలంబైనఁ గీ డావహిల్లు
గుత్సి తాత్ముని తోడఁ గోపనజనముతో
గొండిక వానితో గోష్ఠి తగదు
అర్భక పశుమందిరాంగరక్షల యందు
నేమఱ పాటొంచ నెగ్గుఁ జెందు

ఇట్టి నయమార్గ మెఱుఁగక యిచ్చకచ్చి
సట్లు చరియించువానికి హానివచ్చు
మది... 85

పెట్టి పోసినవాఁడె చుట్టాలవాఁడ
పలిమిపేకన వాఁడాంత నిలుపు
నేప వేసినవాఁడె క్షీరనాథు పుణ్యుఁడ
పయసు గల్గినవాఁడె పనితపర్త

విభవంబు గల నాడె వెనువెంట దిరుగుట
పని యున్ననాడె మా వార లనుట
పోడిమి గలనాడె పొరుగింటి పోరచి
మగుడింపఁ గలనాఁడె తగవుసూటి
ఆత్మశక్తి తొలగిన యవసరమునఁ
దనకు నెవ్వరు గానిది తథ్యమరయ
మద... 86

చేరువ పగయును దూరపు మైత్రియు
గావించె నేనియుఁ గార్యహాని
అల్పుతో వైర మన్య నృపాలునితో మైత్రి
యొనరించెనేనియుఁ నొదవుఁగీడు
త్యాగంబునకు నాత్మ భోగంబునకు గాని
విత్తార్జనంబు గావింపరాదు.
బాసకులోనైనఁ బ్రతిభాషలాడినఁ
బొలఁతితో భాషింపఁ బోవఁదగదు
ఇట్టి నయమార్గమెరుగక యిచ్చవచ్చి
నట్లు చరియించువారికి హానివచ్చు.
మద... 87

సూర్యుఁడు దశశతాంశువులఁ బోగవేదజిమినఁ
గలుగుహలు చీకటులుఁడాగ
ఝంఝానిలము దాకిసలుప దీపమునకుఁ
గల్గదే వసియింపఁగలశమొకటి
పని సాహసంబు గుప్పించు డాయఁదలిమినఁ
దరుకోటరము లేదె దానిఁ బ్రోవ
గరుడుఁడు వెసదాడ గాకోదరముదాఁగ
గలుగదే వాల్మీక బిలమొక్కటను

బలము గలవాడు దుర్బలు బాధలుచు
దైవమొక ప్రాపు గల్పింపఁదలఁపకున్న
పొరలు నే ప్రౌఢహంకారమున నరుండు
మద... 88

మౌనంబు దాల్చుట మన విచ్చగింపని
గదిమివేయుట లోభకారణంబు
దర్శనంబియ్యమి తప్పు సైపక యున్కి
పెడమోము పెట్టుట ప్రియములేమి
గర్వంబు దెల్పుట కార్యాంతరాసక్తి
సమయంబుగాదంట జరుపునేర్పు
అరయుద మన్న రంధ్రాన్వేషణాసక్తి
యతి వినయంబు ధౌర్త్యంబు తెరువు
లిట్టి ప్రభుదుర్ణయపు చేష్ట లెఱుగలేక
వెంబడించెడి వాడెపో వెఱ్ఱివాడు
దానికొడబడ డింగిత జ్ఞానశాలి
మద... 89

తనతల్లి చోటనే తప్పు నడించిన
దురితాత్మునకుఁ గురుద్రోహ మెంత
కొంకుకొంకింతయు లేక గురున కెగ్గొనరించు
కలితాత్మునకుఁ గృతఘ్నత్వ మెంత
కృతమెఱుంగని మహాకిల్బిషాయత్తచి
త్తునకు మిత్రద్రోహ మనఁగ నెంత
పరమమిత్రుల బాధపఱుప ముద్యమునకుఁ
ప్రజలనెందఱ గష్టపఱచు టెంత
అనుచుఁదనదు చరిత్రంబు లనని జనులు
నింద సేయంగ బ్రతుకు దుర్నీతిపరుడు
మద... 90

అచ్చిన వాని యిల్లాలిఁ గట్టఁగ జూచు
దా నియ్యవలసిన దండ మిడును
అలుసైన వాని యి ల్లాక్రమింపఁగ జూచు
దనకుఁగీడైనఁ బాదములు పట్టు
అణువుగాఁ జూచుఁగొండంతైనఁ దనతప్పు
గోరంత యొరు తప్పు కొండ సేయు
బంధులకిడఁ దంచుఁ బరుల దూషించును
దనయిల్లు చొచ్చినఁ దడక వెట్టు

దుర్ణయుల దుర్గుణంబులఁ ద్రోయరాదు
దానికి ఫలంబు యమ సన్నిధాన మందె
మద...... 91

కందిరీగల పట్టు కదఁగి రేపఁగవచ్చు
మానిపింపఁగరాదు దానిపోటు
చెట్లలో బెబ్బులిఁ జెనకి రావచ్చును
దప్పించుకొనరాదు దానికాటు
పఱచుసర్పము తోఁకబట్టి యీడ్వఁగవచ్చు
దప్పించుకోరాదు దాని తాఁపు
కాఁకచే బొరుగిల్లు గాల్చి రావచ్చును.
దన యిల్లు కాపాడఁ దరముగాదు

దుర్ణయులు మీఁదెఱుంగర యుండగనుఁ
నార్యతతులెల్లఁజేసి తత్కార్యఫలము
ననుభవింపుదు రాయాయి యమసదనము
మద 92

తప్పెంబు ద్రవ్వి తప్పఁడు చిందివానికి
వాత లేపని ముంతవైచి పసనె
తెరవాటుకాడు చింతింపనే కట్టిన
బట్ట మర్చిన మానభంగ ఘనము

వలబడ్డమెకము చూల్వహియించె నంచును
విడువంగఁజూచునే వేఁటకాఁడు
జారుండు పరకాంతశయ్యపై దాఁచి
వావి గాదని పల్కి వదలి చనునె
ఆత్మజను గుత్త రూకల కమ్మ నాతఁ
డరణము నొసంగఁజూచునె యల్లునకును
మద 93

గోముఖవ్యాఘ్రంబు కూరలో నిడునాభి
కప్పకూఁతలు గూయు కాలభుజగ
మెరచిలోపల గాల మేటి లోపలి యూబి
పైఁబూరి గ్రమ్మిన పాడునుయ్యి
పైఁబండ్లుగలగి లోపల బుచ్చు తరుశాఖ
గొంగశిలోన దా గొలుపుతాయి
చోర నేమరించి ముంచుకొను ప్రవాహంబు
కునుకువట్టినఁ జుట్టుకొను దవాగ్ని
దుర్జనుఁడు వాని నమ్మిన దొడర కున్నె
హాని యెంతటివానికినైన జగతి
మద...... 94

శక్తి చాలనివాఁడు సాధుత్వము వహించు
విత్తహీనుఁడు ధర్మవృత్తిఁ దలచు
వ్యాధి పీడితుఁడు దైవతాసక్తిఁ బొరలాడు
ముదిమి పాతివ్రత్యమునకు జొచ్చు
ఆపర ప్రాపింప సన్మార్గకి గృశించు
భారంబు పైబడ్డ బరువెఱుంగు
రమణి లేమున్న విరక్తి మంచిది యంచు
బలిసోవ మాని వస్త్రసుం దాల్చు

ఈ యభాపవిర క్తులకేమి ఫలము
తినక చలి చొరకయె లోఁతు తెలియబడునె.
మద... 95

తన తల్లి శిశువుల తల ద్రుంచివైచినఁ
బెడుముండ యసుచు పచింపరాదె
తన తండ్రి యొరుల విత్తము దొంగిలించిన
నన్యాయవర్తనుం డనఁగరాదె
తన దేశికుఁడు పర దార సంగమొనర్పఁ
బాపకర్ముండని పలుకరాదె
తన రాజు ప్రజలపట్లను తప్పు జూచిన
ద్రూరాత్మఁ డనుచు వాక్రువ్వరాదె

ఇట్టి పలుకులు తప్పుగా నెన్ననట్టి
కుటిలచిత్తుల గర్వంబు కొంచెపరుప
మీకె కా కన్యులకు శక్యమే తలంప
మద... 96

ఆశకు ముదిమియు సర్థికి సౌఖ్యంబు
ధనపదాయణునకు ధర్మచింత
కఠిన మానసునకుఁ గరుణాపరత్వంబు
వెట్టిపూనికికి విపేత గరిపు
అల్పవిద్యునకు నహంకార దూరత
బారకామినికి లజ్జాభరంబు
బహుజనద్వేషికిఁ బఱిమాయు రభిస్పృ
గ్రామపాచకునకుఁ గౌరవంబు

పాపభీరుత సంతాన బాహ్యునకును
గల దనెడు వార్తగలదె లోకముల యందు . .
మద..... 97

ఆర్థాతురునకు గృత్యాకృత్యములు లేవు
కవి జనంబుల కెఱుఁగనివి లేవు
కుక్షింభరుఁడు కాని కూటికి రోయఁడు
కామాతురుం డర్థకాఁక్ష విడఁడు
వెలి చవుల్గొను కాంత వెఱపడు నిందకు
నీతకు మిక్కిలి లోతు లేదు
పాపశీలికి దయాపరత యెందును లేదు
వెట్టివానికి సాధుప్రవృత్తి లేదు
మద్యపాయుల కసరాని మాటలేదు
గ్రామ్యమునకు గలుగ దెందు నాగరిక ముద్ర
మద... 98

ఎరవు సతం బౌనె యిల్లౌనె పందిరి
యల యెండమావులు జలంబు లౌనె
వరవు డిల్లాలౌనె వాఁపు బలం బౌనె
గులటాతనూజందు గొమరుఁడౌనె
మెఱపు దీపంబౌనె మేఘుంబు గొడు గౌనె
స్వాంగవాద్యములు తూర్యంబు లౌనె
కంతి తంగ దౌనె కల యథార్థం బౌనె
పెను బొట్టియును దస్కుపెట్టి యౌనె
కాని పస్తుపుఁ బట్టుకోఁ గాంక్షచేత
బెఱఁగుమాత్రంబె కాని లభింపదేమి
మద... 99

వేద శాస్త్రము లవినాఁపు లేవాయె
సంగీత విద్యా బల్ చౌకనాయె
కవితా రసజ్ఞత కలలోను లేదాయె
భారమార్థిక దృష్టి భస్మ మాయె

భూసురులకును దుర్బుద్ధులే మెండాయె
నల్పుల వైభవ మధిక మాయె
వర్ణాశ్రమాచార పర్ణన లేదాయె
హీన కులంబులు హెచ్చులాయె
అవనిపై నింక నాఁడు పుట్టుపు బ్రశస్త
మందు లంజగఁ బుట్టిన నధిక ఫలము
మద... 100

వేంకట కవి-
కోలంక మదనగోపాల శతకము

పోలిపెద్ది వేంకటరాయకవి సమకాలికులలో వంకాయలపాటి వేంకటకవి పేర్కొనదగినవాడు. ఈతడు రచించిన మదనగోపాలశతకము అనుకరణ ప్రధానమైనను కొన్ని విశిష్ట లక్షణములు కలది. బహుళ ప్రచారము నొందిన శతకములలో ఇది ఒకటి. వావిళ్ళవారు 1928లో ప్రకటించిన ఈ శతకములో 88 పద్యములు మాత్రమే కలవు. వేంకటకవి నియోగి బ్రాహ్మణుడు. గౌతమ గోత్రుడు. పంచాక్షరీ మంత్రోపాసకుడు. గోదావరి మండలము నందలి కోలంక నివాసి. పందొమ్మిదవ శతాబ్ది ఉత్తరార్ధములో జీవించినట్లు శతకము నందలి వస్తువు ననుసరించి తదిత రాధారముల ననుసరించి ఊహింపవచ్చును.

భక్తి, నీతి, శృంగార భావములు - సజ్జన దుర్జన లక్షణములు - రాజుల ప్రవర్తనము-దుష్టచిత్తవృత్తి-కలియుగ ధర్మములు-సాంసారిక జీవనము-కవుల మనస్తత్వము ముఖ్యము అంశము లీ శతకమున అధిక్షేపధోరణిలో వ్యక్తీకరింపబడినవి. వ్యక్తీకరణ విధానము కూడ కొంతవరకు విశిష్టమైనది.

ప్రభువులను అధికారులను వ్యక్తులను వారి దుర్వృత్తిని ఈ కవి అధిక్షేపించిన రీతి పరిశీలించినపుడు ఆతడు వ్యక్తిగతముగ కొందరి పలన అనాదరము నొంది యుండునని అనుమానము కలుగును. వేంకటకవి ఎవరిని ఆ వ్యక్తులను పేర్కొనలేదు. వారి దుశ్చర్యలను మాత్రమే సామాన్యీకరించి శతకము రచించెను.

సామాన్యనీతులను, సజ్జన లక్షణములను విపరించు పట్ల కవి భక్తి భావముల దుద్బోధించెను. కోలంక మదన గోపాలుని అనుగ్రహము లభించిన

వాతికే, భగద్భక్తి కలవారికే సకల ైశ్వర్యములు భోగభాగ్యములు లభించునని సూచించెను. మానవులు ధన్యతపడసు సాధించి సుఖజీవనము గడుపుటకు భక్తి ఉపసరమని స్పష్టమొనర్చుట ఇట్టిది.

భర్తృహరి నమసరించి వేంకటకవి సజ్జన దుర్జన లక్షణములసు నిర్దేశించిన సందర్భములు పెక్కుకలవు-మూర్ఖులసు దుర్జనులసు వారి దుశ్చర్యల నీ కవి నిశితముగ విమర్శించెసు. కొన్ని సందర్భములలో అన్యాపదేశరీతిలో నీతి బోధస మొనర్చబడినది. మూర్ఖుల చిత్తవృత్తిని సంస్కరించుట అసాధ్యమని పచించి, నానావిధములైన వారి కపట ప్రవృత్తులసు విపులముగా చిత్రించుటలో ఈ కవి ప్రత్యేకపూర్ణము నమసరించెను-అప్పునెగగొట్టువాడు, గురుజనద్రవ్యము నపహరించువాడు-తలిదండ్రుల కష్టపెట్టువాడు, తనయపత్నిని కామించువారు, పరదోషముల నెన్నువారు, సజ్జనులకు హాని తలపెట్టువారు, ప్రజలసు పీడించువారు. మాన్యములను హరించువారు-దానగుణహీనులు-అలసవృత్తిని పాటించువారు, మొదలగు వారిని ఈ కవి అధిక్షేపించెను. సంఘమున ప్రబలిన అనాచారము-అధర్మము మున్నగువానిని కూడ వేంకటకవి సందర్భానుసారముగ తీవ్ర దృష్టితో విమర్శించెను. చౌర్యము-జార గుణములసు విమర్శించిన సందర్భము లిట్టివి.

సాంఘిక వ్యవస్థ అస్తవ్యస్త మగుటసు, అధర్మవృత్తి ప్రబలుటకు కలి ప్రభావమే ప్రధాన కారణమని కవి భావించెను. కొన్నింటిని బ్రహ్మసృష్టిలోని వైచిత్ర్యములుగసు, మానవుల కర్మఫల జన్మముగసు ఊహించెను. బ్రహ్మ సృష్టిలోనే ఒకవిధమైన వైపరీత్యము కలదని ఒక సందర్భమున చాటెను. సరస సౌందర్య లక్షణ కళావతికి ముష్కరరూపుని భర్తగా కూర్చుట, సంతతసాధు నిశ్చల పుణ్యవర్తకి బలుగడుగ్గాళిని భార్యగా కూర్చుట ఇట్టిదని వేంకటకవి నిరూపించుటకు యత్నించెసు. ఖలులసు కపట వ్యవహారము పుట్టుకతో వచ్చిన దనియు, ఆదె ఆంతరించుట ఎట్టిదని దాని స్వభావమును నెన్నో, విసిగి, ఖలులసు, మూఢులసు బుట్టించిన దేవుడసుదె దాని దృష్టి ఫల మేమి టని నిర్వేదము చెందెసు. కలి

పురుషుని ప్రభావమున పసులకాపరులు ప్రభువులై రనియు, మూలయు, తమ్మళ్ళు, మంగళ్ళు, నంబులు బలు వెజ్జు లై రి అనియు, యుగధర్మములే విస్మయకరములై యున్నవనికవి ఈ అంశములను వివి ధోదాహరణములచే సమర్థించెను. ప్రభువుల పర్సక్తి దుర్గుణ, దుర్జన ప్రస్తావ వశమున పచ్చుట గమనింపవగినది. శౌర్య గుణమున్నచో రణరంగమున చూపవలయు ననియు, ప్రజల బాధించు దుష్ట పర్ర నుడు సుజనుల కుపకారము చేయలే డనియు, విప్రులమాన్యముల నపహరించు వారికి అగ్రహారముల నొసంగు వాడు అపకారి అనియు, రణభీరునకు పీరుడు దారుణచర్యుడై తోచునని యు చిత్రవిచిత్ర వస్త్రాభరణములే వైభవ చిహ్నములు కాపనియు నానావిధములుగ పాలకులకు వలయు గుణములను నిర్దేశించెను.

దాన గుణ శౌర్య పౌరుషవిహీనులైన అల్పులను, అతిశయోక్తులతో వర్ణించు కవులనుకూడ వేంకటకవి ఈ సందర్భమున మండలించెను. కవులు పూజ్యార్హులు, వారికి గల విశిష్ట స్థానమును గుర్తించవలయునని యు సూచించెను. కవి పండితులకు యాచక గుణము, పండితులకు పరస్పర మాత్సర్యము కల్పించనిచో నలువను కీర్తించవచ్చునని భంగ్యంతరముగ కవుల ప్రకృతిని వర్ణించి విమర్శించెను - సుకవిజనముతో పోరాడువారు దుర్గతిని చెందుదురని హెచ్చరించెను.

వివిధ నీతులు సాధారణ ధోరణిలో వివరింపబడినను కొన్ని సందర్భము లలో ఖండిత దృష్టితో హెచ్చరికల రూపమున నున్నవి. కుటిల చిత్తునకు సద్గోష్ఠి లేదనియు, వచ్చిన అపకీర్తి పోదనియు వచించుట సామాన్య ధోరణి - ఉభయ సంధ్యల నిద్రించువానికి, బహుగుణాన్వితమైన భార్యను గూడనివారికి లక్ష్మీకటాక్షము లభించదనుటలో, అనయమెచ్చిన్యా యధికార మూడును, ద్రవ్యంబు పెట్టలైన ధర్మముడుగు అను సందర్భములందును 'హెచ్చరిక' తొంగిచూచును— మాన్యములు హరించి ప్రజల పీడించి, బుధుల సొమ్ము హరించిన వారికి, కపట పుత్రులుగల వారికి, మృత్యు, పరలోక, ఇహపర బాధలను గుర్తింపజేసి హెచ్చరించిన సందర్భములు మరికొన్ని కలవు.

పూర్వనీతి శతక కర్తలు ధోరణిలో వచించిన నీతులు ఈ శతకము నందును కొన్ని కలవు. భాషను మలచి మలచి వ్యక్తీకరించిన సందర్భము లందు వీనిని గమనించ వచ్చును. "యథారాజా తథా ప్రజా" అను సూక్తి "కూతురు ప్రకటించు మాత గుణము" అను నీతి ఈ శతకమున ప్రభువాజ్ఞ కొందియే ప్రజల మర్యాదలు, మాత తీర్చుకొలది కూతురు నడవడి' అను భాగము లందు అనుకరణప్రాయమై కనిపించును.

అధిక్షేప శతక కర్తలలో కొందరు స్త్రీ పురుషుల మనస్తత్వమును విశ్లేషించి సుఖకరమైన సాంసారిక జీవనమునకు ఆదర్శ దంపతులు మూల స్తంభములవంటి వారని ఈ కవి ప్రస్తుతించి దుర్భర జీవనమును గడపువారిని కూర్చి విచారించెను. పరాత్పరుని పాద పంకజముల సేవించి ఆతని అనుగ్రహ మునకు నోచుకొనినవారికి పన్నెలదొంతి, పరాలమూట, బంగరుబొమ్మ, గమ గమ వలచు చక్కని మల్లెపూచెండు వంటి చెలి లభించుననియు, సుగుణవతి ఇల్లాలుగల పురుషమణిభాగ్యమే భాగ్యమని ప్రస్తుతించెను. గయ్యాళి, టకుబాజి-కల్లరి-తంటాకోరుల వంటి పెండ్లాము నేలుట మగని దౌర్భాగ్యముగ భావించెను. కొన్ని సందర్భములలో వేంకటకవి స్త్రీల ప్రవృత్తిని భర్తృహరి ననుసరించి వివరించెను. చెలియలు పురుషుల చిత్తము హరింతురనియు, ధీరులైన మగవారి మనసు చూరగొందు రనియు, వారి చెలువమునకు తాళజాల రనియు వచించిన సందర్భము లిట్టివి.

సుగుణదుర్గుణములను, సుజనదుర్జనులను తారతమ్య దృష్టితో పరిశీలించుట ఈ శతకములో ప్రత్యేకముగ గమనింపదగిన అంశము. భిన్న దృక్పథము లను చూపి అధిక్షేపించు విధాన మీ సందర్భములందు చూడవచ్చును. కలియుగ మున పదయుగళశాతనాభోజికి దురాచారుడై తగు శిరస్నాన రతుండు—రణ భీరువునకు దారుణచర్యుడై తోచు ప్రబల సంగ్రామ ప్రవర్తకుండు—అను పద్యములలో ఈ ధోరణి కలదు. అనృతము, సత్యము; పాపపుణ్యకార్యములు; సంధ్యాకర్మసంత్యక్తుడు-యజ్ఞదీక్షాపరుడు; అగ్రహారప్రదాత, క్షేత్రాపహారుడు;

మున్నగువానిని తారతమ్య దృష్టితో పరిశీలించి శతులను, వారి చర్యలు నధిక్షేపించెను.

దుర్గుణములను నిషేధ రూపమున విపరించి సద్గుణము లను 'కర్తవ్యము' నుపదేశించు విధాన మీ శతకమున గలదు. విబుధుల గోష్ఠి విడువపద్దు కలిమెంత యున్న బీదల దెప్పగావద్దు-అను పద్యభాగము లిట్టివి.

ఈ శతకమున నా నా విధములుగనున్న అధిక్షేప ధోరణులలో సౌమ్యత తో పాటు తీవ్రదృష్టి కూడ ఉన్నది. ప్రతి పద్యపాదము సూక్తిప్రాయమైనది. అడిదము సూరకవి ముద్ర ఈ సందర్భములలో ప్రస్ఫుటముగా నున్నది. ఊళ్లు దోచుక రాతి గుళ్ళు గట్టగ నేల—మాన్యముల్ కబళించి మఖము సేయగ నేల యడవుల చెల్లెక్కి యాడు కోతికి రత్నసౌధాగ్రసీమ సంచార మేల—'' అని అన్యాపదేశముగ నధిక్షేపించిన సందర్భములలో కవి దృష్టికి వచ్చిన వ్యక్తులు వారి దుర్గుణములే స్ఫురించుచున్నవి. భావోన్నతికి అనుగుణమైన భాష, నిశిత మును హృదయస్పర్శిగను సాగిన వ్యక్తీకరణ విధానము శతకము బహుళ జనాదరణము నొందుటకు తోడ్పడినది. సమకాలిక వ్యవస్థకు దర్పణరూపమైన ప్రశస్త శతకముగా రాణించినది.

కోలంక శ్రీ మదనగోపాల శతకము

శ్రీకృష్ణ కేశవ చిన్మయానంద ము
కుంద గోవింద వైకుంఠవాస
దేవనారాయణ దేవదేవ యనంత
నరసింహ వామన గరుడ గమన
క్షీరాబ్ధిశయన లక్ష్మీనాథ పుండరీ
కాక్ష హృషీకేశ యాత్మరూప
మధుసూదన త్రివిక్రమ జనార్దన పురాణ
పురుష కౌస్తుభ మణిభూషితాంగ
శంఖచక్ర గదాఖడ్గ సహితహస్త
పాహిమాం దేవయని మిమ్ముఁ బ్రస్తుతింతు
భూరిమయవాస ! కోలంక పురనివాస
మదనగోపాల రాధికా హృదయలోల ! 1

గురుతర గౌతమ గోత్ర పవిత్రుండ
ప్రథిత పంకాయల పాటి కులుఁడ
వేంకయ మంత్రి సాధ్వీమణి కామమాం
బా గర్భవార్ధి జైవాతృకుండ
గుండు వేంకటరామ కోవిద గురుదత్త
శుద్ధ పంచాక్షరీ సిద్ధి యుతుఁడ
సకల లక్షణ లక్ష్య సాహితీ నిపుణుండ
శైవ వైష్ణవ సదాచార రతుఁడఁ
వేంకటాఖ్యుఁడ నే జగ ద్విదితముగను
శతక మొనగూర్తు త్వత్సుప్రీతముఁ గాఁగ
భూరిమయ... 2

దండంబు దోర్దండ మండిత కోదండ
దండంబు భూరిప్రతాపచండ
దండంబు పాలితా ర్తస్తుత్య వేదండ
దండంబు ముని వరదాన శౌండ
దండంబు చండితాతత నిశాచరకాండ
దండంబు వైరి రౌద్ర ప్రకాండ
దండంబు భక్త సంత్రాణ మహోర్దండ
దండంబు బ్రహ్మాండ ధరపిచండ

దండమో పాపతిమిర మూర్తాండ నీకు
ననుచు ప్రొక్కెద ననుబ్రోవు మయ్యవేగ
భూరిమయ... 3

శరణు జగత్కర్త శరణు జగద్భర్త
శరణు జగద్ధర్త శరణు శరణు
శరణు కాంచవలీల శరణు పాండవపాల
శరణు పండిత ఖేల శరణు శరణు
శరణు శంకర పక్ష శరణు కింకర రక్ష
శరణు పంకరుహాక్ష శరణు శరణు
శరణు దయాసార శరణు జయాధార
శరణు నయాగార శరణు శరణు

శరణు వారణ వారణ శరణు శరణు
శరణు కారణ కారణ శరణు శరణు-
భూరిమయ... 4

పీరాయ గోపికా జారాయ రుక్మిణీ
దారాయ భవ భయోత్తారణాయ
హరాయ మునిజన ధారాయ పరుణాప్ర
చారాయ సత్య ప్రచారణాయ

ధీరాయ వార్ధి గంభీరాయ సద్గుణ
వారాయ దురిత నివారణాయ
స్ఫారాయ ధృత జగద్భారాయ నప సుపు
మారాయ కృతశత్రు మారణాయ
తే నమో యంచు వినుతించు ధీర మతులు
సిద్ధ సామ్రాజ్య లక్ష్మిచే జెలగు చుండ్రు
ధూరిమయ... 5

ముసిడి తుప్పలకు గొప్పలు ద్రవ్వనేటికి
పట్టి నూతికి యొరల్ గట్ట నేల
గొడ్డుబోతుకు నొట్టి కొట్టు కాయం బేల
మాచకమ్మకు పైట మూ టడేల
అంధురాలికి నిల్వుటద్ద మేటికి నపుం
సకున కొయ్యారంపు జాన యేల
దొంగముండకు వ్రతోద్యోగ నిష్ఠ లవేల
జారకాంతకు సదాచార మేల

క్షుద్రగుణునకు సజ్జన గోష్ఠి యేల
మోటు కొయ్యకు మృదువైన మాట లేల
ధూరిమయ... 6

దుశ్చితాత్మునకు దేవ గురుపూజనం బేల
కర్ణ హీనునకు జౌకటు లవేల
జ్వరరోగ కృశునకు హరి చందనం బేల
పరమ లోభికి దాన పటిమ యేల
కర్మ బాహ్యునకు గంగా స్నానమేటికి
గామాంధునకు వ్రత కాంక్ష యేల
తిండిపోతున కిచ్చి వేపకార్చన లేం
పెట్టి వానికి స ద్వివేక మేల

మూర్ఖ జనునకు సతత ప్రమోద కరణ
సాధు సజ్జన గోష్ఠి ప్రసంగ మేల
భూరిమయు... 7

కుళ్ళుతొత్తుకు గంధ కుసుమాగరు లవేల
గూదలంజక జరీ కోకలేల
మొండి కట్టెకు ధర్మములు చెల్ప(గానేల
సొట్ట వానికి నాట్యశోభ లేల
అంధురాలికి సయనాంత సంజ్ఞ లవేల
బోసి దానికిని దాంబూల మేల
పలు గుదండకు బతి భక్తి మార్గం బేల
చెడుగుముండకు నీతి జెప్పనేల

మూర్ఖ జనసకు బహుతరామోదకారి
సరసకవితావిచిత్ర వైఖరు లవేల
భూరిమయ... 8

గుడిగూల్చి యిటకల కొట్టు గట్టినవాడు
చెట్టుకొట్టుటకు విక్షేప పడునె
తిన్న యింటికి ఘాత పన్న(జూచిన కూ్రరు(
డన్యాపకృతికి భీతాత్మ(డగునె
చెలుఱ చుట్టంబుల(జెరిపిన పాపాత్మ(
చోరుల మాపగ(జింత నొంద(గలడె
తనచారలకు(గీడు పలంచిన నిరయుం
డితర బాధకు సంశయించ(గలడె

తల్లి దండ్రుల హింసించు దారుణుండు
పుణ్య పతిగండే గురు ద్రోహమునకు
భూరిమయ... 9

తల్లి చెపుల్ ద్రెంచఁదలచిన మూర్ఖుండు
బినతల్లి చెవి దెంచ భీతి పడునె
తండ్రిని పస్తుంచి తా దిన్న దుర్మతి
యాకొన్న యతిథుల కన్న మిడునె
తమ్ముల పాలి విత్తమ్ము ద్రింగు ఖలుండు
పరధనంబుల కాస పడక యున్నె
తనయుల పట్ల మాత్సర్యమూను దురాత్మ ఁ
డస్య వైరము దోషమని తలఁచునె

నమ్మువారినిఁ జెఱచు దుర్నయపరుండు
యితరులను బాగుజేయ నూహింపఁ గలడె
భూరిమయ... 10

పైతృకంబుఁ రాతి భక్షించు చపలుండు
నుపవాసములు నిషనుండఁ గలడె
యిలు వెడలంగఁ దానలయు మూలుగుఁబోఁతు
తీర్థయాత్రా సక్తిఁ దిరుగఁ గలఁడె
గ్రహణ కాలమున ముగ్గని మఁచు ఁ డనిశంబు
వేఁడ్క ప్రాత స్నానవిధికి జనునె
బాపఁడి కొక స్వయంపాక మియ్యని లోభి
నిత్యాబ్ద సత్రంబు నిలుపఁ గలఁడె

తనదు పెండ్లాము నదిమి దీర్పని జడుండు
ఓవిరి మఱిపండ్రఁ గోడండ్రఁదీర్పఁగఁడె
భూరిమయ... 11

పిడికెడు బిచ్చంబుఁ బెట్టఁగాలని దాత
యిష్టార్థ సంసిద్ధి లివ్వఁగలఁడె
చేని గట్టే డాటలేని గుబ్బిను వైరి
గిరి దుర్గములకు లంఘించఁగలిగె

యూరబందికి భీతినొంది పారిస బంటు
దాడి బెబ్బులుల వేటాడ గలఁడె
కొలుచువారికి జీతములు నొసఁగని దొర
యర్థుల బిలిచి వెయ్యేరు లిడునె

బట్టు బొగడిన నొకపూట బత్తెమిడని
యతినికృష్టుఁడు సత్కృతుఁలందగలడె
భూరిమయ... 12

అప్పిచ్చి యిమ్మని యడుగునాత డధర్ముఁ
డెగదొబ్బునాతఁడు తగవు పెద్ద
అడ్డుండి తప్పించు మనువాడు కఠినుండు
తంటాలు బెట్టునాతఁడు సాధు
వెరువిచ్చి యడిగిన నరుడు దుర్మార్గుఁడు
నమ్మకుతిన్న వాఁడార్యవరుఁడు
దాఁచనిచ్చిన సొమ్ముఁదలచువాఁ డవివేకి
లేదు పొమ్మనువాఁడు వేదవేత్త

యనుచు తీర్పులు చేసిన యట్టి మూఢుఁ
లంతకన్నను గుణపంతు లవనిలోన
భూరిమంత... 18

తనదు దరిద్రత్వమునకు నేడ్వఁగనేల
యితర సంపద లా సహింపలేక
తన యాలు బిడ్డలు పోయిఁ గృశింపఁగనేల
తా నసూసతి పొందు మూర్ఖ లే.
తనదు శత్రు లసాధ్యులని చింత పడనేల
యొరుల పాపఁగఁ చా సడుగలేక
తనపుత్రు లవగుణులని మొత్తుకోనేల
యొరరి బిడ్డలనీతి కోర్వ లేక

యెఱుగనేరని మూఢుల కేమిజెప్ప
దీనికి ఫలంబు మీఁదను గానవచ్చు
భూరిమయ... 14

తన తాత నిరతాన్న దాతయం చననేల
ముసలామె యూళ్ళంట ముష్టియెత్త
తన తండ్రిగారు సద్వ్రత నిష్ఠుఁడననేల
తల్లి బల్ జారవర్తనలు సేయ
తనదు భార్యను వరగుణవతి యననేల
కూఁతురు తలవంపురీతి నడువ
తనవారలంత సద్ధర్మాత్మ లసనేల
చెల్లెండ్రు చౌర్యముల్ సేయుచున్న

తాను తీర్పరినని యభిమాన మేల
కొడుకు నొకమూలఁ దెరవాట్లు గొట్టుచున్న
భూరిమయ... 15

అప్పు పుచ్చుకొని లేదను మొండి కొయ్యకుఁ
బత్రంబు చించుకో భార మగునె
గురుజన ద్రవ్యాపహరణశీలున కన్న
ధనము హరింప సంతాప మగునె
తల్లిదండ్రులను బాధల బెట్టు క్రూర చి
త్తునకు బాంధవపీడ దోష మగునె
పాలించు ప్రభుపు కపాయమెంచు దురాత్మ
నకు మిత్రఘాత మన్యాయ మగునె

తనచు పత్నిని రమియించు దారుణునకు
పరసతీసంగమాసక్తి పాప మగునె
భూరిమయ... 16

పుత్రికకే సల్లపూసఁ బెట్టనిమామ
గా రల్లునకు రత్నహార మిడునె
పెనిమిటికే కూడుఁ బెట్టని యిల్లాలు
శ్రితబంధులకు విందు సేయఁగలదె
తన తల్లిపట్టనె తప్పిన మూర్ఖు బిం
తల్లి యాజ్ఞారీతి మళ్ళఁగలడె
తమ్ములకె కీడు తలచెడు పాపాత్ముఁ
డొకరి బాగుకుఁ జింత యించఁగలడె

యిట్టి దుర్మార్గపర్తుల కెవరు చెప్పఁ
గలరు యమరాజు నొకఁడు దక్కంగ జగతి
భూరిమయ... 17

తల్లిని వేరుంచి తమ్ముల విడఁదోలి
అక్కచెల్లెండ్ర సొమ్ముపహరించి
బంధువులకు తృణప్రాయంబుగా నెంచి
యొరుల మాపఁగ మది మూహఁ జేసి
తనకస్నఁ దెలిసిన జనఁ దెప్పించని క్రొవ్వి
యించుకంతయు ధర్మ మెఱుగకుండి
లోపల బహు దురాలోచనంబులు జేసి
పైకి నీతులుఁ జెక్కు బలుకు చుండి

బుధులకొక కీడు సేయంగఁ బూనఁ జూచి
నిట్టి పురుషాధముని జన్మ మెంచకొలఁ
భూరిమయ... 18

పరజన ద్రవ్యాపహరణత్వ మొక్కటి
అన్యసతి సంగమాపి యొకటి
పితృమాతృ సద్భక్తి విముఖత్వ మొక్కటి
యాశ్రితజన పరిత్యాగ మొకటి

సాధు సజ్జన బంధుజన ద్వేష మొక్కటి
స్వామి నిందాపరభావ మొకటి
వివిధ పంచితవర్గ విద్వేష మొక్కటి
మిత్ర ఘాతృత్వ ప్రమేయ మొకటి

యిన్నియును గల్గి నర్తించుచున్న మోటి
కొయ్యల కొకప్ప తీర్పులు చెయ్యగలరె
భూరిమయ... 19

తనవారు తలవంపుపనులు జేయసహించుఁ
బరులుఁజేసిన తప్పుపట్టుఁ జూచు
దనయింటిలో కానిపని కమ్మికో జూచుఁ
బొరిగింటి పని రవ్వపరుపఁదలఁచుఁ
దన పుత్రి వారవర్తన మాటుఁపడఁ జేయు
పరుల బిడ్డల అంకు బయలఁబెట్టుఁ
తనదు చెలెలిదొంగతనము లోన నదంచు
లాఁతి వారైన హేళన మొనర్చు

యిట్టి దుర్మార్గులకు యమపట్టణమున
దీనికి ఫలంబు తథ్యమైఁగాన వచ్చు
భూరిమయ 20

వ్యాఘ్రము లేళ్ళఁజంపక పుచ్చిపోవునె
పిల్లిమానునె కోడిపిల్ల బట్టఁ
దోఁడేలు మేఁకల దున్నుమాటకుండునె
పెనుఁదాము గప్పల దినకయున్నె
కొంగ చేపల గబగబ్రమ్మగకుండునె
డేఁగ గుప్పిలు పీకిపకున్నె
దుంత గుట్టములు దొడరికొట్టక యున్నె
కాకి గోధలఁదన్ని కజువకున్నె

ఖలుఁడు సజ్జనులకుఁ గీడు దలఁపకున్నె
కూడడని యెందఱన్న నీక్షోణియందు
భూరిమయ 21

చూలింతరా లని తేలు మన్నించునె
ముసలిగోవని కాకి మ్రొక్కలిడునె
ఫలవృక్షమని కదల్పకపోవునే గాడ్పు
భూసురుండని పులి పూజ లిడునె
పలుకు చిల్కని పిల్లి తలచి యూరకయున్నె
యీను చే నని మళ్ళి యెద్దు జనునె

ప్రజల బాధించు దుష్టవర్తనుఁ డొక్కఁడు
సుజనునకుఁ గీడు సేయంగఁజూడకున్నె
భూరిమయ 22

కంటిలోపల పెద్దకాయ గాచినలాగు
కడుపులోపల బల్ల బొడిమి నట్లు
సరసులపై గొప్పకురుపు పుట్టిన మాడ్కి
పెదతలనొక కంతె పెరిగి నట్లు
కాలిలోపల కొట్టు గట్టిగా దిగి నట్లు
పొట్టలోపల శూల బొడిచి నట్లు
మూత్రరంధ్రములోన ముల్లు నాటి న యట్లు
గూఁబలోపల పుర్వుగొటికి నట్లు
చెడుగు కొడు కొక్కఁడు బుట్టి చెడ్డహాని
వాని తలిదండ్రులకు సేయు వసుధ యంపు
భూరిమయ 23

ప్రబల శత్రువుల...దెంచఁబోలేఁడు
బీదలఁ జంపంగ పెద్దమెకము
యెదిరింపువారి నదేరా యనఁగలేడు
బుధుల మార్కొనఁ బెద్ద పోట్లగిత్త
తన్న పచ్చినవారి దరిఁజేరఁగాలేఁడు
సాధులపెకి విసార బలుఁడు
తన యిల్లు పుచ్చుకోఁ దలచువారికి ప్రొక్కఁ
బరుల మాపఁగ బహుపాయవేత్త

హరిహరీ! యిట్టి పాపాత్ము లవనిలోన
మన్నుచున్నార లేమని విన్నవింతు
భూరిమయ... 24

వీరు పెద్ద లటంచు వీరు బంధువులంచు
వీరు సజ్జను లటంచు వీరు గురువు
లంచును వీరు ధరామరోత్తము లంచు
వీరు యోగ్యు లటంచు వీరు సుకవు
లంచును వీర లాచార్యులంచును వీరు
విద్వాంసు లంచును వీరు సద్వి
చారు లంచును వీరు సదమలాత్ములటంచు
వీరు పూజార్హ ప్రచారు లంచు
సింహకంతయు మదిలోఁ దలచఁబోడు
చుంబగంబునఁ బలుగాకి మొండికొయ్య
భూరిమయ... 25

పులిని జంపఁగ నక్కపోతు గాచినలాగు
జలధి యీదఁగఁ గుక్కఁ జరుగు పగిది
గరుడుని గబిన నీర్కట్టి పొంచిన మాడ్కి
కొండ ద్రోయఁగ గొట్టె కుప్పి రీతి

దంతితోఁ బెనగఁగ డుంత బోయిసమాడ్కి
వృషభ మడ్డఁగఁ బిల్లి యెగిరి నట్లు
కాలసర్పము ప్రేంగఁ గప్ప జూచిన రీతి
దీపపూర్వఁగ సీఁగ దిరుగు భాతి

ధరణి నధమాధముం డొక్క సరుఁడు క్రొవ్వి
గొప్పవాఁడలతో నెదుకొక్కనఁ తలఁచు
భూరిమయ... 26

ధర్మంబు విసమంతయుఁ ధల్పఁగాఁ నాస్తి
దాన మన్నది కలలోన సున్న
అర్థపాలనము రపంతగానఁ గవట్టిఁ
సత్య వాక్యంబు లేశంబు లేమి
కారుణ్య భావంబు గోరంతయునుఁ గల్గ
శమద మాస క్తి కొంచెము హుటుక్కి
స్నాన సంధ్యాద్యనుష్ఠాన కర్మం బిల్ల
శైవ వైష్ణవభ క్తి క్రోవజబ్బు

యిట్టి మూఢులఁ బుట్టించి నట్టి బ్రహ్మ
నఁగవలె గాక వీఁడఁ దిట్టను బనేమి
భూరిమయ... 27

అన్యాపక్రతి వాని కాధారభూతంబు
దుర్బుద్ధి వానికిఁ దోడుసీత
దారుణత్వము వాని తలపై కిరీటంబు
పరదూషణము వాని పంట చేసు
అన్యాయప్రవృత్తి వీడభ్యసించిన విద్య
బంధు వైరము వాని పట్టుకొమ్మ
ప్రాణి హింసాకర్మ వాని నిత్య జపంబు
పాప శీలము వాని పాలి సొమ్ము

అనుచు లోపల తన్నాడుకొనుచు నుండ
బ్రతుకు మనుజునికన్న గార్దభము మేలు
భూరిమయ... 28

మహితోపకార ధర్మము వహించడు గాని
యసహాయ శూరుఁ డన్యాపకృతికి
సముచిత శాస్త్ర చర్చ సేయఁడుఁ గాని
మూర్ఖ వాదములకు మొదటి చెయ్యి
పుణ్య కార్యారంభ బుద్ధిఁ గాంచఁడు గాని
పాప కర్మప మత స్థాపకుండు
పరలోక చింతఁ దల్పఁడు ప్రాణి హిం
సాకర్మయందు నిష్ఠా గరిష్ఠుఁ
డనుచు భూజను లిట్లు దన్నాఁడు కొనఁగఁ
నుండు మనుజుండు జీవన్మృతుండు గాఁడె
భూరిమయ... 29

పృథు శౌర్యమున్నఁ జూపింపగావలె శత్రు
సేనలపైకి వెంచేయు నాఁడు
పృథు విద్య యున్న వాదింపఁగావలె మహా
రాజ ధీర సభాంతరాళమునను
పర కవిత్వంబున్న బ్రకటింపవలె ద్రోహ
కారి మూర్ఖుల దిట్టు కాల మందు
అమిత ధైర్యం బున్న నగుపింపవలె మహా
ఘన విపద్దశ ప్రాప్త కాల మందు
సగుణములున్నఁ జెప్పు పీనుఁగులు గాక
వీరలెట్లు పూజ్యులా పృథివీ స్థలమున
భూరిమయ... 30

జారుఁడై దుష్ట ప్రచారుఁడై పాపవి
చారుఁడై బహు దురాచారుఁడగుచు
హీనుఁడై మూర్ఖ సంతానుఁడై తర్కాభి
మానుఁడై నిరతాప్రమాణుఁడగుచు
దుష్టుఁడై సజ్జన కష్టుఁడై కోప సం
దష్టుఁడై నిజకుల భ్రష్టుఁడగుచుఁ
ద్రోధియై బంధు విరోధియై బహుజన
బాధియై బుధమనో వ్యాధి యగుచుఁ

బరగుచున్నట్టి నిర్భాగ్యవరుఁడు తనదు
పాట్ల నిక్కఁడ యగునె యా పయిని గాక
భూరిమయ... 31

యేపి నందలము పైకెక్కించినను గ్రింది
కురువడి పుల్లెల కురుక కున్నె
పిల్లని గద్దియఁ బెట్టి పూజించిన
నుచ్ఛిష్ట భక్షణం బుడుగఁగలదె
బలు చక్కెరల యుక్కెరలఁ గాకిఁ బెంచిన
కారుకూఁతలు గూయఁ గణఁగకున్నె
దున్నపోతుకు నెన్ని వన్నెలు దిద్దిన
బురద గోతులలోనఁ బొరలకున్నె

నీచ మనుజుని బుధులు మన్నించిపేరఁ
బిలిచినను వాని గుణము జూపింప కున్నె
భూరిమయ... 32

కలిగిన మాత్ర మర్థుల కొసంగని వాఁడు
నొరుల కల్మికి దుఃఖ మొందు వాఁడు
సంతత దుర్జయాచారుఁడై దగు వాఁడు
పరుల బాధింపఁ బాల్పడెడు వాఁడు

తమ్ముల జెరుప యత్నము దలంచెడు వాడు
బుధులలో వైరంబు బూను వాడు
పదుగురు కాదన్న పనులు జేసెడి వాడు
పరధనంబుల కాసపడెడు వాడు

సుకవి జనములతో బోర జూచు వాడు
దుర్గతని జెంపు నిహపర దూరుడగుచు
భూరిమయ... 33

పరువుపాడై జను పౌరుష మణగారు
కులము గోదావరి కూల జరుగు
మహిమ మర్యాదలు మంటిలో గలియును
చదువులు సంధ్యలు చట్టువారు
ప్రజ్ఞలు బుద్ధులు పరలోక మేగును
గొప్పలు కీర్తులు తుప్పరెక్క
ధర్మసూర్గము నీతి నిర్మూలమైయుండు
సకల ప్రతిష్ఠలు సన్నగిల్లు

పంశమందున నొక పాప వర్తనుండు
బుట్టుటను జేసి బుధుల కీ భూమియందు
భూతిమయ... 34

గడియ లోపల పెక్కు కల్లలాడగ వచ్చు
నాడిన మాట లేదనగ వచ్చు
అప్పుల నెగవొచ్చి చెప్పుకొమ్మనవచ్చు
జుట్టులు జుల్కగా జూతవచ్చు
తనవాడనక బాధలను బెట్టగా వచ్చు
మిత్రఘాతకవృత్తి మెలగ వచ్చు
నోరుల కొంపల పాప మూహ సేయగవచ్చు
తనయులనైన బోడరప వచ్చు

గాసి యమలోక బాధ యొక్కటియు, గడుపఁ,
గఠినచిత్తుల కది చేత,గాదు సుమ్ము
భూరిమయ... 35

వ్రాసినవ్రాతధా వ్రాయలేదన వచ్చు,
దప్పుజేసుక లోస దాఁచ వచ్చు
నీతి చెల్పఁగఁబోయి బూతులాడఁగ వచ్చు
పెద్దలు కాదన్న, బెసఁగవచ్చు
నింటికేఁగిన వారి నెదిరికొట్టఁగవచ్చు,
గానికూటికి నొడిగట్టవచ్చు
పలుగుకొయ్యలమాట పాటిసేయఁగ వచ్చు
బుధులవాక్యము ద్రోసిపుచ్చ వచ్చు,

గాని క్రూరులు యమభటఘనగదాభి
హతుల బొల్లాకయుంత శక్యంబె తమకు
భూరిమయ 36

తల్లి బంధెలమారి తండ్రి యప్పులమున్న
జ్ఞాతి బహుద్వేషి భ్రాత కోపి
మరదలు బహుదండి మామగా రవివేకి
యత్త దుర్గుణ గణాయత్త జీవ
మటఁవి తంతరగొట్టుమనిషి కోడలు మంచు
భాగ్య గయ్యాళి నిర్భాగ్యురాలు
చెల్లెలు గడుదొంగ యల్లుఁడుకూళ పు
త్రుడు దుర్జయుండు కూఁతురు పిసాళి

అందరికిని పెద్ద దుర్మార్గుఁడరయ తాను
యట్టి పురుషాధముని జన్మమెంచు కొంచు
భూరిమయ 37

కన్నగానికి జూదగాఁడు మిత్రుఁడు మద్య
    పానవృత్తికిఁ గులభ్రష్టు గురువు
పరమలోభికి మలభక్షకుం డధిపతి
    గుణహీనునకుఁ బల్గుకొయ్య తండ్రి
ధర్మశూన్యునకుఁ గృతఘ్నుండు చుట్టంబు
    ముండివానికి మూర్ఖయుఁడు కొడుకు
కర్మబాహ్యునకు సంకరకులుం డాప్తుండు
    దొంగముండకు లంజ తోడునీడ

యగుచు నన్యోన్య సంబంధ మమరియున్న
యట్టి వారలె నితిగాంచిరి ధరిత్రి
భూరిమయ ౮౮

తండ్రి దూషించి పెద్దల నుతింపఁగనేల
    తమ్ములఁ జెరిపి సద్ధర్మమేల
తల్లిని దన్ని బాంధవ పూజనం బేల
    మిత్రుని విడిచి పై మేళ్ళవేల
గురుని నిందించి భూసురుల వేఁడఁగ నేల
    బిడ్డనమ్మి యొకంత్రఁ బెంచనేల
యాశ్రితు నటు దోలి యర్థి రక్షణమేల
    పెనిమిటి దిట్టు దైవనుతియేల

యెఱుఁగనేరని మూఢులకేమి చెప్పఁ
దెలియఁబడవచ్చు యమసభాస్థలము నందు
భూరిమయ ౮౯

ఇంట్ల దోఁచుక రాతిగుళ్ళు గట్టఁగనేల
    యిళ్ళు బుచ్చుక లోఁట లేయనేల
ప్రజలఁ బీడించి ధర్మము సేయఁగా నేల
    దాన్లగొట్టి సుపర్ణదాన మేల

మాన్యములొ కబళించి సుఖము సేయుఁగ నేల
సాధులఁ జెరిపి పై శాంతు లేల
బుధుల సొమ్ము హరించి భూరి యివ్వఁగనేల
పురములు గూల్చి గోపురము లేల

యిందుకు ఫలంబు దేహాంతమందె తమకు
నెఱుఁక బడుగాక కూళల కేల చెప్ప
భూరిమయ.. 40

బురదగోతుల లోనఁ బొరలాడు టుంతకు
సారచందన గంధ చర్చయేల
పరగళ్ళ వెంబడి తిరుగు గాడిదికి వి
శాల మందిర నివాసంబు లేల
బయల పుల్లెలు నాకి బ్రతికెడు కుక్కకు
సరసాన్న భక్ష్య భక్షణము లేల
యదవుల చెట్టెక్కి యాడు కోతికి రత్న-
సౌధాగ్రసీమ సంచార మేల.

మూర్ఖ జనులకు సతత ప్రమోదకరణ
సాధు సజ్జన గోష్ఠి ప్రసంగ మేల
భూరిమయ... 41

పసుగురు మెచ్చి శాబాసు నన్నది మాఫు
వడి మృగంబుల జిక్కునడిన మీటు
వ్యాఘ్రసింహాముల నుక్కణగించునది వేటు
యఖిల ఫలోత్కృష్టమైన తో టు
నిండుగా బహుజూను లుండుసదే పేటు
యిల్లాలు గల్గుట యిటి వేటు
పసులచే సాఫింపఁ బడకయున్నది కోటు
పడి పుండి సదుపు చున్నదియ దాటు

విన్న వారికి హృద్యమై యున్న పాట
కన్న వారికి చిత్రమై యున్న నాట
భూరిమయ... 42

కలిమెంత గలిగిన దొంగ వాపత్తులు
తమ రెన్ని విధములఁ బన్నుకొన్నఁ
తపమెంత గలిగిన తప్పదు కర్మంబు
తోఁచక తమరెంత చుఁఖ పడిన
చదువెంత గలిగిన పదలదు దారిద్ర్య
మూరకె తపు రెన్ని యూహ్యఁ జనిన
బలమెంత గలిగిన దాయవు వ్యాధులు
తమరు నెన్నో యుపాయముల నున్న
యనుభవంబులు దప్పించు కొనఁగ శక్తి
గల్గునే స్వామి నీ యనుగ్రహము చక్క-
భూరిమయ... 43

కలిమెంత యున్న బీదలఁదెప్పగా వచ్చు
విద్య యెంతున్న గర్వింప పలదు
ధనమెంత యున్న మత్తత పహింపఁగ పచ్చు
దొరతనం బెంతున్న క్రుళ్ళ పచ్చు
వీర్యం బచెంతున్న చిచ్చవీఁగఁగ పచ్చు
తపమెంత యున్న క్రోధింప పలదు
బలమెంతయున్న దుర్బలు నదెంతన పచ్చు
ప్రజ్ఞ లెన్నున్నఁ జెప్పంగ పలదు
సాటిఁజెప్పిన యీమాట పాటి జేసి
చున్న మనుజులు బహుకెట్ట నాటి గలరు
భూరిమయ... 44

పరవంచనా బుద్ధి పాటిసేయఁగ వద్దు
విబుధులతో గోష్ఠి విడువ వద్దు
ఉపకారి కపకార మూహసేయఁగ వద్దు
అస్మ్యుల నింపోక్తు లాడవద్దు
పెద్దలు తగవుజెప్పినఁ ద్రోయగా వద్దు
పరుల బాగుకుఁ జింతపడఁగ వద్దు
పలుగు కొయ్యలను జేపట్టి యుండఁగ వద్దు
ఽవవిష్ణు దూషణల్ సేయ వద్దు

ఇది యెఱుంగని కూళల కేల చెప్పఁ
తెలియఁబడపచ్చు యమ సభాస్థలము నందు
భూరిమయ... 45

ఆత్మకన్యా విక్రయాసక్తునకు మత
మూషకుండగు కూకుడుండు దలఁప
పదయుగ క్షాళనాభావభోజికి మురా
చారుడై తగు శిరస్నాన రతుఁడు
విప్ర వర్గ క్షేత్ర విత్తహారికి యప
రాధియౌ నగ్రహార ప్రదాత
సతత సంధ్యాకర్మ సంత్యక్తునకు మహా
వ్రతుఁడునౌ యజ్ఞదీక్షాపరుండు

అహహా యీ కలికాల మహాత్మ్య మరయ
వింతయ్యెఁదోఁచెఁగడ ఛరాభ్యంతరమును
భూరిమయ... 46

రణభీరునకు దారుణ చర్యుఁడై తోచు
ప్రబల సంగ్రామ ప్రవర్తకుండు
సస్మిత భాషికి నసహ్యాలాపుఁడై యుండు
ఘనకర సత్కవార్థ ప్రతుండు

జడమానసునకుఁ బ్రబేలుడి గాయపలెనుండు
సరస తరోక్తి ప్రసంగశాలి
పాపకారికి దుష్ట భాపనుఁడై తగు
పుణ్యకార్యారంభ బుద్ధిచరితుఁ

డహహ యీ యుగధర్మంబు లరయుఁదరమె
యిట్టి కుమతులె సుజనుల నెన్నుచుంద్రు
భూరిమయ... 47

చందన గంధంబు చర్చసేయుట దొడ్డె
బురద దాల్పదె దున్నపోతు మేన
బంగరు తగటి దుప్పటి గప్పగొప్పానె
గంగిరెద్దుకు లేదె రంగుబొంత
రమణీయ రత్నహారముఁ దాల్చయొకనీచె
వేసగానికి లేవె వింతపేర్లు
ఘనతరంబగు సొమ్ము గణియించప్రతిభానె
వారకాంతకు లేదె భూరిధనము

వైభవంబున కవి గాపు వరుస లరయు
అమితదానయశఃప్రకాపములుగాని
భూరిమయ... 48

కస్మలిష్ఠల జంపగడఁగఁ జూచినంపుడి
తల్లి గాదొక విషపర్లిగాని
తలిదండులపు హానిఁగలుగఁజేసినవాఁడు
కొడుకుగాఁడొక పెద్దపడుపుగాని
తనయుల నందండఁ దరమికొట్టెడివాఁడు
తాతాగాఁడొక యమదూతగాని
తమ్ములఁజెఱుప యత్నమ్ము జేసెడివాఁడు
సన్నగాఁడొక మొండి దున్నగాని

తనదు దాయాదులను బ్రోవఁదలఁపఁడేని
నరుఁడు గాఁడతఁడు వానరుడుగాని
భూరిమయ... 49

కాయంబు మృదుగతి కంకటి యెఱుఁగునే
పుష్పవాసన చీడపుర్వు గనునె
పాయసరుచి తెడ్డుబద్ద గ్రహించునె
తేనెతీపిని సిద్ధి తెలియఁగలదె
సాన చందనగంధ సౌరభ్య మెఱుఁగునె
సూత్రంబు మౌక్తిక శుద్ధి గనునె
జలము మహాత్మ్యంబు దెలియనేర్చునె కప్ప
అడవి యోషధిసత్వ మరయఁగలదె

తులువమానిసి పెద్దలఁ గలసియున్న
గాని వారి గుణంబులుఁ గాంచఁగలడె
భూరిమయ... 50

ఎలుకలఁజంపి పిల్లులకుఁ బెట్టించి గు
ప్పల చుమువూది సాచ్యముల కొసగి
కప్పలబట్టి నీరక్కట్టెల కొప్పించి
లేళ్ళ భండించి తోడేళ్ళ కిచ్చి
బలు చుప్పలను ద్రుంచి పులుల ముండటఁబెట్టి
బక్కలనక్కల పాలు చేసి
ఫలపుష్పవనము కట్టెల క్రింప జూచిచ్చి
పొట్టచేల్కోసి యాబోతుమేపి

వట్టి తమపంచి ధర్మాత్మ్య లవనిలోన
గలరెయని మోటుకొయ్యలుఁ బలుకు చుంద్రు. ...
భూరిమయ... 51

గడుపిశాచమురీతి నెడపక భక్షించి
గ్రామ సూకర మట్లు గడుపు పెంచి
గాడిదె యికిలించు గతిని పళ్ళికిలించి
గొప్ప యా బోతులాగున మదించి
ముదికోతి లాగున మొకము బిడాయించి
వరడు పోలికె యిక్కువలు గవించి
దున్న చొప్పున పెద్ద పిన్నల దొలగించి
తలపుచ్చు శునకంబువలె వరించి

మించి తాబెద్దనంచు గర్వించియున్న
హీనునకు గీర్తి గల్గునా యెంచిచూడ
భూరిమయ .....

52

కౌటిల్య మెక్కువ కార్పణ్య మధికంబు
మాత్సర్య మురవు దుర్మదము తరుచు
కోపంబుగాటంబు క్రూరత్వము ఘనంబు
గర్వంబులావు ముష్కరతదొడ్డ
దారుణత్వము పెల్లు దౌర్జన్య పటిగొప్ప
జారత్వ మెచ్చు దౌష్ట్యంబు పెక్కై
చాంచల్యగుణము విస్తారంబు చాపల్య
మతిధూర్త మన్యాయగతి సమృద్ధి

గలిగి వర్తించు పాపచిత్తులు హసించి
యెగ్గులెన్నెడు రార్యుల సిగ్గుపూని
భూరిమయ .....

53

సదమల స్తుత్యపంథమునకు దౌర్జన్య
కారిహీనుని బెడ్డగా నమర్చి
సంతత సాధు నిశ్చల పుణ్యపథికి
బ్బలుగు గయ్యాళిని భార్యగూర్చి

బహుధర్మ కీర్తితత్పరునకు దుర్జనా
కరు మూర్ఖుఁదసయునిగా నొసర్చి
సరస సౌందర్య లక్షణ కళాచతికి ము
ష్కరపురూపుని భర్తగాఁ గుదిర్చి

ఆబ్జభవుఁడు తదీయపూజ్యత్వ మెల్లఁ
బనికి రానియ్యఁడది యేమి పాప మొక్కొ
భూరిమయ 54

కొండంత విత్తంబుఁగూడఁ బెట్టిన నేమి
దానహీనుండైన హీనవుండు
నిఖిల విద్యాభ్యాస నిపుణుఁడైనను నేమి
యమిత దుర్గర్వాంధుఁడైన మనుజుఁ
డురుతర సంపత్తు లొదవియుండిన నేమి
దీనరక్షా శూన్యుఁడైన జనుఁడు
బహుకాల మాయువు బడసి యుండిన నేమి
యపకీర్తి భాజనుండైన నరుఁడు.

యిట్టివారల గొప్పల నెన్నుచున్న
పురుష నవివేక మెంతనిఁబొగడఁబచ్చు
హరిమయ 55

చతురంగ బల సముద్ధతి నిగ్రహించనేమి
యాపన్న రక్ష సేయుని నిష్కృష్టుఁ
డిచ్ఛరాతల మంత సేయుచుండిన నేమి
ముష్టుఁ డోషించని మూఢ చిత్తుఁ
డస్మ దేహంబులు నాక్రమించిన నేమి
ప్రజయా ర్తి వాపి బ్రోవని ఖలుండు
బిసుము పెక్కెండలు పెక్కు పూనిన నేమి
శరణాగతులను బ్రోచని దురాత్ముఁ

డిట్టివారల సౌభాగ్య మెంచుకొలకు
వీరిఁ గొనియాడఁ బో డపస్మారి గాని
భూరిమయ... 56

ప్రభునాజ్ఞ కొలఁదియే ప్రజలమర్యాదలు
పతిశిక్ష కొలఁదియే సతిగుణమ్ము
భాగ్యంబు కొలఁదియే బంధు సన్మానంబు
తిండి కొలందియే దేహపుష్టి
మాత తీర్పుకొలంది కూతురు నడవళ్ళు
నేల మంచికొలంది చేలపంట
గురుబోధనా ప్రౌఢికొలఁది శిష్యుల తెల్వి
తండ్రి నీతికొలఁది తనయువృత్తి
గాని యెక్కువ తృణమంత గలుగఁబోదు
తోఁచ కూటకె చింతించి దుఃఖపడిన
భూరిమయ... 57

తిండిపోతుకుఁ గూటి కుండ యందునె భ్రాంతి
దురితాత్మునకు గురుద్రోహ చింత
కాపూతురున కన్యకాంతా రతాసక్తి
పలుగు కొయ్యకుఁ గాని పసుల తబఁపు
పాపకారికి సజ్జనాపకార విచార
మతిహీనగుణుకి నీచానురక్తి
ద్రోహ చిత్తునకు సద్గోష్ఠి జన ద్వేష
మతి ధనాకాంక్షి కన్యాయబుద్ధి

బాయవెప్పుడు వారల పాలికర్మ
మెట్టివియొకాని యెఱుగరా దెవరికైన
భూరిమయ... 59

దుర్బుద్ధి బలువైన దొలగును సంపత్తి
కృపణత్వ మొదవిన గీర్తి మళ్ళు
నన్యాయ మెచ్చిన నధికార మూడుచు
మదముదట్టిన జను మార్దవంబు
జాఠ్య మెచ్చిన సన్మగిలు ప్రతిష్ఠ
కుటిలత్వ మురువైన గొప్ప చెడుచు
గర్వంబు తరుచైన గౌరవంబు దొలంగు
ద్రవ్యాశ పెల్లైన ధర్మ ముడుగు
యివి యెఱుంగక వర్తించు హీనజనులు
పనికి రాకుండుదురు గడ్డి పరకకైన
భూరిమయ... 59

ప్రభువు దుర్జయుడైన ప్రజలు చేసిన కర్మ
పతి విరక్తుండైన భార్య కర్మ
అర్థాధికుడు లోభియైన నర్థుల కర్మ
కరణము చెడుగైన కాపు కర్మ
తండ్రి కుత్సితుడైన తనయపర్వము కర్మ
తల్లి నిర్దయయైన పిల్ల కర్మ
క్షితి చిక్కుడేరిన చేని యూతని కర్మ
కుటిలుడైన నృపుండు కులము కర్మ
గానివారల దుష్కర్మగాదు తలప
నెఱుగనేరక వారి నెగ్గెన్నరాదు
భూరిమయ... 60

కవిజనంబుల కుపద్రవము దల్చుట ముప్పు
బలవంతుతో వైరపడుట ముప్పు
దేశాధిపతిని నిందించబూనుట ముప్పు
గ్రామాధికారితో గక్ష ముప్పు

చెడి చుట్టమింటికిఁ జేరఁబోవుట ముప్పు
చెడుగులతోఁ బొందుచేత ముప్పు
భార్యకుఁ జనునిచ్చి పాటిసేయుట ముప్పు
పదిమంది కాదిన్న పనులు ముప్పు

మొండికొయ్యల మూట నమ్మికొని బుధులు
పాడు తంటాల పని కడ్డపడుట ముప్పు
భూరిమయ... 61

పరమ మూర్ఖుండైన సరసాగ్రగణ్యుండు
శుద్ధ జడుండైన బుద్ధిశాలి
సంకరకులుఁడైన సంపూజనార్హుండు
అవివేకియైన ప్రజ్ఞాన్వితుండు
గడు పందయైన విక్రమశౌర్య ధుర్యుండు
మలభక్షకుండైన మాన్యగుణుఁడు
పరుష భాషణుఁడైన బహువాక్య చతురుండు
ధర్మశూన్యుండైన తగవు పెద్ద

యనుచు బొగడిక గాంతురీ యవని యెంత
హీనులైనను వ్యవహారపూని యున్న
భూరిమయ... 62

సాహసౌదార్య పౌరుషశాలి యాతఁడు
పావనవంశ సంభవుఁ డతండు
నిఖిల విద్యాభ్యాస నిపుణుఁ డాతఁడు మహా
దాన కళాధురంధరు డతండు
అంచిత చతురపాయజ్ఞుఁ డాతఁడు బుద్ధి
కుశలుఁ డాతఁడు పూజ్యగుణుఁ డతండు
సదమలకీర్తి విస్తారుఁ డాతఁడు భవ్య
సరస సౌందర్య లక్షణు డతండు

ఎవ్వఁ దీద్ధాత్రిఁ బదిపల్లె లేలు చుండు
సతఁడు సత్వజనోత్తముం డనఁగ బరఁగు
భూరిమయ... 63

కుక్షింభరుని బుధ రక్షా పరుం డంచు
నతి నికృష్టుని మహాత్యాగి యనుచు
బహుబీజ సంభవుఁ బరమపావనుఁడంచుఁ
జంచలాత్ముని ధైర్యశాలియంచు
చౌర్జన్యకారిని ధార్మికోత్తముడంచుఁ
గఠిన చిత్తుని దయాకరుఁడటంచు
ఘారకర్ముని పరదార పర్జితుఁడంచు
నుత్తమూఢుని శాస్త్రవేత్తయంచు

గవులు కక్కార్తి చేతను గడుపుకొఱకు
సన్నుతింతురు మదిలో విచారపడక
భూరిమయ... 64

పండితశ్రేణికి బ్రబలమాత్సర్యంబు
ఘన కవీంద్రులకు యాచక గుణంబు
భాగ్యపంతులకు పైభవ మదోద్రేకంబు
సత్కులోద్భవులకు ఘారవృత్తి
భవణీసురులకు సత్కర్మాసపేక్షత
విద్వాంసులకు పర్వినయగరిమ
నరనాథులకు నీచపురుషసాంగత్యంబు
తాపసోత్తములకుఁ దామసంబు

సలుప గల్పింపఁడేని తస్మహిమఁ బొగడఁ
దరమె యెప్పటికైన యిద్ధాత్రియందు
భూరిమయ... 65

కలిపురుష ప్రతీకాశులై దగుమోటు
పశులగాపరులు భూపాలులైరి
చెడుగు కొంచెలకెల్ల బొడమిన గడుతొత్తు
కొడుకులు దొరలైరి గురుతు దనర
జారచోరులు దురాచారులన్యాయ ప్ర
చారులు ప్రబలులై గేచుచుండ్రి
మాలలు తమ్ళ్ళు మంగళ్ళు సంబులు
బలువెజ్జులైరి భూతలమునందు
నిర యీ యుగధర్మంబు లరయమనికి
విస్మయకరంబులై గనుపించుచుండె.
భూకిమయ... 66

పలువురు ఛీ యన్న పనులు పెక్కొనరించి
పలుమరు పరుష భాషలు పచించి
పూట పూటకు మాంసపుంజముల్ కబళించి
తనవైభవమున మత్తత వహించి
పలుగు కొంచెము పెద్దలంజేసి మన్నించి
బుధసంగతి కహస్య బుద్ధిగాంచి
అన్యాయమున విత్తమార్జన గావించి
పెల్లుగాడిండిచే యొళ్ళుబెంచి
యించుకంతయు సద్వృత్తి యెఱుగనట్టి
హీనునకుబొరుషము గద్దెయెంచిచూత
భూకిమయ... 67

లంగదంగడ బిచ్చమడిగి వేసాల్ వేసి
జాబులు వెచ్చి పైకార్లు బట్టి
జూజార్లు నుడిచి సవాలులు మోసి గు
రాం మేపియు గుసిరాళ్ల ద్రవ్వి

పొగచుట్టలం బీల్చి బోగంపు చానల-
యిండ్లు కావలియుండి యెఱుక చెప్పి
పశువుల..గాసి తెప్పలు వేసి ముండల
దార్చి లంజలకుఁ బాదంబు లొత్తి
పాట్టుఁబడి మీఁద దొరయైనవాఁడు ధర్మ
నీతి మార్గంబు నడుపగా నేరగలడె
భూరిమయ... 68

ప్రజలనందఱ బాధపఱచుటకై బుట్టి
యాచకాళులఁ దిట్టి యవలగొట్టి
సరస మహా కవీశ్వరుల కెగ్గులు గొట్టి
కొంటెల నలుగుర గూడగట్టి
పూర్వప్రతిష్ఠలు భూమిలోనికి మెట్టి
పండితోత్తముల రాకుండఁబట్టి
బీదల మనవి దెల్పిన మార్మ్రొగమువెట్టి
ప్రబల సంపత్తి గర్వమున దొట్టి
నట్టి క్రూర నృపాలుఁడు గట్టిదనము
దిట్టముగ భవ్యకీర్తి చేపట్ట గలఁడె
భూరిమయ... 69

పలుగు గయ్యాళిదెబ్బల గండు పలుగాడి
మూలుగుబోతు బల్ మాయ లేడి
పిసినిగొట్టు పిసాళి పెంకె బొంకుల పుట్ట
చెడుగు నిక్కులయిక్క చెనఁటిమంకు
టకుబాజు కల్లరి టాటోటు గడుమోటు
బంచెల పుట్టిల్లు నంచగత్తె
బంపుల రాట్టంబు రప్పలమూక తం
టాకోరు రంతులతావు మచ్చు

ఇట్టి బేర్జంపుఁ బెండ్లాము నేలుచున్న
నరుని దౌర్భాగ్య దశ యెన్న నొరులఁబోలె
ఘోరిమయ... 70

దానధర్మ దయావిహీన మానసురాలు
సకల మాయా వాచ జన్మ్మరాలు
గురుతరానేక దుర్గుణ గణాన్వితురాలు
బహుజనోపద్రవ సహితురాలు
భూతభేతాళ ప్రభూత భీకరురాలు
సతతాన్యనిందా విచారురాలు
భూరి కోపవికార భార దారుణురాలు
పరజన ద్రవ్యాపహరణురాలు

యెన్న నిటువంటి పెండ్లాము నేలుచున్న
పురుషుని యభాగ్య మెంతని బొగడవచ్చు
ఘోరిమయ... 71

కులుకు మిటారి పూవిలుతు చేతి కటారి
భంగరు బొమ్మ కప్రపుఁ దిమ్మ
యన్నుల తలమిన్న చిన్న సంపెఁగ చున్న
గోముల నడుదీవి గుజ్జుమాలి
వన్నెలదొంతి మచ్వంపు పువ్వుల బంటి
రతనాల తేటి వరాల మూట
పండు వెన్నెల సొరు బలుమానికపుతీరు
వలపుల మొక్క మేల్ తలుపుచుక్క
చపలగ వర్తియున్న చెలి గూడి యలరు చున్న
పురుషుని యభీష్ట మెంతని బొగడవచ్చు
ఘోరిమయ... 72

గమగమ పంచు చక్కని మల్లెపూచెండు
తమ్మి వాల్గొమ్మచే నిమ్మపండు
నిగనిగలాడు బల్సొగసు కల్వ సరంబు
రంగారు బంగారు బొంగరంబు
పచకలీసు మూనికపు తీరు సలాక
నీటొప్పు విప్పు పన్నీటి చాక
మిలమిల మెఱయు క్రొమ్మించు మించుల తీరు
తలతలల్ జూపు ముత్యాల కోవ

యెన్న యిటుపంటి లేయున్ను మిన్న దొరకు
మున్ను నిన్ను సుతుల్ గొన్న యన్నరుగరు
భూరిమయ... 73

చిరతర సౌభాగ్య గరిమ పార్వతి బోలి
వర భోగముల శచీ తరుణి బోలి
బహుతరోత్కృష్ట సంపద నిందిరను బోలి
చతుర మంజూక్తి భారతిని బోలి
రూప విభ్రమ కళాప్రౌఢిని రతి బోలి
సంతతక్షమను భూ కాంత బోలి
భూతి పాతివ్రత్యమున నరుంధతిని బోలి
ఖ్యాతి సంతానాప్తి నదితి బోలి

చెలగుచున్నట్టి యిల్లాలు గలిగెనేని
పురుషమణి పుణ్య మెంతని పొగడవచ్చు
భూరిమయ. 74

సుచతుల ముచిపెంపు సొంపు పాపలకును
నసబోండ్ల చిన్నారి నగవులకును
పుణ్యపల గడితంపు సొగసు చెయ్యులకును
సువిదల గడు వింత యొప్పులకును

చిలుకల కొల్కుల చిన్నె పన్నెలకును
నలిపల దద్ద యొయ్యారములకు
మెలతల నీటుకు మేలుకోపులకును
జెలియల బలితంపు జెలువెముకు

బలునిదాబారి పెదలే పలచి తొలి
జిక్కిరని వించు నొరులకు జెప్పనేల
భూరిమను... 75

భామల చెలుపంపు మోము దమ్ములకును
నబలల లే జెక్కు ఒద్దములకు
గొంతల సిబ్బెంపు గబ్బిగుబ్బలకును
సంగనామణుల నూగారులకును
కలకంఠకంఠుల కమ్మ వా తెలులకు
సుందరాంగుల వాలు జూపులకును
బల్లవపాణుల మెల్లని నడలకు
మందయానల ముద్దు మూటలకును

గొంచి పులకించి ధృతి సంచలింపకుండ
నిలువగా శక్యమౌనె యానలువకైన
భూరిమయ 78

ఒకమాటు వాసంతపికవధూకాకలీ
ధ్వని సద్కిక్కంత నాదముల మించి
యొకమాటు నిర్మల ప్రకటశరశ్చంద్ర
చంద్రికా రుచిర హాసముల నెలపి
యొకమాటు నిశిత దర్పక ధసుర్జ్యా ముక్త
శరజాలనిభ కటాక్షముల నించి
యొకమాయి రత్నకంచుక చారుకుచలస
త్తాంచు తొక్కించుచు గానుపించె

తరుణు లెంతటి ధీరుల ధైర్యమెల్ల
జూరగొంచురు కన్నెత్తి జూచిరేని
భూరిమయ 77

ఒకమాటు కెమ్మోవి యొరపు రాజింపంగ
సూటిమీఱగ జిన్ని పాట పాడి
యొకమాటు గుబ్బలయుబ్బున సడలిన
పయిట మెల్లనె పొందుపడగఁదిద్ది
యొకమాటు గడితంపు టొయ్యారములు దోఁప
గిలకిల మసుచు నవ్వులనుఁజొక్కి
యొకమాటు తేనియ లుట్టి పడ్డటుపలె
జిలిబిలి ముద్దుపల్కుల దనర్చి
చెలియ లీ రీతి పురుషుల చిత్తములను
గరుఁగఁజేతురు భృత్యులుగాఁగ దమకు
భూరిమయ 78

అన్నదమ్ములు కర్మమని మొత్తుకొందురు
అక్క చెల్లెండ్రు హా యసుచు నుండ్రు
చుట్టాలు పదుగురు చుల్కఁగాఁ జూతురు
తల్లి లోలోపల బ్రుళ్లచుండు
జ్ఞాతివారలు చాల చప్పట్లు గొడుచురు
వదినెగారులు దెప్పి గదుముచుండ్రు
ఇరుగు పొరుగుల వార లిండ్లకు రానీరు
పెండ్లిండ్లకైనను బిలుప రెవరు
శ్రీహరీ ! బొంగతనమెంత చెడ్డతప్పి
యెంచగా నీడు దానికి నేడి లేదు
భూరిమయ..... 79

తలక్రిందుగాను వేదము జెప్పగా వచ్చు
బహు మంత్ర సిద్ధులుఁ బడయవచ్చు
సకల శాస్త్రములు ప్రసంగింపఁగా వచ్చు
తీర్థయాత్రాసక్తిఁ దిరుగవచ్చు
సతతోపవాస నిష్ఠలు గాంచగా వచ్చు
సర్వ పురాణముల్ చదువ వచ్చు
నృత్త గీతాదులన్నియు నేర్వఁగావచ్చు
నఖిలగారుడ విద్య లాడవచ్చుఁ

గాని దారిద్ర్యబాధ యొక్కటియుఁగడువ
శక్తిఁ గలుగదు నేలాటి జనునికైన
ధూరిమయ... 80

క్షితినాథు చేత తాజీము చెందఁగ వచ్చు
బుధులచే మన్ననఁ బొందవచ్చు
జనులలో బహుయోగ్యు డనిపించుకొనవచ్చు
బుధులలోపలఁ గొప్పఁ బొందవచ్చు
జ్ఞాతులచే మహోత్సవముఁ జెందగవచ్చు
కులములోఁ బెద్దయై మెలఁగ వచ్చు
బరులచేఁ బాదముల్ పట్టించు కొనవచ్చు
వీరులలో ఖ్యాతి వెలయవచ్చు

నవని లోపల యెట్టివాఁడైనఁ గాని
యుంచితంబుగ పది కాసు లబ్బియున్న
ధూరిమయ... 81

ఉపయోత్సమయముల నొగి నిద్రగనువాని
బలుమూరు కొండెములు బలుకువాని
సతతంబు పరుష భాషలు పలించెడివాని
యన్యాయ పర్తనుం డైన వాని

బహుగుణాన్వితయైన భార్య గూడని వాని
మలిన దాసీ క్రీడసలుపు వాని
కొఱగాని సంకరకులుల గూడెడు వాని
కాని కూళ్ళకు నొడిగట్టు వాని

క్షితిని నిటువంటి జనుల లక్ష్మీకటాక్ష
మూన దరయగ యించుకంతైన గాని
భూరిమయ... 82

తనుదాను నుతిజేసికొనెడు వాడొకమూర్ఖు
వలదన్న పనిచేయువాడు మూర్ఖు
పలుగు పెండ్లాము జేపట్టు వాడొకమూర్ఖు
చాడి చెప్పగ బూనువాడుమూర్ఖు
తనకన్న ఘనుడు లే డనెడు వాడొకమూర్ఖు
వనితకు జనువిచ్చు వాడుమూర్ఖు
కొఱగాని వారల గూడు వాడొకమూర్ఖు
పలుగాకివలె ప్రేలువాడుమూర్ఖు

దనరి తనవాండ్రు జేసిన తప్పుపనికి
మోద మలరెడు వాడొక మూర్ఖు సుమ్ము
భూరిమయ... 83

దుర్జయోద్యోగికి బూర్ణాయు వది సున్న
కుటిలచిత్తునకు సద్గోష్ఠి సున్న
పాపచిత్తునకును బరమార్థ మది సున్న
క్రూరాత్మునకు సాధుగుణము సున్న
సజ్జనద్వేషి కీశ్వర సహాయము సున్న
జ్ఞానహీనునకు మోక్షంబు సున్న
ధర్మహీనునకు సుత్తమలోక గతి సున్న
కామాంధునకు బుణ్యకర్మ సున్న

బహు దురాచారుఁడై యెప్డు బరగుచున్న
జనుల కిద్ధర మా కటాక్షంబు సున్న
భూరిమయ... 84

వచ్చిన యపకీర్తి చచ్చిన పోవదు
తీర్చి పుచ్చక యప్పు తీర దెపుడు
చేసిన కర్మంబు చెల్లదు కుడువక
చావు దప్పదు యెంత జడిసియున్న
దేహాంతమునఁగాని దెలియువు తనపాట్లు
జననింద కంటెను జావు మంచి
దైవంబు తన్నుమాత్రమె బ్రోచుచుండదు
పదుగురి మాట తప్పదు ధరిత్రి

యెంత బల్లువైన దొర నాశయించియున్న
గలుగనేరదు భాగ్యహీనులకు మేలు
భూరిమయ... 85

తనువారు లాతివారని భేద మరయుఁడు
తివిరి యాపదల నొందించుటకును
శత్రు మిత్రులయంను సమమైన బుద్ధిగాం
ఛించును భంగించి జెబుపుటకును
ఉపకారి నపకారి నొకరీతిగాఁ జూచి
కావించుఁ నెంతటి ఘాతయైన
గురువును దైవ మేకో భావ మనుకొని
దొడరి చేయును యెంత ద్రోహమైన

అనుచు నీరీతి జనులు తన్నాఁడుకొపఁగ
బ్రతుకు మనుజుండు జీవచ్ఛవంబు గాఁడె
భూరిమయ... 86

పెద్ద లెవ్వరు పేరఁబిలిచి మాటాడరు
భార్య యెప్పుడు తూల బలుకుచుండు
బంధువులు నలుగురు పాటి సేయఁగఁ బోరు
తనవార లంత ఛీ యనుచు నుండ్రు
పరమార్థ సాధనోపాయకర్మ మడంగు
నిల్లు నొక్కును గూడ గుల్ల యగును
అంది పొందిన వార లందఱు తేలిక
బట్టి బల్‌గెగ్గీలు గొట్టుచుండు

రవనిలోపల జారత్వ మరయ హాని
యెంచిచూచిన బురుషుని కేది లేదు
భూరిమయ... 87

పితృ మాత్యులకు మనఃప్రీతిగా మెలగుచు
గురువులపై భక్తిఁ గుదురుకొలిపి
పెద్దలఁగని చాల ప్రేమ పూజింపుచు
దీనుల బోషించి తెఱ వెఱిఁగి
బంధు విధేయుఁడై బహు జన మిత్రుఁడై
సాధుసజ్జన గోష్ఠి సలుపుచుండి
పరకాంతలను మాతృ భాపంబుగా జూచి
సంతత ధర్మ ప్రచారుఁడగుచు

మెలఁగు చున్నట్టి వాఁడె పో దలప భవద
ఖండ కారుణ్యమునకుఁ బాత్రుండు సుమ్ము
భూరిమయవాస కోలంక పురనివాస
మదనగోపాల రాధికా హృదయలోల! 88

గువ్వలచెన్న శతకము

వేమన చౌడప్ప శతకముల ధోరణిలో రచింపబడిన శతకము లందు గువ్వల చెన్న శతక మొకటి. ఈ శతక కర్తృత్వము వివాదాస్పదముగ నున్నది. క్రీ.శ. 1923 నాటికి తమకు లభించిన ఆధారము - ఆంధ్రపత్రిక ఉగాది సంచికలో ప్రకటితమైన వ్యాసము - ననుసరించి వంగూరి సుబ్బారావు గారు వజ్రపంజర మరుస్థందన - గువ్వల చెన్న శతకములను పట్టాభిరామ కవి కృతములుగ నూహించిరి. పదునేడవ శతాబ్దినాటి అప్పకవి వజ్రపంజర శతక పద్యమును లక్ష్యముగా నుదాహరించినందున పట్టాభిరామకవి అంతకు ముందే అనగా 1600 ప్రాంతమున జీవించియుండునని సుబ్బారావుగారు భావించిరి. కాకినాడ గ్రంథాలయము వారు ఈ శతక ప్రతిని సంపూర్ణముగ ప్రకటింప నున్నట్లు సుబ్బారావుగారు అప్పటికే వినియుండిరి. వారు శతక కవుల చరిత్రలో చాటుపద్య మణిమంజరి చాటుపద్య రత్నాకరము లందుదాహృతములైన పదునాలుగు పద్యములను మాత్రమే పరిశీలించిరి.

శతక కర్తృత్వము, కవి కాలము అను అంశములను గూర్చి వంగూరి సుబ్బారావు గారి అభిప్రాయము పునఃపరిశీలనార్హము. గువ్వల చెన్న శతకము పట్టాభిరామ కృతమనుటకు స్పష్టమైన ఆధారములు లేవు. శతక నామము ననుసరించి మాత్రము గువ్వల చెన్నుడు ఈ శతకమును రచించినట్లు లేదా అతనిపేర - రచింపబడినట్లు భావింపవచ్చును. ఆత్మసంబుద్ధిపరముగ వేమన ననుసరించి, ఈ కవి శతకమును రచించియుండును. గువ్వల చెన్నుని ప్రస్తుత శతకము నందొకటిరెండు సందర్భములందు ప్రస్తావింపబడినది. శతక పద్యము లందు పాశ్చాత్య సంస్కృతి తత్ప్రభావము తెలుగువారిపై ప్రవేసించిన అంశము బహుళముగ గలదు. ఈ ఆధారము ననుసరించి గువ్వల చెన్న శతకము

పదునెన్మిదవ శతాబ్దినాటి దని భావించుట కవకాశము కలదు. ఆత్మసంబుద్ధి పరముగ వ్రాసినచో గువ్వల చెన్నడే ఈ శతకకర్త అనుటకెట్టి సందేహము లేదు. గువ్వల చెన్నని కాలమును గూర్చి ఆతనికి సంబంధించిన కథలనుగూర్చి కొందరు విపులముగా వ్రాసిరి. కాని అవి అన్నియు ఊహలపై అక్కడక్కడ ఆ నోట ఈ నోట ప్రచారమునన్న గాథలపై ఆధారపడినవి.

గువ్వల చెన్న శతక పద్యములు నూటికిమించి యున్నవి. వీనిలో కంద పద్యముల సంఖ్యయే అధికము. చాటుపద్య సంకలన గ్రంథములలో కొన్ని ప్రకృత పద్యములు కూడ ఉదాహృతములు. కందపద్యము లన్నిటియందు గువ్వల చెన్నా అను మకుటమే కలదు. ఒకదానిలో బిజనవేముల చెన్నా అని ఉన్నది. కొన్ని పద్యములకు పాఠాంతరములును కలవు. చౌడప్ప శతక పద్య పాదము లిందు కొన్ని చేరినవి. ఈ రెండును ఆత్మసంబుద్ధిపరమైన కంద పద్యశతక ములు. వీనిలోని సామ్యము ననుసరించి జనుల వ్యవహారమున కొన్ని మార్పులు కూడ కలిగినవి. వీనిని కొంతవరకు పరిష్కరించి వావిళ్ళవారు 111 పద్యము లతో ఈ శతకమును ప్రకటించిరి. గువ్వలచెన్న శతకమున పద్యములు మరి కొన్ని కలవు. కొన్ని పాఠములుకూడ పరిష్కరించదగి యున్నవి.

చౌడప్ప వేమనల ననుకరించి గువ్వల చెన్న శతకకర్తకూడ సమకాలిక వ్యవస్థను సమీక్షించి రాజకీయ, మత, సాంఘిక, ఆచారవ్యవహార, ప్రకీర్ణాంశము లను గూర్చి నయమార్గమునను అధిక్షేపధోరణిలోను తనకు తోచిన రీతిలో విమర్శించెను. కొన్ని పద్యములలో సామాన్య నీతులు, పూర్వ కవుల ధోర ణిలో ప్రసిద్ధ నీతిశాస్త్రశ్లోకానుసరణములుగ ఉపదేశాత్మక రీతిలో పచింపబడి నవి. ఇందును కొన్ని నిజపరిశీలనకు వచ్చిన అంశములు చేర్చబడినవి. గొంగడి ప్రశస్తిని గోంగూర రుచిని చాటిన పద్యము లీ సందర్భమున ప్రత్యేకముగ గమ నింపదగినవి.

పాశ్చాత్య నాగరికత అప్పుడప్పుడే తెలుగుదేశముపై ముద్రవేసిన కాలమున వెలువడిన శతక మిది. మారిన వ్యవస్థను అస్తవ్యస్తమైన స్థితిగతులను

పాశ్చాత్య నాగరికతా వ్యామోహము నొందిన మనఃప్రవృత్తులను, ఆచార వ్యవహారములను ఈ శతక కర్త నిశితముగ విమర్శించెను. తిలకము జుట్టు త్యజించి తెల్ల యిజారు టోపి ధరించి శ్వేతముఖులుగా రాణించుటకు యత్నించిన ద్విజులను, కుక్కలను పెంచి ప్రక్కలనిడి ముద్దాడి అనుదినము సబ్బునీటిచే కడుగువారిని కవి నానావిధములుగ మందలించెను. పాశ్చాత్య నాగరికత పట్ల తెలుగువారికి కలిగిన వైముఖ్యమును వెల్లడించిన స్థితి యిది.

కులస్త్రీలు నృత్య నాట్య సంగీత విద్యలను కులవిద్యలుగా నభ్యసించుట-పక్షిశ్న దుర్వర్తనము-పాశ్చాత్య నాగరికతా వ్యామోహము కవిత్వము-మున్నగు వానిని వస్తువుగ స్వీకరించుటలో శతకకర్త కొత్తదనమును చూపెను. చౌడప్ప 'పస' గల అంశముల నన్నింటిని ఒకచో చేర్చి చెప్పినట్లు ఈ శతకకర్త వివిధ ధ్వనులను వాని ఆధార స్థానములను ధ్వన్యనుకరణ పదముల కన్వయించి విపులముగ వివరించెను. కసకస-రుసరుస-కరకర-పరపర-గుడగుడ-బుటబుడ-లొడలొడ మున్నగునవి ఇట్టివి. కవిత్వమునకు సంబంధించిన విద్యల పరిస్థితిని సమీక్షించి సరస్వతి చర్యలు కూడ చిత్రవిచిత్రగతిని సాగుచుండునని కొన్ని పద్యములలో చిత్రించెను.

సూక్తిప్రాయములైన నీతులు అధిక్షేప, అర్థాంతరన్యాస, అన్యాపదేశ దృష్టాంతరీతిలో సాగినవి. పండిరి మండిరమగునా? తం పరువు నోరె చెప్పును, చెలమైన మేలు కాదా కులనిధి యంచోధికమ్ము అన్న పద్యభాగము లిట్టివి. బూతు పదముల నుపయోగించుటలో ఈ కవి చౌడప్ప ననుకరించినట్లు తోచును. అశ్లీలార్థ ద్యోతకములగు ఈ పద్యములందు హాస్య అధిక్షేప చమత్కృతి కని పించును. ఇటువంటి పద్యములు రెండు మూడు మాత్రమే కలవు.

గువ్వలచెన్న శతకకర్త కందపద్య రచనయందు తనకు గల సామర్థ్యము నెచటను ప్రస్తావించలేదు. అయినను కందపద్యపు నడక, శైలి, రచనా విధానము-సూక్తి విన్యాసము ఈ కవికి గల సామర్థ్యమును నిరూపించుచున్నది.

వెలకాంత రెందరైనను-కలిమిగల లోభికన్నను-పున్నగు పద్యమీ శక్తిని చాటుచున్నవి. సుపరిచితములైన నూత్నోపమానములు, నిశిత పరిశీలనాత్మక దృష్టితో కూడిన లోకజ్ఞత, మానవ పునస్తత్వ పరిశీలనాత్మక రీతులు భావ వ్యక్తీకరణకు బిగిని చేకూర్చినవి. సామాన్యమైన అంశములను సరసమైన ఉప మానములచే వ్యక్తీకరించుట యందు, గంభీరోదాత్త విశేషముల నలవోకగా సాహస్యరీతిలో వివరించుటయందు కవికి గల నేర్పు ప్రశంసార్హము.

గువ్వలచెన్నని లోకజ్ఞత బహుముఖముగ నున్నది. నీతిశాస్త్ర శ్లోక భావములను నిశితలోక పరిశీలనాత్మక దృష్టిలో రంగరించి వ్యక్తీకరించిన పద్యము లీ శతకమున ఎన్నియో కలవు. మిత్రుని విపత్తునందు—నీచున కధికారంబును—అను పద్యము లిట్టివి.

నీతి అధిక్షేప శతకములలో సాధారణముగ కలియుగధర్మముల ప్రస్తుతి పచ్చును. పాశ్చాత్య నాగరికత ముద్రపడిన అనంతరము సాంఘిక వ్యవస్థలో కలిగిన మార్పులను గమనించి గువ్వలచెన్న శతకకర్త వాస్తవిక దృక్పథము వహించెను. వర్ణభేదములు లేక కాలక్రమమున అందరును ఆచారాపరులందు ఒకే విధానము ననుసరింతురని పచించిన సందర్భమిట్టిది.

గువ్వల చెన్న శతకము

శ్రీ పార్థసారథీ! నే
బాపాత్ముఁడ నీదు పాలఁ బడినాఁడ ననుం
గాపాడు మనుచు నాంతర
కోపాదు లడంచి వేఁడు గువ్వల చెన్నా! 1.

నర జన్మ మెత్తి నందున
సరసిజనాభు నెదలోన స్మరియించుచుఁ ద
చ్చరణములు మఱువ కుండిన
గురుఫల మగు జన్మమునకు గువ్వల చెన్నా. 2

ఎంతటి విద్యలఁనేర్చిన
సంతసముగ వస్తు తతులు సంపాదింపన్
చింతించి చూత నన్నియు
గొంతుకఁ దడుపుకొనుకొఱకె గువ్వల చెన్నా. 3

సారా సారము లెఱుఁగని
జేరజులకు బుద్ధిఁ జెప్పఁ బెద్దల వశమా!
సీరెంత పోసి పెంచిన
గూరగునా నేలవేము గువ్వల చెన్నా. 4

అడుగునకు మడుగు లిడుచుఁను
జిడిముడి పాటింతలేక చెప్పిన పలుకన్
పడఁజేసినంత మాత్రన
కొడుకగునా లంజకొడుకు గువ్వల చెన్నా. 5

ఈవియ్యని పద పద్యము
గోవా చదివించు కొనఁగఁ గుంభిని మీఁదన్
ఈ విచ్చిన పద పద్యము
గోవా మఱిఁ జదువుకొనఁగ... 6

ఇరుగు పొరుగు వారందఱుఁ
గర మబ్బుర పడుచు నవ్వఁగా వేషములన్
మఱిమఱి మార్చిన దొరలకు
గురు వగునా బ్రాహ్మణుండు... 7

అనుభవము లేని విభవము
లను భావ్యము కానియాలు నార్యానుమతిన్
గనని స్వాపపు ధర్మముఁ
గొనని సిరియు వ్యర్థ మెన్న... 8

పదుగురికి హితవు సంప
త్ప్రదమును శాస్త్రోక్తమైన పద్ధతి నడుపన్
జెదరని సిరిచ్చు హరి భ క్తియుఁ
గుదురును గడ మదిని నెన్న... 9

వెలకాంత లెండ్ల జైనను
గులకాంతకు సాటిరారు కుపలయ మందున్
బలు విద్య లెన్ని నేర్చిన
గుల విద్యకు సాటి రావు... 10

కలకొలది ధర్మముండినఁ
గలిగిన సిరిగడులకుండుఁ గాసారమునన్
గలజలము మడుపు లేమిఁ
గొలగొల గట్టు తెగిపోఁదె.... 11

తెలిసియుఁ దెలియనివానికిఁ
దెలుపం గల్గఁడే మహోపదేశకుఁడైనన్
బలుకం బారని కాయను
గొలుపంగలఁ డెవఁడు పండ... 12

చెలియలి భాగ్యము రాజ్యం
బులనేలుచు జనుల ద్వేషమునఁ జూచుచుఁ గ
న్నుల మత్తతఁగొన్నాతఁడు
కొలనికిఁ గాపున్నవాఁడు... 13

అపరిమిత వాహనాదిక
మపూర్వముగనున్న యల్పుఁ డధికుం డగునా ?
విపులాంబర వాద్యంబుల
గుపతియగునె గంగిరెద్దు... 14

పందిరి మందిరమగునా ?
వందిజనం బాప్తమిత్రవర్గంబగునా ?
తుందిలుఁడు సుఖముఁ గనునా ?
గొంది నృపతి మార్గ మగున... 15

మిత్రుని విపత్తునందుఁ గ
ళత్రమును దరిద్ర దశను భ్రాతలగుణమున్
పాత్రాది విభక్తంబున
గోత్రను గనుగొనఁగవలయు... 16

అంగీలు పచ్చడంబులు
సంగతిఁగొను శాలుజోడు సరిగంచుల మేల్
రంగగు దుప్పటులిచ్చియు
గొంగళి సరిపోల దన్న... 17

స్వాంతప్రవృత్తి గార్యా
సంతరమున మిత్రలక్షణంబు మహోద్యో
గాంతరమున బంధుత్వము
గొంతై నంతటన చూతు... 18

పురుషుండు తట్టించిన
తరుణమునం దరుణీ గుణము దరుణిదనంతన్
దొరకినఁ బురుషుని గుణమును
గురుబుద్ధీ! తెలియవలయు... 19

కలిమిగలనాడె మనుజుఁడు
విలసిత సత్ కీర్తిచేత మెలయగ వలెరా
కలిమేల యెల్లకాలము
కులగిరులా కదలకుండ... 20

బుద్ధకు వెండ్రుక లున్నన్
గడ్డము కానట్లు కార్యకరణుల సభలన్
దొడ్డగఁ జూతురు తలపై
గుడ్డలు బుడ్డంత లున్న... 21

వనజజకులులును శూద్రులు
ననియెడి భేదంబు లేక యందరు కొక రీ
తినిగొని యాచారాదులు
గుణముల సతినుండ్రు మించు... 22

కలుఁడావి సంజుడుం దిను
ఖలుసుతుఁడు పకిలెయైన ఘన పూర్ణచల్
తెలియవు బ్రాహ్మణుఁడై నను
కులపాంసనుఁ డనఁదగును... 23

వారిది వారిది ధనమొక
కారణమున పచ్చి పడగగన్నులు గనకె
వ్వారినిందిరస్కరించును
గోరెడు ధర్మంబు లేక... 24

ఇలుగలడె ? పరివ్రాజకుఁ
డెలమిం గొనునెట్లు వేశ్య ? యాని పిటునెడన్
గులకాంత విత్తమడుగునె ?
కొలది గలచె అంకులాడి... 25

ధనమతిగఁగల్గి యున్నను
దనయలుఁ దనయులుఁ గల్గి తనరుచునున్నన్
ఘనలోభియు నిరుపేదయు
గుణముల సరియగుమరెన్న... 26

చండాల కులుఁ డొసంగిన ,
తండులముల బ్రతికినట్టి ధాత్రీశకులుల్
నిండుతనం బెఱుఁగుదురే
కొండికలఁ జరిత్రుగాక... 27

సిరి గలిగినంత బంధూ
త్కరములలో నెవరురారు ద్రవ్యాసూయఁ
పరతాశాపరులయి పదు
గురు చూచి హసింతు రంచు... 28

సంపద గలిగిన మనుజుని
కొంపకు బంధుపులు కుప్పకుప్పలు గాఁగన్
సొంపుగ వత్తురు పేపకుఁ
గుంపటు లన సుంద్రు వారె... 29

నీచునకు ధనము గల్గిన
వాచాలత గల్గి పరుష వాక్కులబుచుచున్
నీచకృతియగుచు మది సం
కోచము లేకుండఁ దిరుగు... 30

అల్పునకు నెన్ని తెల్పినఁ
బొల్పుగ నిల్వవని పేదబొమ్మకు నెన్నో
శిల్పపుఁబను లొసరించినఁ
గోల్పోక యలారుచున్నె... 31

పిత్రార్జ్యైశ్వర్యముచేఁ
బుత్రులు ఁ బౌత్రులును ధర్మబుద్ధిఁ జరింతుర్
చిత్రగతి నడుమఁ గల్గిన
గోత్రం బిత్రగతిఁ దిరుగు... 32

ధర నాడపడుచు సిరిచే
నిరతంబును బొట్టనించి నీల్గెడు మనుజుం
డొరు లెఱుఁగకుండ తాతో
గురుతుగ నూతఁబడు టొప్పు... 33

గొల్లింటఁ గోమటింటను
దల్లియుఁ దండ్రియు వసింప దాను వకీలై
కళ్ళ మదమెక్కి నతనికి
గుళ్ళినం గానరావు... 34

కాళ్ళం జేతులఁ జెమ్మట
నిళ్ళవలె స్రవించుచుంట నిరతము మదిలోఁ
గుళ్ళక వకీలు ననితన
గోళ్ళం గొఱుకుకొను ద్వ్యజుడు... 35

నుపతితర ముక్తి పట్టలు
భువి నెఱుఁగ నుండి సమరసమున మారంభై
నవుచుండుదు రావేడిసఁ
గువచనములు పల్కుచుండ్రు... 36

తనవారి కెంత గల్గినఁ
దన భాగ్యము తనకు నగుచు దగు వాజులకున్
దన తోకచేత పెనునె
గుణియైనన్ ఘోరనరకము... 37

అతిచన విద్య మెంఁగగ
సుతసతులైన సిరసిచ్చి ముదరన చేతున్
మత మెఱిగి పరంపరగుఁ
గుతుకముతో నుపుఁ దెపుడు... 38

చెన్న యను పదము మునుగం
చెన్నగపుర మొకటి దీనిచెంతను వెలయున్
నన్నుతులు పేర్పు సుతులున
గొన్నాతని శరణచేత ... 39

ధర నీపేర పురంబున
గిరిజేశ్వర పాదభక్తి కీర్తియు నొయు
శ్వరసుతులుగాంతు విదితముగ
గురుపరముగ నెంచుకొనుము... 40

తెలుపైన మొగము గలపని
తిలకము బట్టు ప్పలించి తెల్లని రాయన్
దలిటోపి గొనఁగ శ్వేత ము
ఖుంలో నొకఁడనె మెల్లఁడు... 41

వెల్లుల్లిఁ బెట్టి పొగచిర
పుల్లని గోంగూర రుచిని బాగుగ నమలూ
మొల్లముగ నూనెవేసుక
కొల్లగ భుజియించు పలువు ... 42

నీచుని కథికారంబును
దాచినను న్యాగ్రహంబుఁ బంచజనుఘనిన్
వాచాలత్వము బుధ సం
కోచముఁ గను బాధకములు... 43

ముద్దున నెఱుఁగని తలిహా
బొడ్డునఁగొను విద్యచే మహోద్యోగము లా
సద్దైనఁ గనులకీఁ గల
గొడ్డువలెఁ బెంచు చుండు... 44

ఉడుతలు భోగంబులు సిరి
యడరు కొండంచి గన కార్యమునందె హితుడై
తొడరి కడుఁ జెడును పెలపైఁ
గుడి యెదములు లేక మును... 45

కస కసలు కాయగూరల
బుస బుసలు కొంపముండు బుడుతల యమున
పసరుసలు కోపి యందున
గుసగుసలు రహస్యమందు... 46

రవకర నముఁటి యందును
బరపర మగునెపుడు చుఱుకు ప్రారంభమున
జురచుర కాయుట యందును
గొర కొర యగుఁ గోపదృష్టి... 47

పలికెదగం లోభి కన్నను
వించితమగు పేద మేలు వితరణియగుచున్
చలి చెలమ మేలుకాదా
కులనిధి యంభోధి కన్న... 48

పెను మన్నీల కేతువన్నన
పసువమ్మిన వాని పసులు ఫ్వంపించు ఏకీ
త్రిన మున్నవాడు తలపెయుం
గొనునాతడు పల్లవాడు... 49

సజ్జనులు సేయుచుపన్న్రుతి
సజ్జన తెలుగుచుచు గాక సజ్జన దూష్యల్
ముజ్జనమున్నైన నెఱుగరు
గుజ్జన నంబరికగాకి... 50

తడ తడ భీతహృదయముల
పడ పడయగం బట్టు బట్టి పితగట్టినెదున్
బడ బడ బామట యందును
గుడగుడ యన్న మునుకంచు... 51

పాగా అంగరఖాలును
మీంగాళ్ళ సలారులంచె మురిపెం కట్టుత
సాగించు కండువాల్పుయి
పోంగా యుండం గాన మెన్న... 52

వెలయాండ్రిక పిన్నంటి బసం
పలుపు లవాటిగం జపించి తమ మిత్రులతోం
గలిసి షికారు నెపంబునం
గులుకుచు పోవుదురు మంచు... 53

వెన్నగం డిపరాసుం
యన్నడి గర్భమునఁ బట్టి యది మాయింటై
తన్నుజేఁగ బ్రదుక నెరా
కొన్నాళ్ళను నెదటి మన్ను... 54

కామినులకు సంతుష్టియు
గామములకు దావి పరుస దక్షిణాయ్యములన్
సామోక్షలు విద్యాసము
లోములుంయఁ పండ్ల సున్న... 55

గొడగొడ యను సయ యంయను
బడబడ నిద్యయ బట్టి మనమాపటి యుండున్
గడగడ చెవి బాధ మొదన్
గొడగొడ ప్రస్తుతోక్తి... 56

సంకటములచే మెఱుగల
పౌలకం బెల్లను సడలగ హాయింపు ముదన్
జంపం గలిగియు మెల్లన
కొంపరక ముండింపిచేస... 57

ఘన మైసంతటి భూముల
తసఖాయుస విప్రయములు తరువాత సరి
మణి భూషణాంబ రంబులు
గొపటియు పిటి లక్షణములు... 58

నిత్యా నిత్యము తెలుగుచు
సత్యంబను దానిఁ బలిసి సత్ప్రార్థ్యములన్
నిత్యముఁ జేయుచు దరి
ప్రత్యక్షముగా మొంగు మన్న... 59

ధనమే మైత్రినిఁ దెచ్చును
ధనమే వైరమును దెచ్చు ధనమే సఫలన్
ఘనతను దెచ్చును నెంతటి
గొనముల కుప్పలకునైన... 60

జనకుని కులవిద్యలు గల
తనుజుఁడు తనుజుఁడు గాక ధారుణిలోనన్
దనుజుఁడు దనుజుండగుఁ ద
ద్గుణ విద్యలు లేకయున్న... 61

అక్కరకగు చుట్టములకు
మ్రొక్కఁగవలెగాని చూచి మూర్ఖుడు వారిన్
వెక్కిరిడుట కొఱకె యోర్వని
కుక్కలు మేఁక మెడ చన్ను... 62

నిజ వారకాంత లైనన్
భోజుగులలారఁ గనురంద భుజుల ననములన్
గణిబిజి లేక గ్రహించుచు
గుజగుజ బెట్టిర లరింత్రు... 63

ప్లీడరులను పరికో
వాదుర చెడ స్వేచ్ఛఁ బెంగి పాడు మొగములన్
గూడనివారిం గూడుచు
గూడెములఁ జరింత్రు ముందు... 64

ఇల్లా లచ్చో నుండును
దల్లింగని తిట్టకొట్టి తరిమెడి తనుఖ్యా
తల్లజునను భువికీర్తియుఁ
గుల్లలు గద దివి సుఖములు... 65

తల వదపునోరె చెప్పును
అలికాయల పండు పదుప్త రంగే చెప్పున్
కులవాజి జపము నడకయుఁ
గుణముడు వేషంబు చెప్పు... 66

వేముల ఓడు కలవాటును
ధాముల గని పిడుగుయు బంతోషమునన్
బాముల మైత్రియు నేర్పునఁ
గోమటితో మైత్రి పలుకు... 67

ఇలఁ గోమటి ఁదెలికానిగఁ
పలఁచుచు ఁపద్రితముగాగ పలనాల్లుఁ తెన్
మెలగుట నేర్చిన గడుసగు
పలకన్ని గూడనలయు ... 68

తన హితవు గోరు సతిగల
దనుకనె గృహానిపసనంబు తగు పురుషునకున్
పస కడుపు శక్తి కొలదిగ
గొనపలయుఁ బదార్థములను ... 69

తన తల్లియొక్క పరువును
తనదగు నోరె ప్రకటించు పథ్యం బనిమే
సుస్వరపులు ఘోషించెద్దిరి
సకాడు బస్య మును ననుచు... 70

చుట్టరికము జేసికొనన్
గట్టిడిగా ఒరిగి తిరిగి కార్యంబైనన్
మిట్టిపడుచు మాట్లాడుచు
సట్టించు నియోగి పదుకు ... 71

ఎంతటి తపశాలి యైనను
సంతతమా పరుల యెడల సత్కులజాతుం
డెంతయు సన్మతిం జూపును
గొంతైనను విడిచిపడడు... 72

వేషముం జేత నౌరటను
భాషాపతి కులులు మొదలు పదజాలం బరసున్
శేషించి యొకడు నుండడు
ఘోషాయను దోవు ముందు ... 73

సధవయు విధవయు నౌరటిగ
బుధు లీక్షింపంగ సుంద్రు దొందరము మీఱన్
అధముంపు వేషభాషలం
సుధరము లసంగదలకుంద్రు ... 74

నీతి యెఱుంగని నీచున
రాతత రాజ్యము లభింప నధికుం డగునా
నాతిపలెను నటియించునె
కోతికి స్త్రీ వేషమిడిన ... 75

తప్పున తలగటిగల నరు
డెప్పుడు యుగువాని గొంపి చేద్పుచు నుండున్
జప్పుడుగ గరి పీధిం జర
గుప్పలు గని మొఱుగకున్నె ... 76

పరువున కొరటుగు బంధూ
త్కరమున ధనవంతు సభుడుగా సభనికుసిన్
గర మల్పునిగా జూతురు
గురి నెన్న ధనంబు తిరమె 77

తొత్తునకే శిరమెత్తగ
సత్తుకి మ్రొక్కవలె ననెడి నార్యోక్తి వలెన్
తొత్తు కొడుకైన రాజును
క్రొత్తగ సేవింపవలయు ... 78

రంగా బుంగా కొట్టిన
పొంగిన మిరియాల నేతి మొదటి పిడుచతో
మ్రింగిన నాకలి నడచుట
పంగల నజ్జును హరింప... 79

సంగీతము నాట్యము గని
రాంగనలవి గాని యవి కులాంగనలవియా ?
పొంగుచు వాద్యము లచ్చల
తం గొని చని పాడఁగలరె... 80

జాలివిడిచి చెలికానిని
మాలనిగా నెన్నవలయు మఱియును బనిచేన్
మాలినదై చెట్టెక్కెడి
గోలాంగూల మనవలయు... 81

ముట్టించు మానసునకొక
కట్టడిచేయఁబడె వానికట్టు దెలియకే
రట్టానరింతురు గర్భపు
గుట్టుం దెలియుటకు గాదె... 82

ఆలికి జనువిచ్చినచోఁ
దేలిక ఖలమంచుదైనఁ దేలికచేయున్
లాలించిన కొలఁదిగ నను
ఫాలతఁగొను నధర మంజి... 83

అనవరపథం బరవెఱుఁగని
నివసనమున కరుగ నగు ననేకాష్టజ్ఞుల్
భువి వి త్తముఁగొని పలుకని
కువాక్కులు పకీర్షోకి... 84

ఘనపద్ధతులు కొంచలు
ఘనమానసం బు క్తిభేదకలితమ్ముగ భో
జనముం గావింతు రటుల
గొప్ప ఘన మందురు బుధాళి... 85

చెడుబుద్ధి పుట్టినప్పుడు
నడిచేయక తనదు హృదయసాక్షి నెమెఁగి నీ
ప్రకృగమిది తగదనుచు జన
మకుటమెం గ్రపజెప్పుచుండు... 86

మేక ముఱటి కలపసి రదు
పేదరికం బనుచు విడ్డూరిగను నిరం
దానముఁ బరవెప్పుడు రాఁ
గావతనమునఁ బలుక్రమండు... 87

లోభిత్వము ... త్యాగిని
క్షోభిత ఫిరుదను యుద్ధకోలత్వమ్మున్
వైభవము పఠికిఁ బ్రాణ
క్షోభముగాఁ దోఁచుచుండు... 88

సిరిగలుగ సుఖము కలుగును
సిరిసంపదలున్న సుఖము చింత్యము నుమిశోఁ
దరువు చిగిర్చిన గోముగ
సుమతఁగొనద కాయలున్న... 89

తక్కువవానిని రమ్మని
యెక్కువవానిఁగ నొనర్ప నెంచినఁ గాన
మ్మక్కఁగ సందల ముంచినఁ
గుక్కకును కఱుకకున్నె... 90

తబ్బిబ్బుగాడు ష్మృషుఁడు
సబ్బుఁడుగ నిష్ఠమున్న సబ్బునఁ గడుగఁ
బొబ్బలిడ నల్లశ్వానము
గొబ్బున తెల్లనిది యగునె... 91

జారిణి తనపసు పసులె
వ్యారలుఁ జూదరను బుద్ధి పర్తించు నిరన్
క్షీరముఁ దాగు బిడాలము
కోరికతోఁ దంచునట్లు... 92

వాకొనెప గూనముపు గల
చాకలి యధికారియైన జనముల సుఖముల్
చేకొనిన కొఱవిచేఁ దలఁ
గోకికొనిన యట్టులుండు... 93

పక్కల నిడి ముద్దాడుచుఁ
జక్కఁగఁ గడుగుచును దినము సబ్బు నలముచే
నక్కఁడదని యస్పృశ్యపుఁ
గుక్కలఁ బెంచుదురు ద్విజులు... 94

కాంచనచేలుని విడిచి శ్రవ
పంచమున స్త్రీచుపాలయ్యుఁ గదన్
జంచల యగు సిరి పోకనుఁ
గుంచితమతి యగుట తగదు... 95

చింతలఁ జిక్కుచు నున్నను
స్వాంతము నెవ్వైన హరుని యందు ముంచఁ దగున్
అంతకునాఁడున్న నరసి
గొంతుక రేవైనడఁగి... 96

వెలయాంధ్రద్రవిడవేద బనిపా
టలు విడి సంగీతము నటనము శోభనమున్
గలిపిన్ములుగా గైకొని
గలసతులు వదిం ప్రౌఢ ముంద... 97

క్రోధికి మ్రాయంబు సోమరి
యౌ ధాతుకుఁ బనియుఁ నెర్గ పాత్ర్యునకు నప
త్యాభివృద్ధియును బహు
గోష్ఠ రతుసకును లుదవు... 98

సరియైన వాంతోవను
వరుగఁగనరె నొకట్రువనికి నటుకామున్నన్
విరసవుఁ బల్కులు పల్కును
నటి విడిపోవ్వఁగఁ గలరు... 99

తప్పు మనువు చదివించిన
మప్పిన విలేఖనమును మహాత్మజునకున్
నున్నది యతిచే ఎత్తుకొఁ
గొన్న వదిల్లుల్లావు... 100

పెంపూలు లజ్జచేఁ జెడు
నింటఁ దాయుడు చెడు. మహా నెర సంతుష్టిన్
విలసిల్లి భూభుజుఁడు చెడుఁ
గులసతి చెడు లజ్జ లేక... 101

భువి నొకడు చెడును మఱియొకఁ
డవిరళముగ వృద్ధినొందు నది విధి వశమౌ
రవి యుదయించును నొక చెనఁ
గువలయపతి క్రుంకు నొకెడ... 102

ఎప్పరి కెయ్యది చెప్పిన
నెప్పుడు విసరెయ్యదియును నెబ్బెట్టినరుల్
ముప్పుముగఁ జూచుచుందుము
గుప్పలుగఁ జనెంద్రు ముందు... 103

ఎప్పటికైనను మృత్యువు
తప్పదని యెఱింగియుండి తగిన చికిత్సం
దప్పింప నెఱుఁగ కత్తఱి
గుప్పింప నేడ్చెద రదేల... 104

జరయును మృత్యువు మొదలుగ
మరలఁగ రానందునట్టి మార్గంబేదో
గురువెఱుఁగఁ జేయునని శ్రీ
గురుగురుని భజింపవలయు... 105

పరమార్థము నొక్కటెఱిఁగి
నరుడు చరింపఁగవలయు నసుపురిలోఁ బా
మరుఁడనఁగఁ దిరిగినను దన
గురి యొక్కటి విడువకుండ... 106

చతురాస్యుని సృష్టియు మఱి
కృతివర్యుని భంగిగాన నేరగతి నస
స్తుతి వస్కలమ్మె యుండును
గుతుకముతోఁ జూచుచుండు... 107

కొమరు లంటగ నీయక
ప్రేమతోడ [illegible] మొసగి [illegible]
[illegible] మొసగి కృష్ణుడు
గోపికలను కరుణగాచె... 108

మగవారి లక్ష్యపెట్టక
తెగి మీపుం [illegible] [illegible] మడి [illegible]
మగవాలు మర్యాదయు
[illegible] [illegible]... 109

పండూరు సుతుడు నల్లుడు
నిండమరయును [illegible] నేర్పరు [illegible]
గలిమియు చెలిమియు నెఱుగరు
[illegible] మూర్తి [illegible] ... 110

అడుగడుగు వారి నడుగక
బడుగుల నడుగంగ లేమి [illegible]
పడగళ్ళ గట్టుకొనుచు
[illegible], వాళ్ళను గట్టుకన్న ... 111

[illegible] పరుస [illegible]
గం వారికి గారె శోభిగాడెంతేలా
తలుపేం చాప గుడిసెన
[illegible] కీర్తి [illegible]... 112

పరిగెడుతున్న గింజలు
[illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible]
గురుతర సత్కీర్తిం గన్న... 113

గుడి కూలును సుయి పూడును
పడి సిళ్ళం జెరువు దొగును పనమును ఖిలమౌ
చెదనిది పద్యము సుమ్మీ
కుడి యెడమలు చూడకన్న... 114

ఇప్పద్యము లన్నిటిలో
జెప్పిన నీతులను మదిని జేర్చి తెలిసినన్
దప్పక పదుగురిలో గడు
గొప్పగ నీతిపరుడగును గువ్వలచెన్నా ! 115

	మవసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	NRRB01A135
పుస్తకం పేరు	ఉడుకేటి శాలకమ్మ
తారీఖు	07/10/24
ముందు అట్ట	no
వెనుక అట్ట	no
మొత్తం పేజీలు	193
పెద్ద సైజు పేజీలు	no
ఖాళీ పేజీలు	no
లేవి పేజీలు	no
తయారు చేసెవది	kasimbi
పేజీలు విడదీసెవది	sandhya
స్కాన్ చేసెవది	Habeeba
పరీక్ష చేసెవది	HEMA
పేజీలు పరిచూసెవది	
బైండింగు చేసెవది	
ప్యాకింగు చేసెవది	
స్కాన్ చెయ్యవివి	
తప్పులు	no
పరిస్థితి	Good